ఆదివారం
గత వారం పుస్తకాలపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం fb.com/vaartha
Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
22-7-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 173 పేజీలు: 8+16 వెల: 6.50

కేరళలో
'నిఫా' వైరస్ ఉధృతం
5లో

రిజర్వేషన్లు తగ్గించండి:
హసీనా సర్కార్‌కు సుప్రీం ఆదేశం

# నిండు కుండలు

ప్రాజెక్టుల్లో అధికంగా పెరుగుతున్న నీటి మట్టాలు

27 గేట్లు తెరిచిన జూరాల

శ్రీరాంసాగర్ వద్ద పెరిగిన వరద ఉధృతి

మిడ్ మానేర్‌లోకి 236 క్యూసెక్కుల వరద నీరు

మేడిగడ్డ ప్రాజెక్టు వద్ద ఎత్తిన 85 గేట్లు


ఆదివారం భద్రాచలం వద్ద ఉగ్రగోదావరి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై21:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. రెండు రాష్ట్రాల్లోని వాగులు, నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. మహారాష్ట్రలోని విదర్భ ప్రాంతాన్ని ముంచెత్తిన వర్షానికి వరద నీరు తెలంగానలోని ప్రాజెక్టులకు వచ్చి చేరుతోంది. దీంతో తెలంగాణ,ఏపీలోని వివిధ ప్రాజెక్టుల్లో నీటిమట్టాలు పెరిగాయి. ఏ ప్రాజెక్టులో ఎంత నీరుందనే వివరాలు ఇలా ఉన్నాయి. ఎగువన కర్ణాటక,మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలకు కృష్ణా పరివాహక ప్రాజెక్టులకు వరద రాక పెరిగింది. కృష్ణా నదిపై ఉన్న జూరాల ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఆల్మటి,నారాయణపూర్ నుంచి వస్తున్న వరద తాకిడితో అధికారులు 17 గేట్లు ఎత్తి నీటిని వదులుతున్నారు. ఈ ప్రాజెక్టు సామర్థ్యం 318.516 మీటర్లు కాగా ప్రస్తుత నీటిమట్టం 317.170 మీటర్లకు చేరింది. ప్రాజెక్టు నిండుకుండలా మారింది. ఇన్‌ఫ్లో 92 వేలక్యూసెక్కుల వరద వస్తోంది. దీంతో ప్రాజెక్టులో నుంచి అధికారులు 1.71 లక్షల క్యూసెక్కుల నీటిని కిందికి వదులుతున్నారు. జూరాల ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 9.657 >>2


కడెం ప్రాజెక్టు గేట్లు తెరిచిన దృశ్యం

## గోదావరిపై మరింత నిఘా పెట్టండి



### అన్ని జిల్లాల కలెక్టర్లు జాగ్రత్తగా పరిశీలించాలి

### మంత్రి పొంగులేటి ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై21:** రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొంగిలేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. ఆదివారం సాయంత్రం అన్ని జిల్లాల్లో వరద పరిస్థితిని సమీక్షించారు. జిల్లా యంత్రాంగం సహాయ పునరావాస చర్యల్లో నిమగ్నమై ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలతో పాటు గోదావరి ఉధృతి వల్ల అకడి పరివాహ ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా రెస్క్యూటీమ్‌లు,ఎన్డీఆర్ఎఫ్ బృందాలను వినియోగించాలని అధికారులకు సూచించారు. లోతట్టు ప్రాంతాలు,వరద ముంపు ప్రాంతాల్లో చేపట్టివలసిన రక్షణ సంబంధిత చర్యల గురించి ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాల కలెక్టర్లు ఏవిధమైన ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా సంబంధిత ప్రభుత్వ విభాగాలతో కలిసి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ప్రధానంగా వాగుల వద్ద తగు బందోబస్తును ఏర్పాటు చేసి,ప్రమాదకరంగా ప్రవహించే వాగులను ప్రజలు దాటకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లాల్లో కలెక్టరేట్లలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని,పోలీస్ తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని తెలియజేశారు. ఏ విధమైన సహాయం కావాలన్న రాష్ట్ర రాజధానికి ఏ సమయంలోనైనా సంప్రదించవచ్చునని మంత్రి అన్నారు. ముఖ్యంగా గోదావరి ఉధృతిపై నిరంతరం మానిటరింగ్ చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

భద్రాచలం వద్ద ప్రమాదకర స్థాయికి గోదావరి 3లో

## వరదలపై అప్రమత్తం

### మేడిగడ్డ పరిస్థితిపై ఢిల్లీలో సమీక్ష జరిపిన సిఎం రేవంత్

### నేడు జరిగే ఎన్‌డిసిఎ సమావేశంపై ఆరా

### అధికారులు, ఇంజినీర్లకు సూచనలు చేసిన సిఎం

### వరద పెరగడంతో మేడిగడ్డ 85 గేట్లు ఎత్తివేత


ఆదివారం న్యూఢిల్లీలో సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై21:** మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులు,పరీక్షలు,కమిషన్ విచారణ తదితర అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో సమీక్షించారు. ఢిల్లీలోని తన అధికార నివాసంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జ, రాష్ట్ర నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్‌తో సిఎం రేవంత్ ఆదివారం సమావేశమయ్యారు. ఢిల్లీలో శనివారం జరిగిన నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ(ఎన్‌డిఎస్‌ఏ) సమావేశంలో చర్చకు వచ్చిన అంశాలను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆయా అంశాలపై ముఖ్యమంత్రి తన అభిప్రాయాలను వారికి తెలియజేశారు. సోమవారం ఢిల్లీలో జరగనున్న ఎన్‌డిఎస్‌ఏ సమావేశంలో అధికారులు, ఇంజనీర్లు సమావేశంపైన ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. అంతకు ముందు కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీకి వరద ప్రవాహం భారీగా వచ్చి చేరుతోందని, తెలంగాణతో పాటు మహారాష్ట్రలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎగువ ప్రాంతం నుంచి భారీగా వరద వస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మేడిగడ్డ బ్యారేజీలో ఏడో బ్లాక్‌లోని పియర్లు గత ఏడాది అక్టోబర్‌లో కుంగిపోయాయి. దీంతో ఈ ప్రాజెక్టు ముంపు ఉందని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ హెచ్చరించిందని గుర్తు చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. మేడిగడ్డ బ్యారేజీ వద్ద నీటిని నిల్వ చేయవద్దని ఎన్డీఎస్ఏ రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రమత్తం చేసింది.

బ్యారేజీలో నీటి నిల్వ చేయవద్దని ఎన్‌డిఎస్‌ఏ చేసిన సూచనల మేరకు 85 గేట్లు ఎత్తి ఉంచారు. దీంతో వచ్చిన వరద నీరు వచ్చినట్లుగా మేడిగడ్డకు దిగువకు తరలిపోతుందని, ప్రస్తుతానికి ఇక్కడ ఒక్క బొట్టు నీటిని కూడా నిల్వ చేసే పరిస్థితులు లేవన్నారు. మేడిగడ్డ కుంగిన పాపం వల్ల ఆరు రోజుల్లో 73 టిఎంసీల నీరు సముద్రం పాలయ్యిందన్నారు. మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతిని ఇప్పటికే దాదాపు 9 నెలలైంది. ఈ మధ్య వ్యవధిలో గోదావరిలో చెప్పుకోదగ్గ నీటి ప్రవాహం రాలేదు. గత ఐదు రోజులుగా భారీ వర్షాల కారణంగా గోదావరికి వరద పోటెత్తింది. 15న 41,200 క్యూసెక్కులు,16న 41,200 క్యూసెక్కులు,17న 49,500 క్యూసెక్కులు,18న 53,400 క్యూసెక్కులు,19న 3,41,000 క్యూసెక్కులు,20న 2,80,000 క్యూసెక్కుల నీరు వచ్చింది. శుక్రవారం సాయంత్రానికి మేడిగడ్డ వద్ద ప్రవాహం ఉధృతి 3,10,080 క్యూసెక్కులకు చేరుకోగా, శనివారం ఉదయం 3,84,400 క్యూసెక్కులుగా నమోదైంది. క్రమంగా శనివారం సాయంత్రానికి వరద కొంత మేరకు తగ్గుముఖం పట్టింది. మేడిగడ్డకు ఎగువన ఉన్న అన్నారం బ్యారేజీ వద్ద కూడా ప్రవాహం పెరిగింది. 12,500 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంటే... అక్కడ కూడా నీటిని నిల్వ చేయవద్దని ఎన్‌డిఎస్‌ఎ హెచ్చరించింది. అందుకే ఈ బ్యారేజీలోనే 66 గేట్లు ఎత్తి ఉంచారు. దీంతో వరద నీరు వచ్చినట్లు వచ్చి కిందికి తరళివెళుతోంది.

ఉజ్జయిని మహాకాళికి పట్టువస్త్రాలు సమర్పించిన సిఎం 6లో

## ఆ కుక్కల నుండి కాపాడండి

### పోలీసు స్టేషన్ వద్ద ఆందోళన జరిపిన పిల్లలు

**హైదరాబాద్ (పేట్ బషీరాబాద్), జూలై 21, ప్రభాతవార్త:** వీధి కుక్కల బారి నుండి తమకు రక్షణ కల్పించాలని, కుక్కల బారినుండి రక్షణ కల్పించడంలో ఘోరంగా విఫలమైన కొంపల్లి మున్సిపల్ కమీషనర్‌పై చర్యలు తీసుకోవాలని ఆదివారం ఎన్‌సిఎల్ కాలనీ స్కూల్ పిల్లలు, పెద్దలందరితో కలిసి పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ జంట నగరాలలో వీధి కుక్కల సమస్య తీవ్రమైందని, చిన్నారులపై వీధి కుక్కలు మూకుమ్మడిగా దాడి చేసి తీవ్రంగా గాయపరచి మరణానికి కారణమవుతున్నాయన్నారు. చిన్నారులను బయటికి పంపాలంటేనే తల్లిదండ్రులు భయపడుతున్నారని, కొంపల్లి మున్సిపాలిటీ ఎన్‌సిఎల్ కాలనీలో గత రెండు రోజులలో ముగ్గురు పిల్లల్ని, ఒక పెద్దాయనని వీధి కుక్కలు దాడి చేసి గాయపరిచిన మున్సిపల్ అధికారులలో చలనం లేదన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఈ విషయమై పోరాడుతూనే ఉన్నా ఎన్‌సిఎల్ కాలనీలలో మార్పులు జరిగాయి తప్పా ప్రయోజనం లేదన్నారు. పిల్లల్ని వీధికుక్కలు పీక్కొనితినే పరిస్థితి వస్తుందని కాలనీవాసులు ఫిర్యాదు చేసినా అధికారులు చర్యలు తీసుకోవడంలేదని ఆవేద వ్యక్తం చేశారు. బయట జరిగిన సంఘటన మన దగ్గర జరగదని అనుకోకుండా పిల్లలు ఎవరైనా పిల్లలే మన కళ్ళముందు మరొక >>2



పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ వద్ద నిరసన తెలుపుతున్న చిన్నారులు

## ఘోర ప్రమాదం


ప్రమాదానికి గురైన కారు

### ఖమ్మం జిల్లాలో ఆటోని ఢీకొన్న కారు

### ముగ్గురు మృతి

**మధిర, జూలై 21,, ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా చింతకాని మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామ సమీపంలో ఆదివారంఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు అక్కడకక్కడే మృతి చెందగా ఒక మహిళకు రెండు కాళ్ళు విరిగిపోగా మరో మహిళకు ఒక కాలు, ఒక చెయ్యి విరగగా మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతులు ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం కన్నెవీడు గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. వీళ్ళు ఖమ్మం నుండి స్వగ్రామానికి వెళ్తుండగా >>2

## దివ్యాంగులకు రిజర్వేషన్లు ఎందుకు?



### సివిల్స్ నియామకాలపై సీనియర్ ఐఎఎస్ స్మిత సబర్వాల్ కామెంట్

### పూజా ఖేడ్కర్ ఉదంతం నేపథ్యంలో వివాదాస్పదమవుతున్న వ్యాఖ్యలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై21:** అఖిల భారత సర్వీస్ ఉద్యోగాలకు ఎంపిక విషయంలో గత కొద్దిరోజులుగా దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. నకలీ వైకల్యం సర్టిఫికేట్‌తో సివిల్స్ సర్వీస్ జాబ్‌లో ప్రవేశించారని పూజా ఖేద్కర్ అనే ట్రైనే ఐఏఎసన అధికారిణి ఆరోపణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సివిల్ సర్వీసెస్‌లో దివ్యాంగుల కోటా అంశం చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో తెలంగాణ కేడర్‌కు చెందిన సీనియర్ ఆఫీసర్ స్మితా సబర్వాల్ సంచలన ట్వీట్ చేశారు. ఆల్ ఇండియా సర్వీసెస్‌లో దివ్యాంగుల కోటాపై ఫోస్ట్ పెట్టారు. దివ్యాంగులకు గౌరవం ఇవ్వాల్సిందంటూనే అత్యంత కీలకమైన ఐఏఎస్,ఐపిఎస్,ఐఎఫ్ఎస్ పోస్టులకు రిజర్వేషన్లు ఎందుకని ప్రశ్నించారు. ఆదివారం ఎక్స్ వేదికగా జస్ట్ ఆస్కింగ్ అంటూ అఖిల భారత సర్వీస్ నిబంధనలపై స్మితా సబర్వాల్ చేసిన వరుస ట్వీట్లు పెద్ద ఎత్తున చర్చకు దారి తీశాయి. సివిల్స్ నియామకాల్లో దివ్యాంగులకు ప్రత్యేక కోటా కింద రిజర్వేషన్లు అవసరం లేదని అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. క్షేత్ర స్థాయిలో పనిచేయాల్సిన ఉద్యోగాల్లో కోటా ఎందుకని ప్రశ్నించారు. దివ్యాం గులకు ఎయిర్‌లైన్ సంస్థ పైలట్‌గా ఉద్యోగం ఇస్తుందా? దివ్యాంగుడైన డాక్టర్‌ని మీరు విశ్వసిస్తారా? అంటూ పోస్ట్ పెట్టారు. >>2

## కొత్త రైళ్లకు కనిపించని రూట్లు

### దారి మారిన కడప- బెంగళూరు మార్గం



### ప్రత్యామ్నాయంగా ముద్దనూరు - ముదిగుబ్బ- పుట్టపర్తి

### కొత్త నియామకాలు కూడా వెంటనే చేపట్టాలి

### ప్రయాణికుల డిమాండ్ స్థాయిలో బోగీలను పెంచాలి

### వెంకటాద్రి, ఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్‌లను గుంతకల్లు మీదుగా నడపాలి

**గుంతకల్లు రైల్వే, జులై 21 ప్రభాతవార్త:** కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఈ నెల 23న పార్లమెంట్‌లో 2024-25 ఆర్థిక సంవ త్సరానికి గాను పూర్తి స్థాయిలో బడ్జెట్‌ను ప్రవేశ పెట్టనున్నారు. తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న రైల్వే అభివృద్ధి పనులకై తగినన్ని నిధులు కేటాయి స్తారా, లేక ఎప్పటిలాగే అరకొర నిధులతో సరిపెడ తారా అనేది మరి కొద్ది గంటల్లో తేలిపోనుంది. కడప-బెంగుళూరు నూతన రైలు మార్గానికి సంబంధించి నిధుల భారం కారణంగా దారిమళ్లింది. తొలుత ప్రాజెక్టు మంజూరు చేసిన మార్గం మీదుగా కాకుండా ప్రత్యామ్నాయంగా ప్రస్తుతం చెన్నై ముంబై రైలు మార్గంలోని మ ఉద్దనూరు-నుంచి ముదిగుబ్బ-పుట్టపర్తిల మీదుగా ప్రస్తు తం ఉన్న బెంగుళూరు-గుంతకల్లు రైలు మార్గానికి అనుసంధానం చేసే విధంగా ప్రాజెక్టు సవరించనున్నట్లు రైల్వే వర్గాల సమాచారం. దీంతో ప్రాజెక్టు నిడివితోపాటు, నిర్మాణ వ్యయం కూడా భారీగా తగ్గనుంది. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్, నైరుతి రైల్వే బెంగుళూరు డివిజన్‌ల పరిధిలో వచ్చే కడప-బెంగుళూరు రైలు మార్గం నిర్మాణానికి మాత్రం బ్రేకులు పడ్డాయి. రైల్వే శాఖ కడప-పెండ్లిమర్రి-రాయచోటి-వాయల్పాడు-మదనపల్లె-మదఘట్ట-ములబాగల్-కోలార్‌ల మీదుగా బెంగుళూరుకు నూతన రైలు మార్గం రూపకల్పన జరిగింది. ఈ మార్గాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెరి సగం యాభై శాతం నిష్పత్తితో ఈ ప్రాజెక్టును పూర్తి చేయాల్సి ఉంది. 2008-09 వార్షిక బడ్జెట్‌లో >>2

## తప్పుకొంటున్నా

### అధ్యక్ష రేస్ నుంచి వైదొలగిన బైడెన్

### ఇక కమలా హ్యారిస్ బరిలోకి!


2లో



ఆదివారం భారీ వరదలతో చెరువును తలపిస్తున్న ముంబయి రహదారులు

# నిండు కుండలు

>> టిఎంసీలు కాగా, ప్రస్తుత నీటి నిల్వ 7.042 టిఎంసీలుగా ఉంది. శ్రీశైలం జలాశయానికి క్రమంగా వరద పెరుగుతోంది. జూరాల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు 1.14 లక్షల క్యూసెక్కుల వరద వచ్చింది. శ్రీశైలం ప్రాజెక్టు సామర్థ్యం 885 అడుగులు కాగా ప్రస్తుత నీటిమట్టం 822.5 అడుగులకు చేరింది. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టిఎంసీలు కాగా ప్రస్తుత నీటి నిల్వ 42.73 టిఎంసీలుగా ఉంది. నాగార్జునసాగర్... ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 312 టిఎంసీలు. ప్రస్తుత నీటిమట్టం కేవం 123 టిఎంసీలు మాత్రమే.ఇన్‌ఫ్లో 4,694 క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా, 8,480 క్యూసెకునకల నీటిని కిందికి వదులుతున్నారు. ప్రకాశం బ్యారేజీ... పంటకాలువలకు ఔట్‌ఫ్లో 1,309 క్యూసెక్కులు కాగా 7,125 క్యూసెక్కుల నీటిని అధికారులు సముద్రంలోకి విడుదల చేస్తున్నారు.

**గోదావరి నదిపై ఉన్న ప్రాజెక్టులు....**

శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద ఉధృతి కొనసాగుతోంది. నీటి సామర్థ్యం 1,091 అడుగులు కాగా ప్రస్తుత నీటిమట్టం 1,067.10 అడుగులకు చేరింది. ప్రాజెక్టులోని వరద నీరు 19వేల క్యూసెక్కులుగా ఉందని అధికారులు వెల్లడించారు. ఔట్ ఫ్లో ఏమీలేదు. మిడ్‌మానేరు ప్రాజెక్టు నిల్వ సామర్థ్యం 27.54 టిఎంసీలు కాగా ప్రస్తుత నీటిమట్టం కేవలం 5.57 టిఎంసీలు మాత్రమే ఉంది. మిడ్ మానేరులోకి 236 క్యూసెక్కుల వదరనీరు వచ్చి చేరుతుండగా, 62 క్యూసెక్కుల నీటిని కిందికి వదులుతున్నారు. కిన్నెరసాని ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 407 అడుగులు,ప్రస్తుత నీటిమట్టం 402 అడుగులు,ప్రస్తుతం 2,800 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. ఔట్‌ఫ్లో ఏమీ లేదు. కాగా, భద్రాచలంలో గోదావరి నది ప్రవాహం మొదటి ప్రమాద హెచ్చరికకు దగ్గరగా... అంటే 44 అడుగులకు చేరుకుంది. పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే ఎగువ 30.6 మీటర్లు,స్పిల్‌వే దిగువ 20.6 మీటర్లు,కాపర్‌డ్యామ్ ఎగువ 30.3 మీటర్లు, కాపర్ డ్యామ్ దిగువ 20.15 మీటర్లు.. ప్రస్తుత ఔట్ ఫ్లో 5.87 క్యూసెక్కులు.

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీకి క్రమంగా వరద ఉధృతి పెరుగుతోంది. మేడిగడ్డ బ్యారేజీకి 5.52 లక్షల క్యూసెక్కుల వరదనీరు వస్తుండగా బ్యారేజీ 85 గేట్లను ఎత్తి 5.52 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. అన్నారం బ్యారేజీ నుంచి 66 గేట్లు ఎత్తి 16,850 క్యూసెక్కుల నీటిని విడుద చేశారు. ఎగువ నుంచి వచ్చే ప్రవాహంతో నిర్మల్ జిల్లా కడెం జలాశయానికి భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 700 అడుగులకుగాను ప్రస్తుతం 690.60 అడుగులకు చేరుకుంది. జలశయానికి ఇన్‌ఫ్లో 19,686 క్యూసెక్కులు ఉండగా ఔట్‌ఫ్లో 14,000 క్యూసెక్కులుగా ఉంది. మూడు గేట్లు ఎత్తారు. మరోవైపు స్వర్ణ జలాశయానికి క్యూసెక్కుల వరద ఎగువనుంచి పోటెత్తుతోంది. జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 1,183 అడుగులు ఉండగా ప్రస్తుత 1176 అడుగులకు నీరు చేరింది.

## వారం - వర్జ్యం

తేది : 22-07-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
పాఢ్యమి మ.1.12
శ్రవణం రా.10.20
వర్జ్యం రా.2.00-3.28
దు.మ.12.48-1.40, 2) మ.3.24-4.16
శుభసమయం : ఉ.6.00-7.00
సా.4.55-5.30
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** దీర్ఘకాలిక సమస్యలు ఎదురై చికాకు పరుస్తాయి. బంధువులను నుండి విలువైన సమాచారం అందుతుంది.

**వృషభం :** మిత్రులతో ఏర్పడిన తగాదాలు పరిష్కరించుకొంటారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**మిథునం:** బంధువుల నుండి శుభ వార్తలు అందుకొంటారు. దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు.

**కర్కాటకం :** విలువైన వస్తు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. పనులు నిదానంగా సాగుతాయి.

**సింహం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.దూరప్రాంతాల నుండి వచ్చిన వార్తలు ఆశ్చర్యపరుస్తాయి.

**కన్య :** పెద్దల సలహాలతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**తుల :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్న అవసరాలకు డబ్బు అందుతుంది.

**వృశ్చికం:** ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు. రుణాలు తీరి మానసిక ప్రశాంతత పొందుతారు.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలు ఆశాజనకంగా వుంటుంది. పాత బాకీలు వసూలు అవుతాయి.

**మకరం:** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. గృహ నిర్మాణ ఆలోచనలు అమలు చేస్తారు.

**కుంభం:** ముఖ్యమైన పనులు సన్నిహితుల సాయంతో పూర్తి చేస్తారు. సేవ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**మీనం :** చేపట్టిన పనులలో విజయం సాధిస్తారు. సంఘంలో ఆదరణ పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## దివ్యాంగులకు రిజర్వేషన్లు ఎందుకు?

>> ఆల్ ఇండియా సర్వీసెస్ ఉద్యోగులు ఎక్కువగా ఫీల్డ్‌లో ఉండాల్సి ఉంటుందని,ఎక్కువ గంటలు పనిచేయాల్సిన అవసరం ఉంటుందని, ప్రజా సమస్యల్ని వినాల్సి ఉంటుందంటూ ఆల్ ఇండియా సర్వీసెస్ ఉద్యోగాలకు ఫిజికల్ ఫిట్‌నెస్ ముఖ్యమని అభిప్రాయపడ్డారు. యుపిఎస్సీ చైర్మన్ పదవికి మనోజ్ సోనీ రాజీనామా చేయడంపై స్పందిస్తూ ... బాధ్యత లేకుండా ఎలా రాజీనామా చేస్తారని ప్రశ్నించారు. అవకతవకలు తేల్చకుండా తప్పించుకోలేరంటూ పోస్ట్ చేశారు. కాగా, స్మితా సబర్వాల్ ట్వీట్‌పై సోషల్ మీడియాలో చర్చ నడుస్తోంది. సామాన్య నెటిజెన్లతో పాటు పలువురు ప్రముఖులు విభిన్న రీతిలో రియాక్ట్ అవుతున్నారు. కొంత మంది అనుకూలంగా మరికొంత మంది వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారు. ఈ క్రమంలో అనేక మంది నెటిజన్లకు స్మితా రిప్లయ్ ఇవ్వడం ఆసక్తిగా మారింది. దివ్యాంగుల కోటాపై జరిగిన డిస్కిషన్‌లో డెస్క్,థింక్ ట్యాంక్ లాంటి గవర్నమెంట్ ఆఫీసుల్లో దివ్యాంగులకు ఉద్యోగాలు సరిపోతాయని తాను గట్టిగా నమ్ముతానని స్మితా సబర్వాల్ ట్వీట్ చేశారు. ట్రైనీ ఐఏఎస్ పూజా ఖేద్కర్ వివాద సమయంలో స్మితా సబర్వాల్ ట్వీట్ ఆసక్తికరంగా మారింది. ఫేక్ ఫిజికల్ హ్యాండిక్యాప్ సర్టిఫికేట్‌తో దివ్యాంగుల కోటాలో ఐఏఎస్ సెలెక్ట్ అయినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇదే సమయంలో స్మిలా సబర్వాల్ ట్వీట్ చర్చనీయాంశంగా మారింది.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట జ్వాలలు రగిల్చిన యోధుడు దాశరథి: సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై21:** నా తెలంగాణ కోటీ రత్నాల వీణ అంటూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట జ్వాలలు రగిల్చిన యోధుడు దాశరథి కృష్ణమాచార్యులు అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. కవి దాశరథి కృష్ణమాచార్య శత జయంతి సందర్భంగా సిఎం రేవంత్ ఆయన సేవలను స్మరించుకున్నారు. తెలుగు,ఉర్దు,సంస్కృతం,ఇంగ్లీష్ భాషల్లో పండితుడైన దాశరథి తన కలంనుంచి ఓ వైపు విప్లవాగ్నులను రగుల్చుతూనే,మరోవైపు అనువాద, ప్రణయ కవిత్వాలను,సినీ గీతాలను వెలువరించిన సవ్యసాచి అని పేర్కొన్నారు. దాశరథి పోరాట పటిమ మలి దశ తెలంగాణ ఉద్యమ పోరాటానికి, పోరాట సాహిత్యానికి స్ఫూర్తిగా నిలిచిందని ముఖ్యమంత్రి కొనియాడారు.

# తప్పుకొంటున్నా

### అధ్యక్ష రేస్ నుంచి వైదొలగిన బైడెన్.. ఇక కమలా హ్యారిస్ బరిలోకి!

**వాషింగ్టన్,జులై 21:** అమెరికా అధ్యక్షపదవికి జరుగుతున్న ఎన్నికల్లో పోటీనుంచి తాను తప్పుకుంటున్నట్లు డెమొక్రాట్ అభ్యర్థి ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్ ప్రకటించారు. డెమొక్రాటిక్ పార్టీ, దేశప్రయోజనాలకోసమే తాను ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రస్తుత అధ్యక్షుడిగా పూర్తికాలం కొనసాగుతానని వెల్లడించారు. గడచిన కొద్దిరోజులుగా ఆయన డెమొక్రటిక్ అభ్యర్థిగా అధ్యక్షరేసునుంచి తప్పుకోవాలని సొంతపార్టీనేతలునుంచి ఒత్తిడివస్తోంది. దానికితోడు ఇటీవల ఆయన కొవిడ్ బారినపడ్డారు. ఈ నేపథ్యంలో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బైడెన్ రేసునుంచి తప్పుకోవడంతో ఇపుడు కమలా హ్యారిస్‌కు అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి మార్గం సులువయింది. అదే జరిగితే అమెరికా చరిత్రలో మొట్టమొదటి నల్లజాతీయురాలు ఒకరు అధ్యక్షపదవికి పోటీచేసినట్లవుతుంది. 2025 జనవరి 25వరకూ బైడెన్ పదవిలో కొనసాగుతారు. అమెరికా అధ్యక్షుడిగా కొనసాగడం తనకు దేశప్రజలు ఇచ్చిన గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. అలాగే రెండోసారి ఎన్నికకావాలనుకున్న లక్ష్యంతోనే తాను బరిలోకి దిగానని, అయితే పార్టీ, దేశశ్రేయస్సు దృష్ట్యా తాను తప్పుకోవాలనే నిర్ణయించుకుంటున్నట్లు తెలిపారు.



కోల్‌కతాలో టిఎంసి నిర్వహించిన అమరవీరుల ర్యాలీలో బెంగాల్ సిఎం మమత, ఎస్పీ అధినేత అఖిలేష్

## కొత్త రైళ్లకు కనిపించని రూట్లు

>> మంజూరైన 260.40 కిలోమీటర్ల నిడివిగల ఈ ప్రాజెక్టు నిర్మాణ అంచనా వ్యయం రూ.1,732.19 కోట్లు. నాగుల దశల్లో, ఎనిమిదేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పనులు చేపట్టిన రైల్వే శాఖ కడప, పబ్బాపురం, గంగనపల్లె మీదుగా పెండ్లి మర్రి వరకు 21.20 కిలోమీటర్ల మేర నూతన రైలు మార్గాన్ని నిర్మించి వినియోగంలోకి తెచ్చింది. 2010-15 మధ్య కాలంలో రాష్ట్ర ప్రభుత్వం రూ.189.95 కోట్ల రూపాయలను డిపాజిట్ చేసింది. ప్రాజెక్టు వ్యయం భారీగా ఉండటంతో, 2021 జూన్ 17న మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన రాజకీయంతో రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రైల్వే బోర్డు చైర్మన్‌లకు 2022 జూన్ 14న రాసిన లేఖల్లో కడక-బెంగుళూరుల మధ్య నిర్మించ తలపెట్టిన నూతన రైలు మార్గం ప్రాజెక్టులో కడప జిల్లా ముద్దనూరు నుంచి అనంతపురం జిల్లా ముదిగుబ్బ-పుట్టపర్తి వరకు నూతన రైలు మార్గాలు నిర్మించడం ద్వారా కడప-బెంగుళూరు రైల్వే లైన్‌ను అందుబాటులో తీసుకోరావచ్చని పేర్కొంటూ తన మార్క్ స్టైల్‌లో రైల్వే బోర్డుకు సూచించారు. దీంతో రైల్వే శాఖ మార్పులు, చేర్పులతో ఈ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు కసరత్తు చేస్తోంది. పుట్టపర్తి బెంగుళూరు రైలు మార్గంపై ఒత్తిడి ప్రభావం తీవ్రంగా ఉంటుంది. ఏది ఏమైనా అత్యంత కీలకమైన కడప-బెంగుళూరు నూతన రైలు మ ఆర్గం దారి మళ్లింపుతో నత్తనడకన ముందుకు సాగుతూనే ఉంది. ఇక రైలు మంత్రిత్వశాఖ నూతన రైలు మార్గాలు, నాలుగంచెల, మూడంచల డబ్లింగ్, విద్యుత్ రైలు మార్గాలు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన ప్రాజెక్టు పనులను అయితే దాదాపుగా పూర్తి చేసేసింది. కానీ వాటిని పూర్తి స్థాయిలో వినియోగించుకునేందుకు సరిపడా కొత్త రైళ్లు గానీ, ప్రయాణికుల డిమాండ్ మేరకు ఆయా రైళ్లకు అదనపు బోగీలు వాటి నిర్వహణకు సరిపడా సిబ్బంది లేకపోవడం శోచనీయం. రైల్వే బోర్డు అభిజ్ఞవర్గాల సమాచారం మేరకు గత ఏడాది జులై 01 నాటికి దేశ వ్యాప్తంగా రైల్వేలో గెజిటెడ్ అధికారుల పోస్టులు 2,680 ఖాళీగా ఉండగా, నాన్-గెజిటెడ్ 02,61,233 (రెండు లక్షల అరవై ఒక్క వేల రెండు వందల ముప్పై మూడు ) పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ముఖ్యంగా భద్రతా విభాగాలలో అత్యంత ప్రధానమైన ఎఎల్‌పి కేటగిరిలో 17వేలకుపైగా ఖాళీలు ఉండగా, రైల్వే శాఖ మాత్రం కేవలం 5,696 ఖాళీల భర్తీకి ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేయడం గమనార్హం.

ఖాళీలను భర్తీ చేయకుండా మౌలిక సదుపాయాల పేరిట కోట్ల రూపాయల నిధులు కేటాయించి, వసతులు కల్పిస్తే మాత్రం ఏం ప్రయోజనమని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్, గుంతకల్లు-డోన్ సెక్షన్‌లో గుంతకల్లు-మల్లప్పగేట్‌ల మధ్య ఇటీవల పూర్తి అయిన నూతన రైలు మార్గం మీదుగా ఇప్పటికే పలు రైళ్లను నడుపుతున్న రైల్వే శాఖ కాచిగూడ-చిత్తూరు-కాచిగూడల మధ్య తిరిగే వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ రైలును, కాచిగూడ-చెంగల్పట్టు-కాచిగూడల మధ్య తిరిగే ఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లతోపాటు ఉత్తర-దక్షిణాది రాష్ట్రాల మధ్య తిరిగే పలు అంతరాష్ట్ర రైలు సర్వీసులను గుంతకల్లు మీదుగా మళ్లించాలని ప్రయాణికులు కోరుతున్నారు. గుంటూరు-గుంతకల్లు రైలు మార్గంలో డబ్లింగ్/విద్యుత్ రైలు మార్గం ప్రాజెక్టు పనులను రైల్వే శాఖ పూర్తి చేసి గుంతకల్లు రైల్వే జంక్షన్‌లో జంక్షన్ మార్పిడి కారణంగా సమయపాలన వృథా కాకుండా, కొత్తగా నూతన రైలు మార్గాన్ని వినియోగంలోకి తెచ్చింది. ప్రస్తుతం కొన్ని రైళ్లు ఈ నూతన రైలు మార్గం మీదుగా తిరుగుతున్నాయి. వీటితోపాటు గతంలో గుంతకల్లు జంక్షన్ మీదుగా తిరిగిన పలు రైలు సర్వీసులను కూడా సరుకు రవాణా నిమిత్తం న ఆడు నిర్మించిన గుత్తి-పెండేకల్లు మార్గం మీదుగా 2002 ఏప్రిల్ 01 నుంచి మళ్లించిన రైళ్లను కూడా నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా కేంద్రం తర్వాత, జిల్లా కేంద్రం ఏర్పాటుకు కూడా అన్ని రకాల వనరులున్న అర్హతలు, అనువైన పట్టణం గుంతకల్లు, రైల్వే డివిజనల్ కేంద్రం కావడంతోపాటు రైల్వే ఎస్పీ, డిఆర్ఎంతోపాటు 120 మందికిపైగా కేంద్ర సర్వీసులకు చెందిన అధికారులు ఉన్నా గుంతకల్లు పట్టణం మీదుగా నిత్యం రాకపోకలు సాగించే రైళ్లను భారీగా గుత్తి-పెండేకల్లు రైలు మార్గం మీదుగా మళ్లించడంతో గుంతకల్లులో రైళ్ల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. దీంతో ప్రజలు, ప్రయాణికుల, వినియోగదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. గుత్తి-రేణిగుంట మీదుగా మ ళ్లించిన రైళ్లతోపాటు, గుత్తి-ధర్మవరం మీదుగా మళ్లించిన ఎక్స్‌ప్రెస్ రైళ్లను పెండేకల్లు-గుత్తి మ ఈదుగా కాకుండా గుంతకల్లు మీదుగా నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు. కేంద్ర ప్రభుత్వ సిబ్బందికి, పెన్షనర్లకు కోవిడ్-19 మహమ్మారి కారణంతో 2020 జనవరి నుంచి 2021 జూన్ వరకు స్తంభింపచేసిన మూడు విడతల కరువు భత్యం బకాయిలను కేంద్రం ఇంతవరకు చెలి ంచలేదు. దీంతో కేంద్ర ప్రభుత్వ సిబ్బంది, పెన్షనర్లు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తమ కరువు భత్యం బకాయిలను చెల్లించే విషయంలో నేటి బడ్జెట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటన తెస్తారని ఆశగా ఎదురు చూస్తున్నారు. అలాగే నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పథకాన్ని పునరుద్దరించాలని, ఎనిమిదవ కేంద్ర వేతన సంఘాన్ని ఏర్పాటు చేయడంతోపాటు, ఆదాయపు పన్ను పరిమితిని సైతం పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే కోవిడ్-19 మహమ్మారిలో రద్దు చేసిన రైలు సర్వీసులను, పునరుద్దరించాలని కోరుతూ దక్షిణ మధ్య రైల్వే ఇప్పటికే రైల్వే బోర్డుకు ప్రతిపాదనలు పంపింది. విజయవాడ-హుబ్లీ-విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 17225/26 అమరావతి ఎక్స్‌ప్రెస్‌ను నర్సాపూర్ వరకు పొడిగించినందున, ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని గుంతకల్లు-నర్సాపూర్‌ల మధ్య అదనంగా జనరల్, స్లీపర్, 3-ఎసి బోగీలను జతచేసి నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు. త ద్వారా వినియోగదారులతోపాటు, రైల్వే శాఖకు ఆదాయం సమకూరుతుంది.

## కాపాడండి

>> సంఘటన జరగకముందే మేల్కొంద ామని భావించి బాధ్యతగల తల్లిదండ్రులుగా ఈ కార్యక్రమం మా ఒక్కరి కోసంకాదు అందరికోసం, వీధి కుక్కల నుండి కాపాడా లంటూ తల్లిదండ్రులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి, కమీషనర్, స్థానిక ఎమ్మెల్యే వివేకా నందకు చిన్నారులు ప్లేకార్డులు చేతబూని స్టేషన్‌కు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేసారు. స్పందించిన పేట్ బషీరాబాద్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్ సంబంధిత అధికారులను సంప్రదించి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

## ఘోర ప్రమాదం

>> ఈ ప్రమాదం చోటు చేసుకుందని వైరా సీఐ సాగర్ తెలిపారు. కన్నెవీడు గ్రామానికి చెందిన కరిసే సుజాత అనే మహిళకు ఇటీవలే 4రోజుల క్రితం ఆరోగ్యం బాగోలేనందున ఖమ్మంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో అడ్మిట్ అయి ఆపరేషన్ చేయించుకున్నదని ఆమెను చూసేందుకు బంధువులు వచ్చారు. హాస్పిటల్‌కి వెళ్ళి ఆమెని ఆదివారం డిశ్చార్జ్ చేయడంతో ఇల్లందుకు చెందిన ఎస్‌కె పాషా అనే అతని ఆటోని కిరాయి మాట్లాడుకొని కన్నెవీడుకి బయలుదేరారు. ఖమ్మం నుండి జగన్నాధపురం గ్రామ సమీపంలో రాగానే విజయవాడ నుంచి ఖమ్మం వెళ్తున్న టీఎస్4ఎస్‌కె9979 నెంబర్ గల కారు అతివేగంతో వచ్చి ఆటోను ఢీ కొట్టడంతో ఆటో పల్టీ కొట్టటంతో అక్కడికక్కడే ముగ్గురు వ్యక్తులు దుర్మరణం చెందారు. మృతి చెందిన వారిలో చెరుకుపల్లి రాంబాబు (55), చెరుకుపల్లి హైమావతి (50) కరిసే వెంకటరత్నం (58) ఉన్నారు. కరిసే సుజాత అనే మహిళకు రెండు కాళ్ళు విరిగాయి. మరో మహిళ చావాలా శాంతమ్మకు ఒక కాలు, ఒక చెయ్యి విరిగిపోయాయి. ఆటో డ్రైవర్ పాషాకు కాలు విరిగింది. ఆటోలో డ్రైవర్ ఎస్‌కె పాషాతో పాటు 6గురు వ్యక్తులు ఉన్నట్లు వైరా సీఐ సాగర్ తెలిపారు. ఈ ఘటనలో కారుతో పాటు ఆటో కూడా నుజ్జు నుజ్జు అయ్యాయి. క్షతగాత్రులను ఎస్సై నాగులుమీరా ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## కర్ణాటకలో పనిగంటలు 14

### బిల్లుకు సవరణలు తెస్తున్న సిద్దరామయ్య సర్కార్

**బెంగళూరు, జులై 21:** కర్ణాటక రాజధాని బెంగళూరు ఐటి హబ్ ఉద్యోగులకు సిద్దరామయ్య సర్కార్ షాకిచ్చింది. ఇకపై రోజుకు 14 గంటలు పనిచేయాలని, వారానికి 70 గంటలు పని తప్పని సరి అని బిల్లు తెస్తోంది. ఇందుకు సంబంధించి షాప్స్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టానికి సవరణలు తెస్తోంది. ఈ చర్యలు యాజమాన్యాలకు అనుకూ లంగానే ఉన్నప్పటికీ ఐటిహబ్‌లో పనిచేస్తున్న లక్షలాదిమందికి విఘాతం కలుగుతోంది. ఇప్పటికే పలు మానసిక ఒత్తిళ్లు, ఆకస్మిక గుండెపోటు, చికాకులతో సతమతం అవుతున్న ఉద్యోగులకు పనిభారం మరింత పెరుగుతోంది. ఇప్పటికే కొన్ని కంపెనీలు వర్క్‌ఫ్రం హోంను రద్దుచేసాయి. కచ్చితంగా ఆఫీసుకు రావాల్సిందేనన్న నిబంధన అమలుచేస్తున్నాయి. దేశానికి ఐటిహబ్‌గా నిలుస్తున్న బెంగళూరులో ఈ మార్పులు ఉద్యోగులను కలవరపరుస్తున్నాయి. అయితే అధికారికంగా మాత్రం ఎలాంటి ప్రకటనలు రాలేదు. ఇప్పటివరకూ రోజుకు పది గంటలు పనివిధానం మాత్రమే అమలులో ఉంది. అదికూడా ఓవర్‌టైమ్‌తో సహా మొత్తం విధినిర్వహణ పది గంటలుగానే నిర్ణయించింది. ఇపుడు పూర్తిగా ఎత్తివేసి ఐటి, ఐటిఎస్టాబ్లిష్‌మెంట్ సేవల కంపెనీలు ఇకపై రోజువారి పనిగంటలను విధిగా పెంచాల్సి ఉంటుందని కర్ణాటక ఐటి ఉద్యోగుల సంఘం కిటు వెల్లడించింది. 45శాతం మంది ఐటి సెక్టార్ ఉద్యోగులు మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఒత్తిడి అధికం అయింది. 55శాతం మంది శారీరక రుగ్మతలను ఎదురొనకంటున్నారు. పనిగంటలు పెరగడం వల్ల ఈ పరిస్థితి మరింతపెరుగుతుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ, అంతర్జాతీయ కార్మిక స్థలు అధ్యయ నంలో పనిగంటలు పెరిగితే 35శాతం శాతం మరణాలు గుండెపోటు వల్లనే ఉంటాయని, 17శాతం ఆకస్మిక గుండెపోటుతో మరణా లుంటాయని వెల్లడించింది.

## అయోధ్యలో గురుపౌర్ణమి వేడుకలు!

**అయోధ్య, జులై 21:** యూపీలోని అయోధ్యలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. నదీతీరంలో భక్తివిశ్వాసాలు పెల్లుబికాయి. నేడు ఉదయం నుంచి భక్తులు సరయూ నదిలో స్నానాలు చేసి, శ్రీరాముల వారిని దర్శనం చేసుకుం టున్నారు. గురు పౌర్ణమి సందర్భంగా రామనగరికి లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు. భక్తుల రద్దీ కారణంగా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఆదివారం ఉదయం3గంటల నుంచి సరయూలో భక్తుల స్నానాలు మొదలయ్యాయి. శ్రీరాముడు తన గురువైన వశిష్టుడిని ఆరాధించేవాడని చెబుతారు. ఈ రోజు రామాలయంలో రోజంతా గురుపౌర్ణమి వేడుకలుజరిగాయి.

THE GOVERNMENT OF BODOLAND
Results of 21/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 166568
2nd Prize Rs.7000/- 67350
3rd Prize Rs.3500/-
00155 46167 47485 63006 65713
79142 79428 83909 89780 99191
4th Prize Rs.200/-
0152 1304 1909 2757 4923
7921 8075 8278 8732 9433
5th Prize Rs.100/-
1079 1378 1477 2666 4193
5640 5882 8276 8580 9558
6th Prize Rs.50/-
0120 2567 4965 6177 7791 8992
0162 2586 5032 6207 7858 9027
0541 2624 5274 6209 7943 9029
0635 2751 5282 6446 7946 9219
0668 2853 5298 6594 7948 9356
0719 2921 5326 6658 8024 9388
0825 3247 5353 6800 8088 9436
0918 3437 5439 6894 8104 9498
0954 3691 5449 6895 8176 9522
1177 3987 5450 6920 8187 9564
1365 4031 5506 7164 8273 9728
1403 4040 5738 7210 8416 9752
1440 4221 5807 7262 8671 9767
1448 4344 5880 7285 8699 9871
1602 4348 6064 7460 8772 9965
2378 4657 6068 7560 8792
2554 4830 6133 7708 8915

KUIL SERIES Dr No:3
1st Prize Rs.100000/- 058644
2nd Prize Rs.7000/- 97458
3rd Prize Rs.3500/-
00490 01880 15146 35230 36588
63244 87724 89175 93293 98734
4th Prize Rs.200/-
0535 1230 1897 3961 4452
5436 6043 7252 7945 8900
5th Prize Rs.100/-
2783 4771 4985 5653 5785
7976 8464 8628 9673 9894
6th Prize Rs.50/-
0002 1225 2354 4751 6827 8762
0038 1485 2406 4776 6848 8859
0062 1580 2755 4829 6856 8936
0176 1761 2805 4926 7118 8937
0192 1762 2845 5090 7369 9107
0213 1819 2849 5217 7439 9139
0241 1937 2872 5366 7465 9200
0292 1952 2901 5393 7649 9285
0498 2015 2995 5679 7796 9303
0538 2028 3339 5819 7864 9539
0559 2074 3695 6023 7877 9722
0711 2102 3737 6333 7919 9770
0794 2109 3757 6449 8000 9815
0869 2189 4263 6628 8009 9868
0949 2220 4354 6701 8164 9932
1043 2229 4370 6766 8590
1191 2322 4741 6785 8713

ROSA SERIES Dr No:3
1st Prize Rs.100000/- 369962
2nd Prize Rs.7000/- 27561
3rd Prize Rs.3500/-
01737 08522 30211 36004 45259
49715 68935 83428 95122 99166
4th Prize Rs.200/-
0104 0657 1943 2284 2784
2958 3522 7465 8184 8818
5th Prize Rs.100/-
0483 1113 3194 4051 4109
5628 7533 7727 9307 9818
6th Prize Rs.50/-
0002 1795 3770 5580 7015 8594
0168 1803 3796 5926 7104 8599
0313 1887 3836 5973 7268 8705
0318 2107 4154 6078 7273 8821
0514 2165 4162 6098 7292 8866
0666 2294 4285 6109 7340 8916
0734 2362 4287 6237 7432 9069
0745 2385 4294 6249 7573 9102
0852 2532 4327 6269 7708 9114
0963 2731 4361 6346 7867 9130
1020 2889 4479 6499 7903 9142
1204 3088 4625 6501 7916 9610
1337 3118 4830 6558 8082 9700
1379 3446 4888 6770 8209 9830
1445 3492 5101 6942 8400 9846
1579 3559 5265 6975 8491
1590 3589 5272 6982 8535

DEAR SERIES Dr No:3
1st Prize Rs.100000/- 618437
2nd Prize Rs.7000/- 41284
3rd Prize Rs.3500/-
00669 07396 08090 13111 30678
38211 46575 52664 69270 87649
4th Prize Rs.200/-
1130 3488 3731 3886 6029
6809 7807 7828 7963 9499
5th Prize Rs.100/-
1940 4500 5299 5775 6640
6735 7230 8036 9747 9981
6th Prize Rs.50/-
0180 1334 3209 5098 7212 8766
0271 1369 3220 5224 7241 8892
0327 1536 3294 5446 7274 9003
0385 1588 3332 5912 7368 9178
0424 1703 3525 5996 7428 9199
0513 1826 3569 6100 7453 9388
0593 2060 3740 6230 7491 9442
0645 2174 3757 6341 7788 9526
0953 2639 4078 6390 8021 9609
1016 2805 4237 6515 8275 9614
1026 2840 4261 6549 8314 9651
1047 2886 4577 6641 8351 9696
1054 2930 4649 6661 8456 9745
1111 2931 4831 6819 8463 9759
1142 3020 4913 6840 8567 9788
1230 3074 4947 6881 8623
1315 3150 5019 7009 8645

THANGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 779608
2nd Prize Rs.7000/- 48557
3rd Prize Rs.3500/-
04984 06499 23968 40894 51370
55292 63585 76242 93831 98139
4th Prize Rs.200/-
0942 1275 2542 3172 3783
4909 5867 5965 7908 8187
5th Prize Rs.100/-
2067 2896 4468 5205 5322
6401 7537 7553 7926 9571
6th Prize Rs.50/-
0202 1583 3395 4955 6748 8427
0311 1589 3664 5123 6811 8497
0313 1606 3757 5177 7001 8658
0341 1656 3779 5243 7052 8669
0429 1742 3818 5273 7089 9119
0539 1759 3822 5529 7116 9548
0641 1835 3829 5599 7284 9553
0709 1933 3943 5671 7600 9570
0712 2256 4070 5848 7618 9637
0759 2420 4187 5932 7883 9673
0936 2487 4275 6200 7918 9678
0987 2524 4427 6297 7923 9789
1012 2648 4541 6417 7932 9859
1185 3013 4582 6524 8006 9870
1233 3157 4734 6634 8044 9968
1316 3285 4801 6721 8396
1465 3328 4950 6739 8414

NALLANERAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 192261
2nd Prize Rs.7000/- 85201
3rd Prize Rs.3500/-
02916 08679 12906 28979 39311
59026 74647 81394 83511 97015
4th Prize Rs.200/-
1258 2970 5112 5750 7026
7731 8523 8947 9137 9170
5th Prize Rs.100/-
0731 3872 4563 4620 6647
7302 7787 8316 8664 9121
6th Prize Rs.50/-
0332 2190 3695 4974 6781 8423
0536 2242 3717 5018 6804 8485
0614 2311 3741 5307 6836 8613
0628 2344 3940 5333 6863 9082
0675 2413 3946 5427 6887 9151
0710 2529 3977 5653 7037 9163
0754 2590 3984 5694 7172 9245
0802 2749 3998 5762 7239 9316
0951 2930 4091 5804 7580 9464
1033 3147 4127 6016 7700 9529
1223 3252 4239 6071 7750 9550
1227 3280 4432 6158 7758 9709
1291 3281 4447 6223 7794 9856
1315 3306 4684 6230 7925 9892
1491 3307 4807 6368 7998 9965
1848 3500 4851 6534 8062
2061 3665 4922 6566 8208

THE GOVERNMENT OF BODOLAND
Results of 21/07/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:3
1st Prize Rs.100000/- 539526
2nd Prize Rs.7000/- 59803
3rd Prize Rs.3500/-
17824 27408 33899 45590 51152
78982 81763 82994 92101 97122
4th Prize Rs.200/-
0683 1731 2096 2601 2827
3296 4617 5014 7242 9325
5th Prize Rs.100/-
0252 0308 0355 2055 2553
3291 5292 5327 5923 8709
6th Prize Rs.50/-
0043 1623 3537 5349 7065 8561
0074 1628 3707 5376 7403 8683
0381 1724 3726 5412 7478 8797
0392 1964 3893 5416 7511 8805
0402 2190 4006 5562 7586 8873
0544 2373 4059 5581 7647 8896
0729 2383 4110 5732 7665 9044
0821 2478 4555 5852 7688 9061
0916 2513 4739 5989 7774 9210
1195 3033 4879 6037 8046 9289
1196 3102 4956 6064 8071 9340
1251 3129 4975 6357 8129 9565
1389 3137 5056 6523 8155 9608
1402 3277 5094 6694 8240 9839
1427 3337 5173 6786 8270 9991
1526 3340 5218 6918 8298
1611 3348 5254 7063 8516

VISHNU SERIES Dr No:3
1st Prize Rs.100000/- 246860
2nd Prize Rs.7000/- 85992
3rd Prize Rs.3500/-
06332 08901 21635 23074 38235
44804 58787 63215 63939 87306
4th Prize Rs.200/-
0134 0477 1391 4783 5545
5747 7825 9085 9850 9860
5th Prize Rs.100/-
0464 1415 1899 2128 3196
3588 4852 5295 5344 7417
6th Prize Rs.50/-
0013 1643 3513 5290 6515 8450
0211 1716 3542 5308 6612 8452
0286 1839 3833 5358 6613 8487
0413 2052 3906 5372 6684 8546
0653 2055 3957 5404 6809 8744
0680 2113 3974 5526 7020 8852
0808 2143 4041 5566 7216 8860
0824 2411 4096 5848 7258 9067
0883 2523 4321 5962 7304 9144
0941 2534 4410 6018 7311 9329
0952 2709 4483 6030 7324 9509
0987 2812 4721 6192 7448 9583
1089 2941 4732 6215 7579 9584
1168 2982 4799 6274 7599 9802
1318 3019 5124 6334 7804 9979
1384 3075 5219 6403 7919
1584 3473 5275 6409 8021

SWARNALAXMI SERIES Dr No:3
1st Prize Rs.100000/- 436961
2nd Prize Rs.7000/- 47907
3rd Prize Rs.3500/-
14631 25172 25609 36305 47429
58391 58649 71159 71742 93379
4th Prize Rs.200/-
0004 1248 3094 3124 5862
6280 6589 7540 7811 9055
5th Prize Rs.100/-
0338 1556 2312 4626 5983
6734 7846 8487 9529 9618
6th Prize Rs.50/-
0102 1648 3081 4650 6351 7759
0199 1807 3152 4680 6447 7821
0281 1921 3327 4779 6515 7839
0464 1924 3491 4916 6552 8292
0616 1993 3739 4998 6626 8552
0649 2012 3786 5031 6653 8796
0658 2217 3924 5047 6700 8897
0688 2238 3935 5057 6967 8903
0696 2255 3974 5174 7043 9079
0809 2382 4068 5244 7370 9456
1092 2517 4164 5391 7376 9488
1134 2530 4214 5707 7419 9610
1160 2617 4216 5903 7424 9709
1520 2626 4402 6005 7453 9732
1540 2738 4419 6309 7494 9853
1575 2903 4546 6343 7566
1615 3047 4641 6350 7594

LION SERIES Dr No:3
1st Prize Rs.100000/- 824638
2nd Prize Rs.7000/- 68435
3rd Prize Rs.3500/-
13363 24154 24971 35169 46519
57664 68753 79653 81838 92376
4th Prize Rs.200/-
1146 1555 3251 4573 5006
5373 5480 5513 6924 7352
5th Prize Rs.100/-
0405 3617 4558 4742 5432
5789 6176 7243 7402 9865
6th Prize Rs.50/-
0004 1276 3632 5508 6785 8693
0121 1756 3714 5608 6951 8808
0271 1762 3761 5661 7026 8825
0280 1986 3768 5686 7089 8837
0292 2110 4114 5710 7127 8933
0436 2323 4152 5743 7301 8974
0448 2346 4167 5768 7319 8985
0601 2464 4231 5797 7361 9037
0629 2606 4485 5905 7416 9113
0702 2716 4681 6008 7423 9132
0713 2804 4792 6026 7577 9147
0770 2824 4984 6043 7768 9294
0886 2904 5073 6164 8090 9672
0921 3127 5246 6475 8111 9790
0935 3392 5347 6551 8122 9911
1049 3467 5427 6597 8473
1136 3491 5484 6670 8481

THE GOVERNMENT OF BODOLAND
Results of 21/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:21/07/24

NAGARAJA SERIES Dr No:3
1st Prize Rs.5000/- N 325146
2nd Prize Rs.1000000/- 396443
3rd Prize Rs.7000/- 97188
4th Prize Rs.3500/-
08707 26749 33229 42136 46669
50262 68139 75280 90088 96483
5th Prize Rs.200/-
0328 0674 1490 2130 2463
4109 4890 4959 7820 7914
6th Prize Rs.100/-
0673 1955 2317 2410 3587
5377 5910 7951 8209 9640
7th Prize Rs.50/-
056 183 228 340 487
574 608 767 895 975
8st Prize Rs.100000/- 325146
9st Prize Rs. 50000/- 25146
10st Prize Rs. 30000/- 5146
11st Prize Rs. 1000/- 146
12st Prize Rs. 100/- 46
13st Prize Rs. 10/- 6

FUTURE SERIES Dr No:3
1st Prize Rs.5000/- F 689788
2nd Prize Rs.1000000/- 537501
3rd Prize Rs.7000/- 47493
4th Prize Rs.3500/-
02142 12642 16026 53021 68182
70308 74312 79492 84902 92639
5th Prize Rs.200/-
0076 0779 1884 1970 2154
2408 3561 5366 6180 6500
6th Prize Rs.100/-
1457 1859 2699 2765 4299
4476 5609 6421 9899 9983
7th Prize Rs.50/-
024 128 241 313 439
599 660 746 887 934
8st Prize Rs.100000/- 689788
9st Prize Rs. 50000/- 89788
10st Prize Rs. 30000/- 9788
11st Prize Rs. 1000/- 788
12st Prize Rs. 100/- 88
13st Prize Rs. 10/- 8

22-7P3fMNJQE_22-7P3fMNJQE.qxd 7/22/2024 12:34 AM Page 1





సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహాకాళి దేవాలయంలో కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం.

## ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో కొత్వాల్ దంపతుల ప్రత్యేక పూజలు

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** సికింద్రాబాద్‌లోని ప్రసిద్ధ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి దేవాలయంలో ఆదివారం నాడు బోనాల సందర్భంగా సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి తన సతీమణితో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు కొత్వాల్ దంపతులకు తీర్థ ప్రసాదాలతో పాటు అమ్మవారి చిత్రపటం బహూకరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కొత్వాల్ మాట్లాడుతూ బోనాల వేడుకలు సాఫీగా సాగేలా భారీ భద్రత చేపట్టినట్లు తెలిపారు.

## ప్రపంచ వారసత్వ కమిటీ సదస్సుకు మంత్రి జూపల్లి

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** వారసత్వ కట్టడాల పరిరక్షణ ధ్యేయంగా పనిచేసే యునెస్కో ప్రపంచ వారసత్వ కమిటీ 46వ సెషన్‌లో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈనెల 31 తేదీ వరకు జరిగే ఈ సమావేశాలకు భారత్ తొలిసారిగా ఆతిథ్యం ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన ప్రసిద్ధ వారసత్వ కట్టడాల చారిత్రక ప్రాంతాలు, పర్యాటక ప్రదేశాలను వెలికితీసే కళాఖండాలు, వాటి సమాచారాన్ని తెలిపేలా స్టాల్‌ను ఏర్పాటు చేశారు. నాగార్జునసాగర్‌లోని బుద్ధవనాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయడంతో పాటు మన రాష్ట్రానికి చెందిన ముఖ్యమైన సాంస్కృతిక, వారసత్వ ప్రాంతాల పరిరక్షణ, అభివృద్ధికి, చర్యలు తీసుకోవడానికి ఈ సమావేశాలు ఉపయోగపడతాయని ఈ సందర్భంగా మంత్రి జూపల్లి అభిప్రాయపడ్డారు.

# నెహ్రూ తర్వాత మూడోసారి బాధ్యతలు చేపట్టిన ఘనత మోడీదే

### గత ఎన్నికల్లో బిజెపికి వ్యతిరేకంగా పనిచేసిన దేశవ్యతిరేక శక్తులు

### రాజ్యాంగాన్ని మారుస్తామన్న రాహుల్ వ్యాఖ్యలు అభ్యంతరకరం

### దేశ రాజకీయాలపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యలు

**హైదరాబాద్ (పంజాగుట్ట), జులై 21, ప్రభాతవార్త:** సిద్ధాంత పరంగా, కార్యకర్తల ఆధారంగా ప్రజాస్వామ్యయుతంగా నడుచుకునే పార్టీ బీజేపీయేనని కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఆదివారం సోమాజిగూడలో జరిగిన కార్యక్రమంలో దేశ రాజకీయాలపై పలు విషయాలను ఆయన వెల్లడించారు. దేశంలో జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన ఘనత మోదీ దేనన్నారు. గత ఎన్నికల్లో దేశ వ్యతిరేక శక్తులు బీజేపీకి వ్యతిరేకంగా తప్పుడు ప్రచారాలు, అనేక కుట్రలు చేశాయన్నారు. బీజేపీ మళ్లీ గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని, రిజర్వేషన్‌లను తొలగిస్తారని కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేసిందన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అనేకసార్లు అవమానించింది కాంగ్రెస్ పార్టీ అని, అంబేద్కర్‌ను ఎన్నికల్లో ఓడించాలని కుట్ర చేసింది కాంగ్రెస్ అని వ్యాఖ్యానించారు. జమ్మూకాశ్మీర్‌లో దేశ వ్యతిరేక శక్తులను పెంచి పోషించేందుకు వీలుగా ఉన్న ఆర్టికల్ 370 ని తొలగించి అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలుచేసి బడుగు బలహీనవర్గాలకు, మహిళలకు హక్కులు కల్పించిన ఘనత ప్రధాని మోదీదే నన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 100 సీట్లు కూడా సాధించకుండా రాహుల్ గాంధీ ప్రధాని అయిపోయినట్లు కలలు కన్నారని విమర్శించారు. ఎన్నికల్లో ఓడిపోయినా సంబరాలు చేసుకున్న పార్టీ కాంగ్రెస్‌ను మొదటిసారి చూస్తున్నామని తెలిపారు. ఎన్నికల్లో ఓడిపోయిన అసహనంతో పార్లమెంట్ సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగం సమయంలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ అబద్ధాలు, తప్పుడు ప్రచారాలతో విషం చిమ్మారన్నారు. దేశాన్ని చీల్చడం, దేశ వ్యతిరేక శక్తులకు ప్రోత్సాహం కల్పించడమే వారి లక్ష్యమని



దుయ్యబట్టారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉగ్రవాదం, కుటుంబ పాలన, అవినీతి పెరిగిపోతుందని దేశ ప్రజలు గ్రహించబట్టే ఆ పార్టీని అధికారం దరిదాపులోకి కూడా రానివ్వలేదన్నారు. బొగ్గు కుంభకోణం, కామన్‌వెల్త్ కుంభకోణం, 2జీ స్పెక్ట్రమ్ కుంభకోణం వంటి అనేక కుంభకోణాలతో సుమారు 12 లక్షల కోట్ల అవినీతికి పాల్పడినచరిత్ర కాంగ్రెస్ పార్టీదేనన్నారు. రానున్న పార్లమెంట్ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపం మరోసారి బయటపడుతుందని ఆయన వ్యాఖ్యానించారు. లోక్‌సభ జరుగుతుండగా అడ్డుపడటం, రాజ్యాంగం గురించి అబద్ధాలు ప్రచారం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ వ్యవహరించేందుకు సిద్ధమైందని ప్రజలు ఈ విషయాలను గమనించాలని కోరారు.

# అసెంబ్లీ సమావేశాల్లో ఆర్టీసీ ఉద్యోగులకు అపాయింటెడ్ డేను ప్రకటించండి

### ఎస్‌డబ్ల్యుయు, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ హనుమంతు

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** ఈనెల 23 నుంచి జరుగనున్న అసెంబ్లీ సమావేశాలలో టీజీఎస్ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ విలీనం అపాయింటెడ్ డేను ప్రకటించాలని సీఎం రేవంత్ రెడ్డికి ఎస్‌డబ్ల్యుయు, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ హనుమంతు ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు. ఈమేరకు హనుమంతు ముదిరాజ్ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అతి తక్కువ సమయంలోనే మహిళలకు మహాలక్ష్మి పేరుతో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ప్రతీ ఇంటికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ప్రతీ ఇంటికీ రూ.500 కే గ్యాస్ సిలిండర్, ఇల్లు లేని దళితులు ఇల్లు కట్టుకోవడానికి రూ.6 లక్షలు మంజూరు, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచడం వంటి చారిత్రక హామీలను అమలు చేసిందని పేర్కొన్నారు. అలాగే, రైతులకు దేశంలోనే సాహసోపేతంగా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తూ సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. అదేవిధంగా ఆర్టీసీ కార్మికుల ఆత్మ గౌరవం అయినటువంటి ప్రభుత్వ విలీనం అపాయింటెడ్ డేను కూడా త్వరలో జరుగనున్న అసెంబ్లీలో ప్రకటించి యావత్ టీజీఎస్ఆర్టీసీ కార్మికులకు కానుకగా అందించి ఆర్టీసీ కార్మికుల జీవితాలలో వెలుగు నింపాలని విజ్ఞప్తి చేశారు. 90 శాతం పూర్తయి అడుగు దూరంలో ఉన్న అపాయింటెడ్ డే కోసం ఆర్టీసీ కార్మికులు ప్రతీ రోజు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారనీ, అదే విధంగా యూనియన్‌లను అనుమతించాలనీ, 2013కు సంబంధించిన బాండ్ డబ్బులను డ్రైవర్లకు మాత్రమే చెల్లించి మిగతా ఉద్యోగులకు చెల్లించకపోవడంతో వారంతా అసహనానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆలస్యం చేయకుండా అసెంబ్లీ సమావేశాలలో అపాయింటెడ్ డేను ఎన్నికల ఎజెండాలో ఇచ్చిన హామీ మేరకు ప్రకటిస్తే సీఎం రేవంత్ రెడ్డి ఆర్టీసీ ఉద్యోగుల జీవితాల్లో చిరస్థాయిగా నిలుస్తారని ఈ సందర్భంగా హనుమంతు ముదిరాజ్ పేర్కొన్నారు.



## ములుగు జిల్లా లోతట్టు ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలి: మంత్రి సీతక్క

**ములుగు జిల్లా ప్రభాతవార్త:** గత మూడు రోజులుగా జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాలు జలమయం అవుతున్నాయి. గత సంవత్సరం జూలై నెలలో కురిసిన అతి భారీ వర్షాల వల్ల జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యి ప్రాణనష్టం జరిగింది. అటువంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా ఉండేందుకు మంత్రి సీతక్క ముందు జాగ్రత్తగా జిల్లా అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా పునరావాస కేంద్రాల ఏర్పాటు చేసి వరద ముంపు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు అప్రమత్తం చేసి పురావాస కేంద్రాలకు తరలించే కార్యక్రమాన్ని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా ఆదేశాలు జారీ చేశారు. ములుగు మండలంలోని జాకారం గట్టమ్మ దేవాలయం మధ్యలో నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను జోరు వానలో మంత్రి సీతక్క పర్యవేక్షించారు. అక్కడి వరుద ఉధృతిని పరిశీలించిన మంత్రి సీతక్క మాట్లాడుతూ.. గత 3 రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జాతీయ రహదారిపై నిర్మిస్తున్న, బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రజలకు రవాణా సౌకర్యాలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, ములుగు జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ ఉన్నందున ప్రజలు అవసరం ఉంటే తప్ప బయటకు ఎవ్వరూ రావద్దని, ముఖ్యంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయని, ఎవ్వరూ కూడా చాపల వేటకు వెళ్లవద్దని అన్నారు. జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమై లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని మంత్రి సీతక్క సూచించారు.

# సంప్రదాయాలు కొనసాగాలంటే పిల్లలకు సంస్కారం నేర్పాలి

### త్రిదండి చినజీయర్‌స్వామి

### ఘనంగా శ్రీవైష్ణవ సేవాసంఘం రజతోత్సవాలు



శ్రీవైష్ణవ సేవాసంఘం రజతోత్సవ వేడుకల్లో మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాదాబాద్ (తుర్కయంజాల్) జులై 21, ప్రభాతవార్త:** శ్రీ వైష్ణవ సేవాసంఘం రజతోత్సవాలను మన్నెగూడలోని బిఎంఆర్ సార్థ కన్వెన్షన్‌లో ఘనంగా నిర్వహించారు. శ్రీ వైష్ణవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శృంగారం తిరువేంగళా చార్యులు సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీ మన్నారాయణ రామానుజ చినజీయర్ స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామిజీ మాట్లాడుతూ మన సాంప్రదాయాలు రాబోయే తరాలకు కొనసాగాలంటే పిల్లలకు ముందుగా సంస్కారం నేర్పించాలన్నారు. సమాజంలో మంచి మనస్తత్వం, చక్కటి పరివర్తనకు ద్వారాలు తెరవాలన్నారు. మన దేవాలయాలను రక్షించుకోవాలన్నారు. స్వార్థాన్ని వీడి సమాజ హితానికి పాటు పడాలన్నారు. అనాదిగా వస్తున్న పరంపరలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ దేవాలయ భూములను కబ్జాకు గురికాకుండా కాపాడుతామని అన్నారు. దేవాలయ భూములకు జియో ట్యాగింగ్ చేయడం జరుగుతుందన్నారు. విశిష్ట అతిథులుగా ప్రభుత్వ మాజీ సలహాదారులు డాక్టర్ కె.వి.రమణాచారి, మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాలాచార్యులు హాజరయ్యారు. అనంతరండాక్టర్ సముద్రాల వెంకట రంగ రామానుజాచార్యులు రచించిన ఆర్ష వైజ్ఞానికనప్రతిభ గ్రంథాన్ని, శ్రీ వైష్ణవ సేవా సంఘం రజతోత్సవ ప్రత్యేక సంచిక శ్రీ సుదర్శనంను ఆవిష్కరించారు. ఇంటర్, పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభను కనబర్చిన శ్రీ వైష్ణవ విధ్యార్థులకు పురస్కారాలు అందజేశారు. కాగా పేద శ్రీ వైష్ణవ కుటుంబాల్లోని ఆడపిల్లల వివాహానికి ఖర్చుల నిమిత్తం రూ.50,116లు ఇవ్వాలని శ్రీ వైష్ణవ సేవాసంఘం తరపున నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్‌లు మల్‌రెడ్డి రాంరెడ్డి, డిసిసిబి చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, సత్యం శ్రీరంగం, సంఘం ప్రధాన కార్యదర్శి సేనాపతి మోహన్, కొత్తకుర్మ శివకుమార్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ములుగులో వరదల వల్ల నిలిచిన రాకపోకలు

**ములుగు క్రైమ్,ప్రభాతవార్త:** ములుగు జిల్లాలో గడిచిన మూడు రోజులు కుడుతున్న భారీ వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాలలో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న కారణంగా ములుగు సబ్ డివిజన్ పరిధిలో కొన్ని గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దీనితో స్పందించిన ములుగు డీఎస్పీ ఎన్. రవీందర్ వాహన దారులకు, ప్రజలకు ప్రత్యామ్నాయ మార్గాలను సూచించారు. ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలోగల రాళ్లవాగు బ్రిడ్జి తెగిపోయినందున ఘన్‌పూర్ వెళ్లేవారు అబ్బాపూర్ లేదా వెంకటాపురం మీదుగా వెళ్ళవలసి ఉంటుందని తెలిపారు. బొగ్గుల వాగు మీదుగా జగ్గన్నగూడెం వెళ్లేవారు సర్వాపూర్ నుండి హై లెవెల్ బ్రిడ్జి గుండా అంకన్నగూడెం ద్వారా జగ్గన్నగూడెం వెళ్ళవచ్చని చెప్పారు. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సబ్ డివిజన్ పరిధిలోని వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటకు ఎవరు రావద్దని, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని, మత్స్యకారులు చాపలు వేటకు వెళ్లవద్దని డీఎస్పీ తెలిపారు.

## సాహితీరంగంలో అక్షరయోధుడు దాశరథి

### దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త :** తెలంగాణ సాహితీ రంగంలో దాశరథి అక్షరయోధుడని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. పదునైన అక్షరాలను ఆయుధాలుగా మలిచి అణచివేతకు వ్యతిరేకంగా దాశరథి పూరించిన శంఖారావం తరువాతి కాలంలో తెలంగాణ సాధనకు ప్రజలను ప్రేరేపించిందని పేర్కొన్నారు. సోమవారం దాశరథి శత జయంతిని పురస్కరించుకుని సాహితీ రంగానికి ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు. స్వేచ్ఛ, స్వరాజ్యం కోసం దాశరది అహరహం పరితపించారని పేర్కొన్నారు. దాశరథి స్ఫూర్తితో అన్ని వర్గాల ప్రజలు తెలంగాణ కోసం ఉద్యమించి స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసుకున్నారని గుర్తు చేశారు. సామాజిక సమస్యలపై అనునిత్యం పోరాటం సాగించిన దాశరథి తరతరాలకు ఆదర్శప్రాయుడని తెలిపారు. ఆయన ఆశయాల మేరకు కరువు కాటకాలు, అనాథలు, అన్నార్తులు లేని తెలంగాణ సాధనకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అంకితభావంతో కృషి చేస్తున్నదన్నారు. ఈమేరకు దాశరథి సాహితీ పురస్కారానికి ఎంపికైన మట్టికవి జూకంటి జగన్నాథంకు మంత్రి సురేఖ శుభాకాంక్షలు తెలిపారు.

## ఖర్గేకు ప్రధాని మోడీ జన్మదిన శుభాకాంక్షలు

**న్యూఢిల్లీ, జులై 21:** కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే పుట్టిన రోజు (జులై 21) సందర్భంగా ప్రధాని మోడీ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 'కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్షనేత మల్లికార్జున్ ఖర్గేకు జన్మదిన



శుభాకాంక్షలు. మీరు దీర్ఘాయుష్షుతో, ఆరోగ్యంగా జీవించాలని కోరుకుంటూన్నాను' అని సోషయల్‌మీడియా ప్లాట్‌ఫారం ఎక్స్‌లో ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఖర్గే 1942 జులై 21న జన్మించారు. కర్ణాటకకు చెందిన దళిత నేత అయిన ఖర్గే సాధారణ కుటుంబ నేపథ్యం నుండి వచ్చారు. కర్ణాటక కాంగ్రెస్ పార్టీలో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు పలు కీలకపదవులు చేపట్టారు. రెండు దశాబ్దాల తర్వాత గాంధీ కుటుంబయేతర తొలి కాంగ్రెస్ అధ్యక్షునిగా ఖర్గే నిలిచారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ కూడా మల్లికార్జున్ ఖర్గేకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. దేశంలోని అణగారిన, పేద ప్రజల హక్కులను కాపాడేందుకు ఖర్గేకు కృషి చేశామన్నారు. కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ కూడా ఖర్గేకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురాగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నానని అన్నారు.

## రాహుల్‌కు ఉమెన్‌చాంది పబ్లిక్ సర్వెంట్ అవార్డు

**తిరువనంతపురం, జులై 21:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కేరళ మాజీ ముఖ్యమంత్రి దివంగత ఉమెన్ చాంది సంస్మరణార్థం ఏర్పాటుచేసిన తొలి ఉమెన్ చాంది పబ్లిక్ సర్వెంట్ అవార్డుకు ఆపార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీని ఎంపికచేసారు. ఉమెన్ చాంది ప్రథమ వర్ధంతి పూర్తయిన మూడురోజుల అనంతరం ఉమెన్ చాందీ ఫౌండేషన్‌ఈ అవార్డునుప్రకటించింది. ఈ అవార్డుకింద ఒక లక్ష రూపాయల నగదు, ప్రఖ్యాత కళాకారుడు చిత్రనిర్మాత పుష్పరాజ్ రూపొందించిన శిల్పాన్ని ఒదచేస్తారు. కాగా రాహుల్ గాంధీ చాలా ఏళ్లుగా రాజకీయాల్లో కొనసాగుతున్న సంగతి తెలిసిందే. భారత్‌జోడో యాత్ర నిర్వహించి దేశవ్యాప్తంగాప్రజల సమస్యలను విన్నారు. వాటికి పరిష్కారాలకోసం ప్రయత్నించారని అందుకే ఎంపి శశిథరూర్ అధ్యక్షతన ఏర్పాటయిన నిపుణుల జ్యూరీ రాహుల్ గాంధీని ఈ అవార్డుకు ఎంపికచేసిందని ఒక ప్రకటనలో ఉమెన్‌చాంది ఫౌండేషన్ వెల్లడించింది.

# భద్రాద్రి వద్ద డేంజర్‌లోకి గోదావరి!



**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం ఏజెన్సీలో గోదావరి కన్నెర్ర చేసింది. మొదటి ప్రమాద హెచ్చరికను దాటి ప్రవహరిస్తుంది. ఆదివారం ఉదయం 10 గంటలకు 35.80 అడుగులు ఉన్న గోదావరి మధ్యాహ్నం 12 గంటలకు 35.90 అడుగులకు చేరుకుని రాత్రి 9 గంటలకు 44 అడుగుల వద్ద ప్రవహిస్తుంది. భద్రాద్రి వద్ద గోదావరి 44 అడుగులు దాటి ప్రవహిస్తుండడంతో జిల్లా అధికార యంత్రాంగం మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేసింది. 48 అడుగులు దాటితే రెండో ప్రమాద హెచ్చరికను జారీ చేస్తారు. ఇదిలా ఉండగా ఆదివారం కూడా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా కుండపోత వర్షాలు కురిసాయి. భద్రాచలం ఏజెన్సీకు ఎగువ భాగాన ఉన్న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో కూడా భారీగా వర్షాలు పడ్డాయి. మరోవైపు మహారాష్ట్రలో కూడా వర్షాల జోరు ఉండడంతో వరదనీరు దిగువ భాగానికి చేరుకుంటూ ఉండడంతో భద్రాచలం ఏజెన్సీ జలమయం అయింది. పేరూరు వద్ద గోదావరి మెల్లగా పెరుగుతోంది. దుమ్ముగూడెం వద్ద కూడా గోదావరి ఉధృతి బాగానే ఉంది. ఇదిలా ఉండగా చర్ల మండలం తాలిపేరు ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు చేరుకుంది. దీంతో ప్రాజెక్టు అధికారులు, ప్రాజెక్టులో మొత్తం 25 గేట్లు రెండు అడుగుల మేర పైకి ఎత్తి 69,520 క్యూసెక్కుల వరద నీటిని దిగువ భాగానికి విడిచి పెట్టారు. భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి పెరగడంతో రామాలయం కరకట్ట స్నానఘట్టాలు నీట మునిగాయి. దీంతో భక్తులకు పుణ్య స్నానాలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. కళ్యాణకట్ట వరకు కూడా వరద నీరు వచ్చింది. 1986లో 75 అడుగులు దాటి గోదావరి ప్రవహించింది. ఇదే భద్రాచలం వరద చరిత్రలో అత్యధిక వరద రికార్డుగా ఉంది. అయితే ప్రస్తుతం బాగానే వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో 2,3 ప్రమాద హెచ్చరికలను దాటి గోదావరి

### మొదటి ప్రమాద హెచ్చరిక దాటి ప్రవాహం

### నేడు రెండో ప్రమాద హెచ్చరికకు అవకాశం ?

### 25 గేట్లు ఎత్తిన ప్రాజెక్టు అధికారులు

### జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తం

ప్రవహిస్తే భద్రాచలం ఏజెన్సీ ప్రాంతం పూర్తిగా జలమయం అయ్యే అవకాశం ఉంది. మరోవైపు భద్రాద్రి దిగువన ఉన్న కూనవరం శబరి కూడా ఉధృతంగా ఉంది. పోలవరం బ్యాక్ వాటర్ కూడా భద్రాచలం వరకు వస్తోంది. ఇప్పటికే ఆంధ్రలోని కూనవరం, వీ.ఆర్.పురం, చింతూరు మండలాల ప్రధాన రహదారిపైకి వరద నీరు చేరుకోవడంతో తెలంగాణ, ఆంధ్ర, ఛత్తీస్‌ఘడ్, ఒడిస్సా రాష్ట్రాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మూడవ ప్రమాద హెచ్చరికను దాటి గోదావరి ప్రవహించినట్లు అయితే ఇక పూర్తిగా భద్రాచలం ఏజెన్సీ జలదిగ్బంధంలో చిక్కుకునే అవకాశం ఉంది. గోదావరి ముందస్తు రక్షణ చర్యలపై అధికార యంత్రాంగం నిమగ్నం అయ్యి ఉంది. జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలకు తగు సూచనలు, సలహాలు అందజేస్తూ రక్షణ చర్యలు చేపడుతున్నారు. మరోవైపు రాష్ట్ర మంత్రులు, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా అధికార యంత్రాంగానికి ఫోన్ చేసి వరద ప్రభావిత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ముందస్తుగా నిత్యావసర వస్తువులను అందుబాటులో ఉంచుకోవాలని, అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచుకోవాలని, వైద్యులను అందుబాటులో ఉంచుకోవాలని, మెడికల్ పరంగా అవసరమైన కిట్లను సిద్ధం చేసుకోవాలని ఇప్పటికే సూచించడం జరిగింది. ప్రజలు కూడా అనవసరంగా వరద ప్రాంతాల్లోకి వెళ్లవద్దని, వాగులు, వంకలు దాటవద్దని, ప్రభుత్వం సూచిస్తోంది.

## నలుగురు అధికారులకు మెమోలు జారీ

# పెదవాగు కొట్టుకుపోవడంపై ఎన్డీఎస్ఏ సీరియస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 21:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని పెదవాగు కొట్టుకుపోవడంపై జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డిఎస్‌ఏ) ఆగ్రహం వ్యక్తం చేసింది. వర్షాకాలానికి ముందు పెదవాగు ప్రాజెక్టు స్థితిగతులు ఏంటీ అనే నివరాలను తనిఖీలు చేశారా? పెదవాగుకు సంబంధించిన సమగ్ర వివరాలు,ప్రాజెక్టు పూర్తిగా కొట్టుకుపోవడానికి గల కారణాలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన నలుగురికి మెమోలు జారీ చేసింది. పెదవాగు ప్రాజెక్టు పరిధిలో 30 మంది పనిచేయాల్సి ఉండగా. కేవలం 10 మంది మాత్రమే పనిచేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ప్రాజెక్టు విషయంలో నిర్లక్ష్యం వహించిన ఈఈ సురేశ్‌కుమార్, డీఈఈ కృష్ణ,ఎఈఈ కృష్ణతో పాటు మరో అధికారిపై చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ సెక్రటరీకి భద్రాద్రి జిల్లా చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్‌రెడ్డి లేఖ రాసినట్లు సమాచారం. ప్రస్తుతం పెదవాగుకు గండిపడటంతో దాదాపు 12 వందల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. అందులో 400 ఎకరాల వరి,350 ఎకరాల పత్తి,50 ఎకరాలకు పైగా ఆయిల్‌ఫామ్ పంట దెబ్బతినగా మరో 300 ఎకరాల్లో ఇసుకమేట వేసినట్లు తెలుస్తున్నది. పొత్తురు, బచ్చువారిగూడెం, నారాయణపురం, వద్దిరంగాపురం, ఖమ్మంపాడు తదితర ప్రాంతాల్లో అపారనష్టం సంభవించింది. దశాబ్దాల చరిత్ర కలిగిన పెదవాగు ప్రాజెక్టు పరిధిలో16.500 ఎకరాల ఆయకట్టు ఉండగా,. సుమారు 14వేల ఎకరాలు ఆంధ్రప్రదేశ్ పరిధిలో ఉన్నది.

తెలంగాణ ఏర్పాటు తర్వాత ఆ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వ పరిధిలోని గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుకు అప్పగించారు. ఆయాకట్టు దామాషా ప్రకారం నిర్వహణ,పర్యవేక్షన వంటి వ్యయంలో 80శాతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,20 శాతం తెలంగాణ ప్రభుత్వం భరించాలని నిర్ణయించారు.

ప్రాజెక్టు హెడ్‌వర్క్స్ తెలంగాణ పరిధిలో ఉండటంతో వీటి పర్యవేక్షణ తెలంగాణ జలవనరుల శాఖ అధికారులు చూస్తున్నారు. అసలు విషయానికొస్తే ఆంధ్రప్రదేశ్ ఎగువ ప్రాంతంలో కొద్దిరోజులుగా భారీ వర్షాలు కురుస్తుండటంతో నీరు ప్రాజెక్టులోకి చేరి ఆనకట్టకు మూడు చోట్ల గండిపడింది. అధికారులు సరైన అంచనా వేసి ముందే నీటిని విడుదల చేసి ఉంటే ప్రమాదం తప్పేది. అలా జరగకపోవడంతో వేలాది ఎకరాల పంట నీట మునిగింది. పొలాల నిండా ఉన్న ఇసుకుమేటను తొలగించు కోవాలంటే ఎకరానికి రూ.30వేల వరకు ఖర్చు అవుతుందని రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

# కార్యకర్తల సంక్షేమమే పవన్ లక్ష్యం: నాగబాబు

### 81 కుటుంబాలకు రూ.4కోట్ల 5లక్షల బీమా చెక్కుల పంపిణీ

**అమరావతి, జూలై 21, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రజల అదృష్టం బాగుండి 'కూటమి' ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని చంద్రబాబునాయుడు వంటి గొప్ప అడ్మినిస్ట్రేటర్ ముఖ్యమంత్రి అయ్యారని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగాబాబు అన్నారు. మానవతావాది అయిన పవన్‌కళ్యాణ్ డిప్యూటీ సిఎం అయ్యారన్నారు. ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు దాకటముందే వైసిపి నేతలు పనికిమాలిన కామెంట్లు చేస్తున్నారని అన్నారు. 2019లో వైసిపి అధికారంలోకి వచ్చినపుడు మనం 6 నెలల సమయం ఇచ్చామని అన్నారు. అయితే ఇపుడు వారు కనీసం మూడు నెలల సమయం కూడా ఇవ్వకుండా కాట్ల కుక్కల్లా మీద పడుతున్నారని అన్నారు. వాళ్లకు యాంటీ రాబీస్ ఇంజక్షన్ వేసి సైలెంట్‌గా కూర్చొబెడతామని అన్నారు. వైసిపి హయాంలో అవినీతికి పాల్పడ్డ ఏ ఒక్కరూ కూడా తప్పించుకోలేరన్నారు. ఆదివారం మధ్యా హ్నం ఇక్కడి జనసేన పార్టీ కేంద్ర కార్యా లయంలోన క్రియాశీలక సభ్యులకు సంబం ధించిన బీమా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో నాగబాబు మాట్లాడారు. సభ్యత్వం ఉన్నవారు ప్రమాదవశాత్తూ మరణిస్తే రూ.5లక్షల బీమా చెల్లిస్తామని అన్నారు. ఇటీవల కాలంలో వేర్వేరు ప్రమాదాల్లో 81 మంది జనసేన క్రియాశీలక సభ్యులు మరణించారని తెలిపారు. వారి కుటుంబాలకు నాగబాబు చేతులమీదుగా రూ.5 లక్షల చొప్పున చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం నాగబాబు మాట్లాడారు.

వార్త

మనుషులందరూ వృద్ధులుగా మారతారు,
కానీ మంచివారుగా మారడం అరుదు.

-స్వీడెన్ బర్గ్

# ఇజ్రాయెల్‌కు చెంపపెట్టు!

దశాబ్దాలుగా కొనసాగుతున్న ఇజ్రాయిల్ పాలస్తీనా వివాదం, పరస్పర దాడులపై అంతర్జాతీయ న్యాయస్థానం స్పందించింది. 57 ఏళ్లనుంచి ఇజ్రాయిల్ ఆక్రమించిన భూభాగాల్లో పాలస్తీనాపై ఇజ్రాయిల్ పాలనను తీవ్రస్థాయిలో తప్పుపట్టింది. నవాఫ్ సలామ్ అధ్యక్షతన ఉన్న15మంది అంతర్జాతీయ న్యాయస్థానం జడ్జిలు సలహాపూర్వకమైన అభిప్రాయం వ్యక్తం చేయడం ఇప్పుడు ప్రపంచదేశాలను కూడా ఆలోచింపచేస్తోంది. ఎట్టిపరిస్థితుల్లోను పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తించేదిలేదని స్పష్టంచేస్తున్న ఇజ్రాయిల్‌కు ఈ తీర్పు ఒకవిధంగా చెంపపెట్టులాంటిదే అయినా కూడా తాము ఐసిజెపరిధిలోకి రామంటూ రష్యాలాగే మొండి వాదన లేవదీసింది. అంతర్జాతీయ న్యాయస్థానం అభిప్రాయంతో పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తించేదిశగా అంతర్జాతీయ అభిప్రాయం బలంగా సాధించే అవకాశాలు పాలస్తీనా వాసులకు లభించింది. వెస్ట్‌బ్యాంక్, తూర్పు జెరూసలెంలో ఆక్రమణదారుగా ఇజ్రాయిల్ అనుసరించే అనేక విధానాలను అంతర్జాతీయ న్యాయమూర్తులు తాజా ఆదేశాల్లో ప్రస్తావనకు తెచ్చారు. ఆ ప్రాంతాల్లో సహజ వనరులు ఉపయోగించుకోవడం అక్కడి భూభాగాలను తమదేశంలో కలిపేసుకోవడం శాశ్వత నియంత్రణలో ఉంచుకోవడం, పాలస్తీనావాసులపై వివక్ష చూపించడం వంటి చర్యలు స్పష్టంగా కనిపిస్తున్నాయని న్యాయమూర్తులు ఏకగ్రీవ అభిప్రాయంతో తప్పుపట్టారు. ఈచర్యలన్నీ కూడా అంతర్జాతీయ చట్టాలను ఉల్లంగించడమేనని అన్నారు. బలవంతంగా ఆక్రమించుకున్న ప్రాంతాలపై ఇజ్రాయిల్‌కు సార్వభౌమాధికారం ఎందుకుంటుందని ప్రశ్నించారు. పాలస్తీనా ప్రజల స్వయం నిర్ణయాధికార హక్కులు అణిచివేస్తున్నట్లు న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు. ఇక పాలస్తీనా ఆక్రమిత భూభాగాల్లో ఇజ్రాయిల్ ఉనికిని మరింత పెంచేందుకు వీలుగా ఇతర అగ్రదేశాలు ఎలాంటి సాయం చేయకూడదని అన్నారు. ఈఒప్పంద విధానం అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించిందని అక్కడ సెటిల్‌మెంట్ల నిర్మాణాన్ని తక్షణం నిలిపివేయాలని, ఇప్పటికే నిర్మించిన వాటిని తొలగించాలని హేగ్‌లోని అంతర్జాతీయ కోర్టు ఆదేశించింది. ఆక్రమణదారుగా తన హోదాను ఇజ్రాయిల్ దుర్వినియోగం చేసిందని, ఇలాంటి చర్యలవల్ల ఆక్రమిత పాలస్తీనా భూభాగాల్లో ఇజ్రాయిల్ ఉనికి చట్టవిరుద్ధం అయిందని అన్నారు. ఇలా తీవ్రస్థాయిలో అంతర్జాతీయ న్యాయస్థానం అక్షింతలువేసినా ఇజ్రాయిల్ ప్రధాని వైఖరిలో సుతరాము మార్పురాకపోవడంవిచిత్రం. యూదులను వారి సొంత భూభాగాల్లో ఆక్రమణదారులుగా ఎలా గుర్తిస్తారన్నారు. ఐసిజెలో వెలువడిన తప్పుడు నిర్ణయాలు వాస్తవాలను మార్చలేవని ఎదురుదాడికి దిగారు. అసలు అంతర్జాతీయ కోర్టులో తన వాదనలు వినిపించేందుకు తన న్యాయవాదుల బృందాన్ని కూడా ఇజ్రాయిల్ పంపించలేదు. లిఖితపూర్వక వాదనలు మాత్రమే ఇచ్చింది. పైగా ఐసిజెకు సమర్పించిన నివేదికలు ఇజ్రాయిల్ భద్రతకు ముప్పుగా ఉన్నాయని, పక్షపాతంతో ఉన్నాయంటూ కొత్త వాదనలు లిఖితపూర్వకంగా ఇచ్చారు. వాస్తవానికి ఐక్యరాజ్యసమితి అసెంబ్లీ 2022లోనే అంతర్జాతీయకోర్టు తన సలహాపూర్వక అభి ప్రాయం చెప్పాలని కోరింది. ఇజ్రాయిల్ ఆక్రమిత పాలస్తీనా ప్రాదేశిక ప్రాంతంలో న్యాయపరమైన సమస్యలు, విధి విధానాలు, కార్యాచరణలపై స్పందించాలని కోరడంతో హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానం ఈతీర్పును ప్రకటించింది. న్యాయమూర్తులు తమ తీర్పులో పాలస్తీనాప్రాంతాల్లో ఇజ్రాయిల్ తిష్టవేసుకోవడం అక్రమమని వెంటనే ఆక్రమిత ప్రాంతం నుంచి వైదొలగాల్సి ఉదేనని రూలింగ్ ఇచ్చింది. గడచిన ఫిబ్రవరిలోనే అంతర్జాతీయ కోర్టు ఐక్యరాజ్యసమితి పరిధిలోని దేశాల విజ్ఞప్తిమేరకు విచారణ ప్రారంభించింది. సమితి సభ్యదేశాలు కూడా ఇజ్రాయిల్ పాలస్తీనా వివాదానికి ముగింపు ఇవ్వాలని కోరడంతో విచారణను కోర్టు వేగవంతం చేసింది. 57 ఏళ్లుగా సాగుతున్న ఈ ఆక్రమణ వివాదం ఇలాగే కొనసాగితే మధ్యప్రాచ్యదేశాల సుస్థిరతకు ముప్పు ఏర్పడుతుందని సమితి నిపుణులుసైతం హెచ్చరించారు. ఇజ్రాయిల్‌కు మద్దతుగా ఉన్న అమెరికా ఇతరమిత్రదేశాలు న్యాయబద్ధంగా అక్కడినుంచి ఉపసంహరించుకునేందుకు సుతరాము ఇష్టపడటంలేదు. ఇజ్రాయిల్ దాడులను అడ్డుకునేందుకే 1964లో పాలస్తీనా విమోచన గ్రూపులు ఒక సమాఖ్యగా ఏర్పడ్డారు. పాలస్తీనా విమోచన సంస్థగా ఏర్పాటు కావడం ఆనాడు యాసర్ ఆరాఫత్‌ను తమ నేతగా ఎంచుకోవడం జరిగింది. పీఎల్వోగా పిలిచే ఈ సంస్థ ఆధ్వర్యంలోనే ఇజ్రాయిల్, పాలస్తీనాల మధ్య దాడులు మరింత ముమ్మరం అయ్యాయి. 1993లోఫ్రాన్స్‌లోని ఓస్లోలో శాంతి చర్చలుజరిగినా ఒక కొలిక్కిరాలేదు. ఇజ్రాయిల్ పాలస్తీనా ప్రత్యేక దేశంగా అంగీకరించేదిలేదని స్పష్టంచేయడంతో అప్పటినుంచి ఉగ్రవాదం రూపంలో దాడులు పరస్పరం జరుగుతూనే ఉన్నాయి. తాజాగా వెస్ట్ బ్యాంక్, గాజాస్ట్రిప్ ప్రాంతాల్లో జరుగుతున్న ఇజ్రాయిల్ దాడుల్లో వేలాదిగా పౌరులు మరణించారు. అంతకు ముందు పాలస్తీనాకు మద్దతుగా హమాస్ నిర్వహించిన దాడుల్లో తమ ఇజ్రాయిల్ ప్రజలు 1200 మందికిపైగా మరణించారని, తమ సార్వభౌమత్వంపై దాడిని ఎంత మాత్రం అంగీకరించేదిలేదంటూ ఇజ్రాయిల్ పాలస్తీనాపై ముప్పేటదాడిని కొనసాగిస్తోంది. ఐక్యరాజ్యసమితీ కూడా ఇప్పటికీ ఈ దాడిపై స్పష్టమైన ప్రకటన చేయలేదు. సరికదా దౌత్యపరమైన చర్చలు కూడా చేయకపోవడంతో పాలస్తీనావాసుల్లో సమితిపట్ల విశ్వాసం సన్నగిల్లు తోంది. ఇంతజరుగుతున్నా కాల్పుల విరమణకు ఇజ్రాయిల్ ససేమిరా అనడం నిర్లక్ష్యవైఖరిని స్పష్టంచేస్తోంది. ఇప్పు డు అంతర్జాతీయ న్యాయస్థానం వెలువరించిన తీర్పుతో అయినా నైతిక బాధ్యతగా ఆక్రమిత పాలస్తీనాను ఖాళీ చేయాల్సిన అవసరం ఇజ్రాయిల్‌కు గుర్తుచేస్తోంది. అయినా కూడా ఇజ్రాయిల్ సానుకూలంగా స్పందిస్తుందని ఎంతమాత్రం భావించలేం.

> బలహీనతకి పరిష్కారం దాని గురించి చింతించడం కాదు, బలం పెంచుకోవడం గురించి ఆలోచించడం.
>
> జార్జ్ ఎలియట్



> సమస్యలను చేపట్టేవారి శక్తి సామర్థ్యాలపై వాటి పరిష్కారం ఆధారపడి ఉంటుంది.
>
> స్వామి వివేకానంద



# విద్యకు ఆరుశాతం నిధులు కేటాయించాలి!

**సాధారణంగా కేంద్ర బడ్జెట్ ఫిబ్రవరి ఒకటో తేదీ ప్రవేశపెడతారు. సార్వత్రిక ఎన్నికల వల్ల ఫిబ్రవరిలోమధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగింది. నూతనంగా కొలువు తీరిన కేంద్రప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్‌ను ఈ నెల 23న పార్లమెంటులో ప్రవేశపెట్టనుంది. దేశంలోని బడుగు బలహీన వర్గాలకి నాణ్యమైన విద్యను అందించే బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. ఇప్పటికైనా పాలకులు రాబోయే బడ్జెట్‌లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి ప్రజలకు నాణ్యమైన విద్యను అందిస్తారని, ప్రపంచస్థాయి విద్యను అందుకోవడం కోసం భారతీయ విద్యార్థులు పాశ్చాత్య దేశాలకు వలస వెళ్లడాన్ని నియంత్రిస్తారని ఆశిద్దాం.**

**పాకాల శంకర్‌గౌడ్**

సమాజాన్ని చీకట్లోంచి వెలుగులోకి తీసుకువెళ్లే ఉద్యమమే విద్య. ఈ క్రాంతి ఉద్యమం నిరంతరం చైతన్యశీలంగా నిర్వహించాల్సిన బాధ్యత పాలకులు, పౌరసమాజంపై ఉంది. 21వ శతాబ్దంలో భారతీయ యువత ప్రపంచంతో పోటీపడాలని వారికి నాణ్యమైన విద్యను అందించాలని, వారిలో సృజనాత్మకతను పెంచాలని భారతప్రభుత్వం 29 జులై 2020 రోజున నూతన జాతీయ విద్యా విధానం ఎన్‌పి2020ను తీసుకొచ్చింది. నూతన జాతీయ విద్యావిధానం ప్రకారం భారతదేశ జిడిపిలో విద్యారంగానికి కనీసం ఆరుశాతం నిధులను కేటాయించాలి. గత ఆర్థిక సంవత్సరంలో భారత ప్రభుత్వం బడ్జెట్లో కేవలం 2.9 శాతం నిధులు (1,12,899 కోట్లు)మాత్రమే కేటాయించింది. ప్రపంచంలో నాణ్యమైన విద్యను అందించే దేశాలు వాటి బడ్జెట్లో ఆరుశాతంకన్నా ఎక్కువ నిధులనే కేటాయిస్తున్నాయి. ఉదాహరణకి నార్వే, చిలీ దేశాల్లో 6.6 శాతం, ఇజ్రాయిల్, న్యూజిలాండ్‌లు 6.2 శాతం,ఇంగ్లాండ్ 6.1శాతం, అమెరికా ఆరు శాతం నిధులు కేటాయించి నాణ్యమైన విద్యను అందిస్తున్నాయి. స్వతంత్ర భారతంలో ఇప్పటివరకు విద్యారంగానికి ఆరుశాతంపైగా నిధులు కేటాయింపు ఎప్పుడూ జరగలేదు. ఇది పాలకుల చిత్తశుద్ధికి నిదర్శనం. 1964లో కొఠారి కమిషన్ ప్రతిపాదన ప్రకారం దేశ జిడిపిలో విద్యారంగానికి కనీసం ఆరుశాతం బడ్జెట్ కేటాయింపులు చేయాలని సూచించాలి. 1986 జాతీయ విద్యావిధానం కూడా కొఠారి కమిషన్ చేసిన ప్రతిపాదనను అంగీకరించింది. ఈ ప్రతిపాదన ఇప్పటికీ అమలు కాలేదు. 26.5 కోట్ల మంది విద్యార్థులు, 14.9 లక్షల పాఠశాలలు, 95 లక్షల మంది ఉపాధ్యాయులతో భారతీయ విద్యావ్యవస్థ ప్రపంచంలోనే అతిపెద్ద విద్యావ్యవస్థగా గుర్తింపు పొందింది. అతిపెద్ద ప్రజాస్వామిక దేశం అతిపెద్ద విద్యావ్యవస్థలో ఉన్న మనం విద్యారంగంలో అనేక విద్యాసంస్కరణలు తీసుకొచ్చినప్పటికీ ప్రజలకు పూర్తిస్థాయిలో నాణ్యమైన విద్య అందించడంలో సఫలీకృతం కాలేకపోయాం. నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్ ప్రకారం భారతదేశంలోనాణ్యమైన విద్య అందించకపోవడానికి ప్రధాన కారణాలుగా విద్యారంగానికి సరైన బడ్జెట్ కేటాయింపులు లేకపోవడం. దేశంలో 33 శాతం టీచర్లు అర్హత కలిగిన వారు అందుబాటులో లేకపోవ డం, ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు టీచర్లు అందిపుచ్చుకోకపోవడం, మారుతున్న సమాజ అవసరాలకు అనుగుణంగా ఆధునిక ప్రపంచంలో విద్యార్థులు రాణించేలా వారిలో సృజనాత్మకతను పెంచేలా కరికులం లేకపోవడం. దేశంలోని మెజారిటీ బడుల్లో మౌలిక సౌకర్యాలు కల్పించకపోవడం



ప్రధానంగా మంచినీరు, పారిశుధ్య నిర్వహణ, విద్యుదీకరణ తరగతి గదులు చాలినంత అందుబాటులో లేకపోవడం. పై సమస్యలన్నింటికీ మూల కారణం బడ్జెట్లో విద్యారంగానికి నిధులు అధికంగా కేటాయించకపోవడం. ప్రజల జీవన ప్రమాణాలు వారి సామాజిక ఆర్థిక స్థితిగతులు వారికి అందించే విద్యపై మాత్రమే ఆధారపడి ఉంటాయి. ప్రపంచాన్ని మార్చే శక్తివంతమైన ఆయుధం విద్య మాత్రమే అనినెల్సన్ మెండేలా చెప్పినమాటలు నేటిపాలకులు గమనంలో ఉంచుకోవాల్సిన అవసరం ఉంది. అసర్ రిపోర్ట్ -2023ప్రకారం భారతదేశంలోని 26 రాష్ట్రాల్లో 28 జిల్లాల్లో 34,745 మంది 14-18 వయసు గల వారిని సర్వే చేస్తే వారిలో 42.7శాతం ఇంగ్లీష్‌లో కనీసం రెండు వాక్యాలు కూడా చదువలేకపోతున్నారు. రెండవ తరగతి పాఠ్యపుస్తకాలు వారి ప్రాంతీయభాషల్లో చదవడం లేదు. కేవలం 43శాతం మాత్రమే చతుర్విధ ప్రక్రియలు చేయగలుగుతున్నారు. ఈ రిపోర్టు ఆధారంగా విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలు లోపించాయని మనకు స్పష్టంగా తెలుస్తుంది. 86.8 శాతం విద్యార్థులు మాత్రమే ఏదోఒక కాలేజీలో కానీ స్కూల్లో కానీ చదువుతున్నారు. మిగతావారు చదువుకోవడం లేదు. ప్రఖ్యాత అమెరికా సంస్థ బిఎవి గ్రూప్ వార్టన్ స్కూల్ ఆఫ్ యూనివర్సిటీ తయారు చేసిన వార్షిక నివేదిక ప్రకారం నాణ్యమైన విద్యను అందించడంలో అమెరికా, ఇంగ్లాండ్ మొదటిరెండు స్థానాల్లో ఉండగా భారతదేశం 32వ స్థానంలో ఉంది. ఈ సర్వేను 78 దేశాల్లో వేలమంది ప్రజలతో ఈ సంస్థ నిర్వహించడం విశేషం. భారత ప్రభుత్వం పార్లమెంట్లో అధికారికంగా తెలిపిన వివరాల ప్రకారం భారతదేశం నుండిఉన్నత చదువులకు వివిధ దేశాలకు వెళ్తున్న విద్యార్థులు ప్రతి సంవత్సరం పెరుగుతున్నారు. గతంతో పోలిస్తే 2023వ సంవత్సరంలో 68శాతం పెరుగుదలతో 750365 మందివిద్యార్థులు ఉన్నత చదువుల కోసం వేరే దేశాలకు తరలివెళ్లారు. ఒక సర్వే ప్రకారం ఇది ఇలాగే కొనసాగితే 2024 సంవత్సరంలో భారతదేశంనుండి 18 లక్షల విద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసం కోసం వేరే దేశాలకు వెళ్లే అవకాశం ఉంది. దేశంలో ప్రపంచస్థాయి నాణ్యమైన విద్య అందుబాటులో లేకపోవడంతో ఈ విధంగా విద్యార్థులు వేరే దేశాలకు వెళ్తున్నారు. సాధారణంగా కేంద్ర బడ్జెట్ ఫిబ్రవరి ఒకటో తేదీ ప్రవేశపెడతారు. సార్వత్రిక ఎన్నికల వల్ల ఫిబ్రవరిలోమధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగింది. నూతనంగా కొలువు తీరిన కేంద్రప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్‌ను ఈ నెల 23న పార్లమెంటులో ప్రవేశపెట్టనుంది. దేశంలోని బడుగు బలహీన వర్గాలకి నాణ్యమైన విద్యను అందించే బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. ఇప్పటికైనా పాలకులు రాబోయే బడ్జెట్‌లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి ప్రజలకు నాణ్యమైన విద్యను అందిస్తారని, ప్రపంచస్థాయి విద్యను అందుకోవడం కోసం భారతీయ విద్యార్థులు పాశ్చాత్య దేశాలకు వలస వెళ్లడాన్ని నియంత్రిస్తారని ఆశిద్దాం. •

# రోజురోజుకు పెరుగుతున్న మంచినీటి వ్యాపారం



మోటె చిరంజీవి

ఒకప్పుడు ఊళ్లో ఉన్నటువంటి ప్రజలంతా మంచినీళ్ల బాయి కాడికివెళ్లి, బాయి నీళ్లు తాగే వాళ్లు. తర్వాత నల్ల నీళ్లు తాగడం ఆరంభించారు. తరువాత మినరల్ వాట ర్‌కి అలవాటుపడ్డారు. ఇప్పటికీ కొన్నిచోట్ల నల్ల ద్వారా వచ్చే నీటినే పట్టుకొని మంచినీటిగా తాగుతున్నారు ప్రజలు. చాలా వరకు గ్రామాలలో మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకుని వాటి ద్వారా మినరల్ వాటర్‌ను తాగుతున్నారు. అంతలా మినరల్ వాటర్‌కు అలవాటుపడ్డారు. క్యాన్ల ద్వారా తీసుకుపోయే వాటర్ పోయి, వాటర్ బాటిల్స్ ద్వారా నీటిని తాగుతున్నారు. ఈ బాటిల్స్ కూడా 200 ఎంఎల్, 500 ఎంఎల్, 1 లీటర్, 2లీటర్లు, ఇరవై లీటర్లుగా అందు బాటులో ఉన్నాయి. ఆయా కంపెనీలను బట్టి మినరల్ వాటర్ లీటర్‌కు రూ.20 నుండి రూ.1500 వరకు ప్రజలు కొనుక్కొని తాగుతున్నారు. నీటి వ్యాపారం కాసుల వర్షం కురిపిస్తుంది. విచ్చలవిడిగా ఆర్‌ఓ ప్లాంట్లు ఏర్పాటు చేసి నీటి శుద్ధి పేరుతో సాధారణ నీటిని నింపి ప్రజల గొంతును తడుపుతున్నారు. నిబంధనలకు నీళ్లు వదిలి ప్రమాణాలకు పాతరేస్తున్నారు. అత్యధిక శాతం కుటుంబాలు మినరల్ వాటర్ తాగడానికి అలవాటుపడడం వ్యాపారులకు వరంగా మారింది. గ్రామస్థాయి నుండి పట్టణస్థాయి వరకు ప్రతి ఒక్కరూ మినరల్ వాటర్‌నే తాగుతున్నారు. గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో సుమారు వెయ్యి నుంచి రెండువేల లీటర్ల సామర్థ్యం కలిగిన ఆర్‌ఓ ప్లాంట్లు గ్రామీణ స్థాయిలో తక్కువగాను, పట్టణ స్థాయిలలో ఎక్కువగాను ఉన్నాయి. నీటి శుద్ధి పేరుతో గ్రామస్థాయిలో అయితే రూ.10మించకుండా, పట్టణాల్లో అయితే లీటర్‌కు రూ.15 చొప్పున సరఫరా చేయగా వేసవిలో రూ.20కి పెంచి విక్రయించారు. పట్టణ ప్రాంతాల్లో ప్రతి వార్డుకు, ప్రతి డివిజన్‌కు పదుల సంఖ్యలో ఆర్వోప్లాంట్‌లు పుట్టుకొచ్చి నీటి వ్యాపారం జరుపుతున్నారు. చాలా చోట్ల అనుమతి లేకుండానే నీటిని విక్రయిస్తున్నారు. నీటి శుద్ధి పేరిట వ్యాపారం చేస్తున్నటువంటి వారిపైఅధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి. ఆర్వో (రివర్స్ అస్మసిస్) ప్లాంట్ల నిర్వాహకులు నిబంధనలు పాటించకుండా శుద్ధ నీటి పేరుతో మోసం చేస్తున్నారు. మైక్రో బయాలజీ, కెమిస్ట్రీ అర్హత కలిగిన వారిని టెక్నీషియన్‌గా నియమించాలి. పిహెచ్ (పొటెన్షియల్ ఆఫ్ హైడ్రోజన్) స్థాయి పది కంటే తగ్గకుండా చూడడంతోపాటు కాల్షియం, మెగ్నీషియం ఎంత మోతాదులో ఉందో గమనించాలి. శుద్ధి చేసిన నీటిలో టిడిఎస్ (టోటల్ డిజాల్వ్ సాలిడ్స్) స్థాయి గరిష్టంగా లీటర్‌కు 500 మిల్లీ గ్రాముల లోపు ఉండాలి. టిడిఎస్ సమతుల్యత పాటించకుండా నిర్దేశిత స్థాయిలో నీటి శుద్ధి చేయకుండానే నీటిని అమ్ముతున్నారు. తాగునీటిలో టిడిఎస్‌లో లెడ్,ఫ్లోరిన్, నైట్రేట్, క్లోరైడ్ వంటివి స్థాయి ఎక్కువగా ఉంటే దీర్ఘకాలంలో కాలేయం, జీర్ణకోశ, నరాల సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. గత 70 సంవత్సరాల్లో ప్రపంచ జనాభా మూడు రెట్లు పెరగగా నీటి వాడకం ఆరు రెట్లు పెరిగింది. ప్రైవేట్ కంపెనీలు అత్యధిక లాభాలకు నీటిని అమ్మడం అంటే అది మానవ జీవనానికి ఇబ్బందే. 75 శాతం వరకు నీటి వ్యాపారం




కొన్ని యూరోపియన్ దేశాలు, అమెరికా బహుళజాతి కంపెనీల అదుపులో ఉంది. ఈ కంపెనీలు వివిధ దేశాల ప్రభుత్వాలపై నీటిని, నీటి నిర్వహణను ప్రైవేట్‌పరం చేయాలని ఒత్తిడి తీసుకువచ్చి విజయం సాధించాయి. 2002లో భారత ప్రభుత్వం జాతీయ జలవిధానాన్ని అమల్లోకి తెచ్చింది. జల విధానం రాకముందే భారతదేశంలో 1990లో జల వనరుల ప్రైవేటీకరణ ప్రారంభమైంది. ఇదే సంవత్సరం పార్లే కంపెనీ మనదేశంలో బిస్లరీ పేరుతో వాటర్‌బాటిల్స్‌ను ప్రవేశపెట్టింది. ప్రస్తుతం మనదేశంలో సుమారు 3000 వరకు అనుమతి పొందిన, 12వేల వరకు అనుమతిపొందనివాటర్ బాటిల్ కంపెనీలు ఉన్నాయని అంచనాఉంది. ఇవేకాకపెప్సీ, కోకోకోల వంటి బహుళజాతి కంపెనీలు వివిధ బ్రాండ్ల పేరుతో నీటి వ్యాపారం చేస్తున్నారు. ఇవేకాక బేయిలీ, హిమాలయన్ మినరల్ వాటర్, మాణిక్చంద్ ఆక్సిరిస్ మినరల్ వాటర్, టాటా ప్లస్, రైలు నీర్‌లు భారతదేశంలో అతిపెద్ద వాటర్ కంపెనీలు. 2022 సంవత్సరంలో రూ. 43,663 కోట్ల నీటి వ్యాపారం జరగగా, 2024 నాటికి రూ.50 వేల కోట్లకుపైగా నీటివ్యాపారం జరుగుతుందని అంచనా. ప్రకృతి సహజమైన నీరు సకల ప్రాణులకు ఏ విధంగా లభిస్తుందో, వాటర్ ప్లాంట్ ద్వారా కూడా సహజసిద్ధమైన వాటర్ మాదిరిగా లభించేలా ఆర్వోప్లాంట్లపైన అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలి. వాటర్ ప్లాంట్ ద్వారా తాగు నీటిని అధిక రేట్లకుసరఫరా చేస్తున్నటువంటి వారిపై ఫిర్యాదు చేస్తేతగిన చర్యలు తీసుకున్నప్పుడే శుద్ధమైన నీటిని ప్రజలకు అందించగలుగుతాం. పాలకులు కూడా గ్రామ, పట్టణ ప్రాంతాలలో తాగునీటి సమస్యను అధిగమించడానికి ఉచితంగా మంచినీటిని సరఫరా చేసేందు కు ఉచితంగా సరఫరా చేసే మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలి. నల్లాలద్వారా విడుదల చేసేటటువంటి నీటిని శుద్ధిచేసి ప్రతి ఇంటికి సరఫరా చేయాలి. అధికంగా మొక్కలు పెంచుతూ, పర్యావరణాన్ని కాపాడుకున్నప్పుడు మాత్రమే నీటికాలుష్యం తగ్గి, శుద్ధమైన నీరు ప్రజలకు అందుతుంది. •

# 'సెల్' చెరలో బాల్యం బందీ!

**డాక్టర్ కొల్లు శ్రీనివాస్**

సెల్‌ఫోన్‌ల ఆగమనం ప్రపంచవ్యాప్తంగా కమ్యూనికేషన్ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. ఈ మార్పుకు భారతదేశమేమీ మినహాయింపు కాదు. సెల్‌ఫోన్‌లు అనేకప్రయోజనాలను అందిస్తున్నప్పటికీ, బాల్యంపై వాటి ప్రభావం తల్లిదండ్రులు, విద్యావేత్తలు, విధాన రూపకర్తలలో ఆందోళనకు గురిచేస్తోంది. మొబైల్ ఫోన్‌లకు సంబంధించిన అతిపెద్ద మార్కెట్‌లలో భారతదేశం ముందు వరుసలో ఉంది. దీనికిగల కారణం దేశంలో నానాటికీ పెరుగుతున్న యువజనాభా, వారి అవసరాల కోసం డిజిటల్ టెక్నాలజీని ఎక్కువగా స్వీకరించడం. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రకారం, దేశంలో 2023 నాటికి 1.2 బిలియన్లకు పైగా మొబైల్ వినియోగదారులున్నారు. ఇందులో ముఖ్యంగా యువవినియోగదారులు అధిక సంఖ్యలున్నారు. ఇంటర్నెట్, మొబైల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా 2022 సర్వేలో భారతదేశంలోని ఇంటర్నెట్ వినియోగదారులలో 40శాతం మంది 12నుండి 29సంవత్సరాల మధ్య వయస్సుగలవారని వెల్లడైంది. ఇది పిల్లలు, యుక్తవయసులలో మొబైల్ ఫోన్‌ల అధిక వ్యాప్తిని నొక్కి చెబుతుంది. నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ 2023 సర్వే ప్రకారం పద్దెనిమిది సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నపాఠశాల పిల్లల్లో 42.9 శాతం మంది సోషల్ మీడియా ఖాతాలను కలిగి ఉన్నారు. 79శాతం మంది తమ మొబైల్‌లలో రోజుకు కనీసం రెండు గంటలు గడుపుతున్నారు. అదనంగా ఈ పిల్లల్లో 62.6శాతం మంది తమ తల్లిదండ్రులు మొబైల్ ఫోన్‌లను ఉపయోగిస్తుండగా 30.2 శాతం మంది తమ సొంత ఇంటర్నెట్ ఆధారిత మొబైల్ ఫోన్‌లను ఉపయోగిస్తున్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌చాట్ వంటి ఫ్లాట్‌ఫారమ్‌లలో చాటింగ్ చేయడానికి 52.9శాతం మంది పిల్లలు స్మార్ట్‌ఫోన్ ఫీచర్లను ఉపయోగిస్తున్నారని సర్వే కనుగొంది. సెల్‌ఫోన్ల వినియోగం అనేది ముఖ్యంగా విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ప్రత్యేకించి గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాలలో ఈ మార్పు స్పష్టంగా కనిపిస్తుంది. మొబైల్ ఫోన్‌లలోని వివిధ అప్లికేషన్లు, ఫ్లాట్‌ఫారమ్‌లు విద్యావనరుల అందుబాటును సులభతరం చేశాయి. అలాగే పట్టణ గ్రామీణ విద్య మధ్య అంతరాన్ని చెప్పుకోదగ్గ స్థాయిలో తగ్గించాయి. మరీ ముఖ్యంగా కొవిడ్ సమయంలో దేశంలోని అన్ని పాఠశాలలు, శిక్షణా కేంద్రాలు ఆన్‌లైన్ బోధనకు మారినందుకు ప్రతి ఒక్కరి చేతిలో మొబైల్ ఫోన్ అనేది అనివార్యం అయింది. యునిసెఫ్ 2021లో జరిపిన ఒక అధ్యయనం ప్రకారం భారతదేశంలో 67శాతం మంది పాఠశాల వయస్సు పిల్లలు లాక్‌డౌన్ సమయంలో రిమోట్ లెర్నింగ్ కోసం మొబైల్ పరికరాలను ఉపయోగించారు. ఇక విద్యాపరమైన ప్రయోజనాలు ఉన్నప్పటికీ అధిక సెల్‌ఫోన్ వాడకం పిల్లల్లో అనేక మానసిక, ప్రవర్తనా సంబంధిత సమస్యలను లేవనెత్తింది.



నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరో సైన్సెస్ 2020లో నిర్వహించిన ఒక అధ్యయనంలో ఎనిమిది నుండి 16సంవత్సరాల వయస్సుగల పిల్లల్లో 23 శాతం మంది వ్యసనం, ఆందోళన, నిరాశ లక్షణాలతో ప్రదర్శించినట్లు కనుగొన్నారు. సోషల్ మీడియా గేమింగ్ యాప్‌లకు వ్యసనపరులు కావడం ఈ మానసిక ఆరోగ్య సవాళ్లకు కారణం అవుతుంది. అలాగే ఎక్కువ సమయం సెల్‌ఫోన్‌తో గడపడంవల్ల పిల్లల మానసిక ఆరోగ్యంతోపాటు శారీరక ఆరోగ్యం కూడా ప్రభావితమవుతుంది. కంటి అలసట, సరైన భంగిమ, నిద్ర భంగం వంటి సమస్యలు సర్వసాధారణం అవుతున్నాయి. ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ 2022లో ప్రచురించిన నివేదికప్రకారం రోజూ మూడు గంటల కంటేఎక్కువ సేపు సెల్‌ఫోన్‌లను ఉపయోగించే 30 శాతం మంది పిల్లలు వివిధ కంటి సమస్యలతో బాధపడుతున్నారు. అదనంగా స్క్రీన్‌ల నుండి వెలువడే నీలి కాంతి నిద్ర విధానాలకు అంతరాయం కలిగిస్తుంది. ఇది నిద్రలేమికి దారి తీయడంతోపాటు మొత్తం ఆరోగ్యం, విద్యాపనితీరును ప్రభావితం చేస్తుంది. శారీరక, మానసిక దుష్ప్రభావాలతోపాటు సామాజిక అభివృద్ధినికూడా మొబైల్ ఫోన్స్ ప్రభావితం చేస్తున్నాయని ఇటీవలి అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఇండియన్ జర్నల్ ఆఫ్ పీడియాట్రిక్స్ 2021లో ప్రచురించిన అధ్యయనం ప్రకారం సెల్‌ఫోన్‌లతో ఎక్కువ సమయం గడిపే పిల్లలు ఒంటరితనానికి అలవాటుపడటంతోపాటు అతి తక్కువ సామాజిక నైపుణ్యాలను కలిగిఉండి ముఖాముఖి పరస్పర చర్యలలో పాల్గొనే తత్వాన్ని కోల్పోతున్నారని బహిర్గతం అయింది. సెల్‌ఫోన్ వినియోగాన్ని నియంత్రించడంలో తల్లిదండ్రులు, సమాజం పాత్ర కీలకం. 2022లో నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ చేసిన ఒకసర్వేలో 60శాతం మంది తల్లిదండ్రులు తమ పిల్లల మొబైల్ ఫోన్ వినియోగం గురించి ఆందోళన చెందుతున్నారని పేర్కొనడం జరిగింది. ఇవన్నీ అరికట్టాలంటే పెద్దల పర్యవేక్షణలో పిల్లలు రోజూ రెండు గంటలకు మించి మొబైల్స్ వాడకుండా చూడడంతోపాటు పిల్లలకు ప్లేగ్రౌండ్‌అందుబాటులో ఉండేలా చేయడం ద్వారా వారిని యాంత్రిక జీవనవిధానం నుంచి బయటకు తీసుకురావొచ్చు. ఆటలద్వారా వారిలో మానసికోల్లాసాన్ని కలిగించవచ్చు. చాలామంది పిల్లలకు సైబర్ నేరాల గురించి తెలియక వ్యక్తిగత వివరాలను షేర్ చేస్తుంటారు. వీటిపై వారికి అవగాహన కల్పించాలి. అలాగే సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలను షేర్ చేయకుండా చూడాలి. దాంతోపాటు పిల్లలకు ఇంటర్నెట్ సేఫ్టీ రూల్స్ గురించి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మొబైల్ ఫోన్ విద్యాప్రయోజనాలు, కనెక్టివిటీని అందచేస్తున్నప్పటికీ అధికనష్టాలూ గణనీయంగా ఉన్నాయి. ఈ సవాళ్లను పరిష్కరించడానికి తల్లిదండ్రులు, విద్యావేత్తలు,ఆరోగ్య సంరక్షణ నిపుణులతో కూడిన బహుముఖ విధానం అవసరం. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమతుల్యంగా బాధ్యతాయుతంగా ఉపయోగించడాన్ని ప్రోత్సహించడం ద్వారా పిల్లలు అభివృద్ధిపై ప్రతికూల ప్రభావాలను తగ్గించడంతోపాటు సెల్‌ఫోన్‌ల ప్రయోజనాలు గరిష్టంగా ఉండేలా చూసుకోవచ్చు. భారతదేశం డిజిటల్ యుగంలో ప్రయాణం చేయడానికి ప్రపంచంలోని అభివృద్ధిచెందిన దేశాలతో పోటీ పడుతున్నప్పటికీ యువ జనాభా ఆరోగ్యం,శ్రేయస్సు సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వడంకూడా తప్పనిసరి. •

# ప్రజావాక్కు



## వర్షాకాలంలో సమస్యలు నివారించాలి

వానాకాలం వస్తూనే అనేక రోగాలను తెస్తుంది. దోమలు, ఈగలు చెత్తాచెదారం నుండి పుట్టుకొస్తాయి. అలాగే తాగు నీరు నుండి సంక్రమించే వ్యాధులు అనేకం. ఇటీవల నగరంలో డయేరియా, డెంగీ ప్రబలుతున్నాయి. కావునా మున్సిపల్ అధికారులు తక్షణం వీటిపై చర్యలు తీసుకోవాలి. నిత్యం జంటనగరాల్లో ఫాగింగ్ చేయాలి. ఎప్పటికప్పుడు చెత్తని తరలించాలి. మున్సిపల్ వాటర్ పైప్‌లైన్లు తనిఖీ చేయాలి. తాగేనీరు కలుషితం కాకుండా చూడాలి. నిత్యం మురుగు కాలువలపై మందు చల్లాలి. చెత్త డబ్బాలను ఎప్పటికప్పుడు శుభ్రంచేయాలి. తాగు నీటిని పరీక్షించాలి. శుభ్రత లేని హోటల్స్‌ను తనిఖీ చేయాలి. ప్రజలు కూడా తమ వంతుగా ఇళ్లలో బయటా నిలువ నీరు లేకుండా చూడాలి. చెత్తని రోడ్డుపై కాక చెత్త డబ్బాలలో వేయాలి. మున్సిపల్ వారికి సహకరించాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## దరఖాస్తులకు రసీదు ఇవ్వాలి

పల్లె నుండి పట్నం వరకు ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లో వివిధ సమస్యల నిమిత్తం ప్రజలు ఇచ్చిన దరఖాస్తులకు తప్పనిసరిగా అధికారులు రసీదు ఇవ్వాలి. వీటి వలన ప్రతి దరఖాస్తుకు జవాబుదారీతనం ఉంటుంది. నిర్లక్ష్యం ఉండదు. తగిన సమయంలో దరఖాస్తులకు పరిష్కారం లభిస్తుంది. ప్రతి దరఖాస్తుపరిస్థితిని తెలుసుకోవడానికిగాను ఒక టోల్ ఫ్రీ నెంబర్‌ను రసీదుపై ఇవ్వాలి. సమయం వృధా కాకుండా సమస్యలను వెంటవెంటనే పరిష్కరించాలి. పెండింగ్ దరఖాస్తులను ఒక వారం నెలసమయంలో ప్రతి కార్యాలయంలో ఉన్న సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోని సమస్యలనుపరిష్కరించాలి. పేదప్రజలకున్యాయం చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

## జోలికి వెళ్లొద్దు

జంక్‌ఫుడ్ వినియోగంతో స్థూలకాయం, మధుమేహాల వంటి వాటితోపాటు కేన్సర్లు, కుంగుబాటు, మానసిక అనారోగ్య సమస్యలు కమ్ముకొస్తున్నాయని శాస్త్రీయ ఆధారాలు నిరూపిస్తున్నాయి. కాబట్టి జంక్‌ఫుడ్ జోలికి వెళ్లకుండా ఉండాలి. ముఖ్యంగా పిల్లలు ఎక్కువగా ఈ జంక్ ఫుడ్‌ను ఎక్కువగా తింటుంటారు. కాబట్టి ఈఫుడ్‌ను పిల్లలకు అందుబాటులో లేకుండా చేయాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

## పింఛను పెంచాలి

కేంద్రం ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో దశాబ్దాలుగా పనిచేసి రిటైర్డ్ అయిన ఉద్యోగుల ఎంప్లాయిస్ పెన్షన్ స్కీమ్-1995 కింద గత రెండు దశాబ్దాలుగా ఎదుగుబొదుగు లేని కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే వస్తున్నది. కేంద్రప్రభుత్వానికి అనేక విన్నపాలు చేసినా, ఎంపిలు పార్లమెంటులో ప్రతీ సెషన్‌లోనూ ప్రస్తావించినా, ఏలినవారి కఠిన హృదయం కరుగలేదు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఏ చదువు, ఉద్యోగం చేయనివారికి నెలకు నాలుగువేల రూపాయలు వృద్ధాప్యపింఛను ఇస్తున్నారు. ప్రధాని నరేంద్రమోడీ ఈపిఎస్ 95లో రిటైర్డ్ అయిన వారికి కనీస పింఛను పదివేల రూపాయలకు పెంచాలి.

-ఎన్.రామలక్ష్మి, సికింద్రాబాద్

## అభివృద్ధి పథంలో భారత్

భారత్ ఇప్పుడు సరికొత్త అభివృద్ధి పథంలోనే ప్రయాణం చేస్తుంది. అది వైబ్రెంట్ విలేజ్ ప్రోగ్రామ్ రూపంలో కావొచ్చు లేదా లక్షిత జిల్లాల అభివృద్ధి కార్యక్రమంలో కావొచ్చు, లేక లక్షిత పురపాలిక అభివృద్ధి కార్యక్రమంలో కావొచ్చు. ముఖ్యంగా వైబ్రెంట్ విలేజ్ ప్రోగ్రామ్‌లో సరిహద్దు రాష్ట్రాలైన అరుణాచల్‌ప్రదేశ్, అస్సాం, మేఘాలయా లద్దాక్ లాంటి రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలలో మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా ఉపాధి కల్పన అనే సరికొత్త కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మరి దీనివల్ల అభివృద్ధికి దూరం అయిపోయాం అనే భావన ఆ ప్రాంత ప్రజలలో రాకుండా వారికొక విశ్వాసాన్ని కల్పించడమే దీని ముఖ్య ఉద్దేశ్యం.

-భారత అవినాష్, జనగామ

## ఆటోల భద్రత ప్రశ్నార్థకం

విద్యార్థులను బడికి చేర్చే ఆటోలలో భద్రత ప్రశ్నార్థకంగా మారింది. ఆటో డ్రైవర్ల అత్యాశ తల్లిదండ్రులను ఆందోళనకు గురిచేస్తోంది. పల్లెల నుంచి ఆర్‌టిసి బస్సులు లేకపోవడంతో తల్లిదండ్రులు ఆటోలను ఆశ్రయిస్తున్నారు. రాష్ట్రంలో ప్రధాన పట్టణాల్లో ఉదయం 9 గంటలలోపు సాయంత్రం నాలుగు గంటల తర్వాత నగరవీధుల్లో కిక్కిరిసిన బడి ఆటోలు దర్శనమిస్తున్నాయి. ఒక్కొక్క ఆటోలో కనీసం పదినుంచి పన్నెండు మంది విద్యార్థులరు కుక్కేస్తున్నారు. ఆటో సమాచారాన్ని సంబంధిత పాఠశాలలకు తల్లిదండ్రులే అందించాలి. స్కూల్ యజమాన్యాలు, స్కూళ్లకు ఎక్కువ మంది పిల్లలను తీసుకువచ్చే ఆటోలను అనుమతించకూడదు.

-కె.నారాయణ, నల్గొండ జిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# కేరళలో ఉధృతమవుతున్న 'నిఫా'

## వైరస్‌తో 14యేళ్ల బాలుడి మృతితో సర్కారు అప్రమత్తం

**తిరువనంతపురం, జులై 21:** కొవిడ్‌కంటే ప్రమాదకరమైనదిగా పేర్కొంటున్న నిఫా వైరస్ కేరళలో మరోసారి ప్రభలుతోంది. మలప్పురం జిల్లాలో 14 ఏళ్ల బాలుడు ఈ వైరస్‌సోకి మృతిచెందాడని రాష్ట్ర ఆరోగ్యమంత్రి వీణాజార్జ్ ప్రకటించారు. బాలుడికి నిఫా సోకినట్లు పూణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ ధృవీకరించడంతో అధికారులు మేలుకున్నారు. బాలుడితో కాంటాక్ట్ అయిన 214 మందిని పరిశీలనలో ఉంచారు. వీరిలో 60 మందిని హైరిస్క్ కేటగిరీగా గుర్తించి వారిని ఐసొలేటఖ్ చేసారు. వారినుంచి శాంపిల్స్ సేకరించి పరీక్షిస్తున్నారు. మరోవైపు మలప్పురంలో 24గంటల కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసారు. ఈ వైరస్ ప్రభలిన ప్రదేశానికి మూడు కిలోమీటర్లమేర ఆంక్షలు విధించారు. నిఫా వైరస్ జంతువులనుంచి నేరుగా మనుషులకు సోకుతుందని తేలింది. దీన్ని జునోటిక్‌గా పేర్కొంటారు. తొలిసారి నిఫా వైరస్‌ను 1999లో గుర్తించారు. నిఫా ఆతిథ్య జీవుల జాబితాలో పందులు, ఫ్రూట్ బ్యాట్ అనే గబ్బి



లాలు, కుక్కలు, మేకలు, గొర్రెలు, పిల్లులు గుర్రాలు ఉన్నాయి. ముఖ్యంగా ఫ్రూట్ బ్యాట్స్‌లో ఇవి సహజంగానే ఉంటాయి. వాటిపై ఎటువంటి ప్రభావం చూపించలేవు. ఈ గబ్బిలాలు పండ్లపై వాలితే వాటిని తీసుకోవడం ద్వారా వైరస్ మనుషుల్లోకి ప్రవేశిస్తుంది. రోగినుంచి వెలువడే స్రావాలద్వారా కూడా ఇతరులకు ఈ వైరస్‌సోకుతుంది. రోగులను ఆసుపత్రుల్లో చేరాల్సిన అవసరం ఉంటుంది కొందరిలో లక్షణలు కనిపించకుండా అసింప్టోమేటిక్‌గా ఉంటారు. మరికొందరిలో తీవ్రశ్వాస ఇబ్బందులు మెదడుకు సంబంధించిన సమస్యలు వస్తాయి. తొలుత జ్వరం తలనొప్పి కండరాల నొప్పులు వాంతులు గొంతు బొంగురుపోవడం వంటి లక్షణాలుంటాయని వైద్యులు చెపుతున్నారు. రోగి పరధ్యానంగా ఉండటం,మత్తుగా ఉండటం వంటి లక్షణాలుంటాయి.మెదడు దెబ్బతినడం వణికిపోవడం, నిమోనియా, శ్వాసతీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తుతాయి. ఇలా రోగి24 గంటల నుంచి 48గంటల్లో కోమాలోకి చేరుకుంటాడు.

కాగా నిఫా వైరస్‌కు కచ్చితమైన వైద్యం అంటూ ఏదీలేదు. ఇప్పటివరకూ అనుమతిపొందిన ఏ మందు కూడా అందుబాటులోకి రాలేదు. రోగిని ఐసొలేషన్‌లో ఉంచి తగినంత నీరు అందిస్తారు. దీనితోపాటు రోగి లక్షణాలకు మాత్రమే చికిత్స ఇస్తారు. మోనోక్లోనల్ యాంటి బాడీస్ చికిత్స విధానంపైనే ఎక్కువ జరుగుతోంది. నిఫా వైరస్ నియంత్రణకు పలు యాంటీవైరల్‌డ్రగ్స్‌ను సిఇపిఐ ప్రయోగాత్మకంగా పరీక్షించింది కానీ అవి జంతువుల్లో మాత్రమే మంచి ఫలితాలను చూపించాయి. నిఫాను గుర్తించేందుకు ఆర్టీపీసీఆర్ పరీక్షలు నిర్వహిస్తారు. దీనితోపాటు పాలిమరైజ్ చైన్ రీయాక్షన్ పరీక్షలో కూడా కచ్చితమైన సమాచారం వస్తుంది. ఈ పరీక్షలో అత్యంత సున్నితమైన మార్పులు గుర్తించే అవకాశం ఉంది. పీసీఆర్‌పరీక్షకు ప్రాధాన్య మిస్తారు. నిఫా కట్టడికి కరోనా తరహాలోనే కాంకటాక్ట్‌ట్రేసింగ్; క్వారంటైన్, ఐసొలేషన్ వంటి చికిత్సలు అందుబాటులోకి వచ్చాయి. 2018లో కేరళ ప్రభుత్వం సమర్థవంతంగా నిఫా వైరస్‌ను అరికట్టిన తీరునుప్రపంచ ఆరోగ్యసంస్థ కూడా అబినందించింది. అత్యంత సత్వరమే స్పందిం చడం వంటిచర్యలతో వైరస్ వ్యాప్తిని అడ్డుకో గలిగింది. ప్రపంచ ఆరోగ్యసంస్థ సూచనల ప్రకా రం ఫ్రూట్ బ్యాట్స్, పందులకు దూరంగా ఉం డాలి. నిఫా వ్యాప్తి ఉన్న ప్రాంతాల్లో ఆహారం పరంగా జాగ్రత్తలు అవసరం. వేడిగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలి. ఎప్పటికప్పుడు చేతులు శుభ్రంచేసుకోవడం, వైరస్ వ్యాప్తిని కట్టడిచేసేలా మాస్కులు ధరించడం శానిటైజర్లు వినియోగిం చడం వంటి వ్యక్తిగత భద్రతా చర్యలు అత్యవసరమని వైద్య ఆరోగ్యశాఖ హెచ్చరికలు జారీ చేసింది.

# రిజర్వేషన్ల కోటా తగ్గించండి: హసీనా సర్కారుకు సుప్రీం ఆదేశం



**ఢాకా, జులై 21:** బంగ్లాదేశ్‌లో వివాదాస్పదంగా మారిన ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోటా తగ్గించాలని ఆ దేశ సుప్రీంకోర్టు ఆదేశించింది దీనితో గత కొన్ని రోజులుగా ఆందోళనచేస్తున్న విద్యార్థులకు ఉపశమనం లభించింది. వారం రోజులుగా జరుగుతున్న నిరసనలు హింసాత్మకంగా మారాయి. సుమారు 100 మందికిపైగా నిరసనకారులు మృతిచెందారు. ఉద్యోగాలు లేక అసహనంతో ఉన్న విద్యార్థులు ప్రభుత్వంతెచ్చిన రిజర్వేషన్ వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించారు. 1971లో దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడినవారి కుటుంబసభ్యులకు 30శాతం కోటా కల్పిస్తూ ప్రభుత్వ రిజర్వేషన్లను ప్రవేశపెట్టింది. దీన్ని రద్దుచేయాలని డిమాండ్‌చేస్తూ విద్యార్థులు తీవ్ర నిరసన కార్యక్రమాలుచేపట్టారు. 2018లోనే ఈ విధానం అమలుచేయాలని ప్రభుత్వం భావించింది. విద్యార్థులు నిరసన తెలియజేయడంతో వెనక్కితగ్గింది. జూన్‌లో బంగ్లా హైకోర్టులో కోటాను పునరుద్ధరిస్తూ తీర్పు వెలువడటంతో మళ్లీ ఆందోళనలు మిన్నంటాయి. దీనిపై అత్యవసరంగా విచారణచేపట్టిన సుప్రీంకోర్టు స్వాతంత్ర్యసమరయోధుల కోటాను ఐదుశాతానికి తగ్గించాలని ఆదేశించింది. 93శాతం నియామకాలు ప్రతిభ ఆధారంగానే చేపట్టాలని వెల్లడించింది. మిగిలిన రెండుశాతం మైనార్టీలు, ట్రాన్స్‌జెండర్లు, దివ్యాంగులకు కేటాయించాలని స్పష్టం చేసింది. జనవరిలో జరిగిన ఎన్నికల్లో ప్రధాని షేక్ హసీనా ప్రభుత్వం నాలుగోసారి అధికారంలోకి వచ్చింది. ఆమెకు తాజా ఆందోళనలు తీవ్రసవాల్ విసిరాయి. యూనివర్సిటీలు మూతపడ్డాయి. ఇంటర్నెట్ సేవలను నిలిపి వేసారు. ప్రజలు బయటకు రావొద్దని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసే పరిస్థితి ఏర్పడింది. మం గళవారం ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. ఢాకా వర్సిటీలో పోలీసులు విద్యార్థులకు మధ్య ఘర్షణలతో ఇవి ప్రారంభం అయ్యాయి. వీటిని అదుపుచేసేందుకు టియర్ గ్యాస్ రబ్బర్ బుల్లెట్లు కూడా ప్రయోగించడంతో అల్లర్లు మరింత తీవ్రమయ్యాయి. దీనితో ఆందోళనకారులు పోలీసులపైకి రాళ్లు రువ్వారు. సైన్యం రంగంలోకి దిగింది. దేశవ్యాప్తంగా కర్ఫ్యూ విధించారు. కనిపిస్తే కాల్చివేత ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ క్రమంలో అనేకమంది మృతిచెందారు. మరణాలపై అక్కడి ప్రభుత్వం ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. స్థానికగా వెలువడుతున్న వార్తలను బట్టిచూస్తే 103మందికిపైగా మరణించినట్లు తెలుస్తోంది. రిజర్వేషన్ వ్యవస్థ వివక్షా పూరితంగా ఉందని ఆందోళన కారులు ఆరోపించారు. స్వాతంత్ర్య పోరాటంలో కీలకపాత్రపోషించిన ఆవామీ లీగ్‌పార్టీకి చెందిన హసీనా మద్దతుదారులకు అనుకూలంగా ఉందని నిరసన వ్యక్తంచేసారు. దానిస్థానంలో ప్రతిభ ఆధారిత నియామకాల వ్యవస్థనుప్రవేశపెట్టాలని డిమాండ్‌చేసారు. హసీనా మాత్రం రిజర్వేషన్ వ్యవస్థను సమర్థించారు. దేశం కోసం పోరాడిన వారికి గౌరవం దక్కాల్సిన అవసరం ఉందని అన్నారు.

తాజాగా జరుగుతున్న ఆందోళనల్లో ప్రతిపక్ష బంగ్లాదేశ్ నేషనలిస్టుపార్టీ మద్దతుదారులు సైతం పాల్గొన్నారు. వీరివల్లే హిం సాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయని అధికార పక్షం ఆరోపించింది.

# ప్రధాని మాట్లాడేటప్పుడు అడ్డుపడకండి..

### విపక్షాలకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ విజ్ఞప్తి

### అఖిలపక్ష భేటీలో ప్రత్యేకహోదా డిమాండ్ చేసిన బీహార్, ఒడిశా, ఎపి

**న్యూఢిల్లీ,జులై 21:** పార్లమెంటు ఉభయ సభల్లో సభ్యులు మాట్లాడేటపుడు ఇతర సభ్యులు అడ్డుపడవద్దనికేంద్రరక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ కోరారు. బడ్జెట్ సమావేశాల ప్రారంభానికి ముందు ఆదివారం ఏర్పాటుచేసిన అఖిలపక్ష సమావేశంలో ఆయన ఈ అభ్యర్థన చేసారు. రాష్ట్రపతిప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి సమాధానం చెప్పేందుకు ప్రధాని మాట్లాడుతుండగా ఉభయసభల్లో సభ్యులు అడ్డుతగలడాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ రాజ్‌నాథ్ ఈ విజ్ఞప్తి చేసారు. ఇదెంత మాత్రం పార్లమెంటరీ



సాంప్రదాయం కాదని అన్నారు. అఖిలపక్ష సమావేశం అనంతరం పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు ఈ సమాచారం మీడియాకు వెల్లడించారు. సభ్యులంతా ప్రజాస్వామ్య పరిపుష్టతకు కృషిచేయాలని, సభా కార్యక్రమాల్లో జోక్యంచేసుకోవడం కానీ, అంతరాయం కలిగించడం కానీ చేయరాదని అఖిలపక్ష సమావేశంలో రాజ్‌నాథ్ విజ్ఞప్తిచేసినట్లురిజిజు తెలిపారు. వర్షాకాల సమావేశాలు సజావుగా సాగేందుకు మంచి సూచనలుచేసిన అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సభలను సజావుగా నడిపేబాధ్యత ఇటుప్రభుత్వంతోపాటు అటు విపక్షాలు కూడా ఉంటుందన్నారు. కాగా బీహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ప్రత్యేక హోదా ఇవ్వాలని అఖిలపక్ష సమావేశంలో జెడియు వైఎస్‌ఆర్సీపీ కోరినట్లు కాంగ్రెస్‌నేత జైరామ్ రమేష్ మీడియాకు చెప్పారు. ఒడిశాకు ప్రత్యేక హోదా ఇవ్వాలనికూడా కోరామని బిజెడినేత సస్మిత పాత్ర తెలిపారు. ఈనెల 22నుంచి ఆగస్టు 12వరకూ పార్లమెంటువర్షాకాలబడ్జెట్ సమావేశాలు జరగనుండగా 23వ తేదీ సోమవారం 2024-25 సంవత్సరానికి పూర్తిస్థాయి కేంద్ర బడ్జెట్‌ను ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. కాగా సభాధ్యక్షుడి ఆదేశాలను ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఎక్కడా విమర్శించ కూడదని ఎంపిలకు స్పష్టం చేసారు.సభలో వందేమాతరం, జైహింద్ సహా నినాదాలేమీ చేయకూడదని తేల్చి చెప్పారు. సభలో ప్లకార్డులు, తదితరాలు ప్రదర్శించడమూ పద్ధతి కాదని పార్లమెంటరీ ఆచార సాంప్రదాయాలపై సభ్యులు దృష్టిపెట్టేలా రాజ్యసభ సభ్యులకోసం హేండ్ బుక్‌ను రాజ్యసభ సెక్రటేరియట్ తీసుకువచ్చింది. ఇదిలా ఉంటే నీట్‌ప్రశ్నాపత్రం లీకేజి, రైల్వే భద్రత తదితర అంశాలపై ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు ప్రతిపక్షాలు సిద్ధం అయితే ఈ సమావేశాల్లోనే 90 ఏళ్లనాటి పౌరవిమానయానచట్టం స్థానంలో కొత్తచట్టాన్ని తీసుకురావడంతోపాటు ఆరు బిల్లులను ప్రవేశపెట్టాలని కేంద్రం నిర్ణయించింది. ప్రస్తుత కేంద్రపాలనలో ఉన్న జమ్ముకాశ్మీర్ బడ్జెట్‌కు పార్లమెంటు ఆమోదం తెలపాల్సి ఉంది.

# 42 మంది మహిళలను హత్యచేసిన సీరియల్ కిల్లర్

## మృతదేహాలను ముక్కలు చేసి..సంచుల్లో కుక్కి, పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న డంప్‌యార్డ్‌లో పడేసిన సైకో

**నైరోబి, జులై 21:** కెన్యా రాజధాని నైరోబిలో 42 మంది మహిళలను చంపి వారి శవాలను ముక్కలు చేసిసంచుల్లో కుక్కి పోలీస్ స్టేషన్‌కు సమీపంలోనే ఉన్న చెత్తయార్డులో పడేసిన సీరియల్ కిల్లర్‌ను నైరోబి పోలీసులు అరెస్టు చేసారు. అంతేకాకుండా ఆతడి ఇంటిని సోదా చేస్తే సెల్లోటేపు, నైలాన్ సంచులు, పారిశ్రామికరంగంలో ధరించే రబ్బర్ చేతి తొడుగులు, ఒక పెద్ద కత్తి, తుపాకీ వంటివి లభించాయని తెలిపారు. ఆతని భార్యతో సహా మొత్తం 42 మంది మహిలలను హత్యచేయడంతోపాటు వారిని ముక్కలు చేసి సంచుల్లో కుక్కి వివిధ ప్రాంతాల్లో పడేసినట్లు పోలీసులు గుర్తించారు. కొల్లిన్స్ జుమైసీ ఖలూషా అనే 33 ఏళ్ల ఈ వింత మానసికరోగి ప్రవర్తనపై పోలీసులు సైతం విస్తుపోతున్నారు. ఖలూషా ప్రమాదకర వైఖరి లింగవివక్షకు నిదర్శనంగా ఉందని, కేవలం మహిళలపైనే దేశంలోజరుగుతున్న హింసను స్పష్టం చేస్తోందన్నారు. ఒక మూతపడిన క్వారినుంచి గుర్తించలేనంతగా మారిన తొమ్మిది మంది మహిళల మృతదేహాలు లభించడంతో పోలీసులు దృష్టిపెట్టారు. నైరోబిలోని ముకురు మురికివాడ



ప్రాంతంలోని డంపింగ్ యార్డునుంచి వీటిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు ఈ సమీపంలోనే ఒక గదిలో ఉన్నాడని, మహిళలను ప్రలోభపెట్టి, వారిని హత్యచేసి వారి మృతదేహాలను సైతం మాయం చేయడం హాబీగా పెట్టుకున్నట్లు తేలింది. 2022నుంచి ఈ సీరియల్ కిల్లర్ యధేచ్ఛగా వీటికి పాల్పడు తున్నట్లు పోలీసులు గుర్తించారు. డిటెక్టివ్‌లు అనేక మొబైల్ ఫోన్లు, గుర్తింపు కార్డులు, నైలాన్ సంచులు స్వాధీనం చేసుకున్నారు. ముఖురు క్వాన్జెంగా ప్రాంతంలోని ఒక పోలీస్ పోస్ట్‌కు 100 మీటర్ల దూరంలో ఈ మృతదేహాలు లభిం చాయి. కాగాపోలీస్ వైఫల్యంపై పోలీస్ పోస్టుకు చెందిన అధికారులను బదలీచేసినట్లు తాత్కాలిక పోలీస్ చీఫ్ డగ్లస్ కాంజా ప్రకటించారు. రెండేళ్లుగా ఎలాంటి అనుమానాలు రానీయకుండా జాగ్రత్తపడినా మృతదేహాలు లభించిన మూడురోజుల్లోనే కొల్లిన్స్‌ను అరెస్టుచేసారు. అతడిని ఒక బార్‌లో పట్టుకున్నట్లు వెల్లడించారు. పదిఫోన్లు, ల్యాప్‌టాప్, గుర్తింపుకార్డులు, మహిళల దుస్తులు మీడియాకు చూపించారు. బాధితుల్లో ఒకరి మొబైల్‌ను జియో లొకేటింగ్ చేయడంద్వారా కాలిన్స్ ఆచూకీని గుర్తించామని పోలీసులు తెలిపారు. తొమ్మిదిమృతదేహాలు లభించడంతో జనవరిలో 20 ఏళ్ల వేనీ దారుణ హత్య మళ్లీ బయటకు వచ్చింది. నైరోబిలోని ఒక అద్దె ఇంట్లో రీటా మృతదేహాన్ని గుర్తించారు. ఈ కేసు ఇంకా పరిష్కారం కాలేదు. కెన్యాలో 2016-23 మధ్య 500 మందికిపైగా మహిళల హత్యలు నమోదయ్యాయని అమ్నెస్టీ ఇంటర్నేషనల్ తెలిపింది.

# ఉగ్రవాదులను భారత్‌లోకి చేరవేస్తున్న పాక్ సైన్యం!



**శ్రీనగర్,జులై 21:** సరిహద్దుల్లో భారత్‌లోకి ముష్కరులను పాకిస్థాన్ సైన్యం దగ్గరుండి మరీ పంపిస్తున్నట్లు ఇంటెలిజెన్స్ అధికారులు సమాచారం సేకరించారు. అంతేకాకుండా జమ్ములోనే శిక్షణపొందిన పాక్‌మాజీ సైనికులు కూడా ఈ ముష్కర మూకల కార్యకలాపాల్లో తోడ్పాటు నిస్తున్నట్లు గుర్తించారు.

పాక్ ఆక్రమిత కశ్మీర్‌నుంచి కొందరు ఉగ్రవాదులను పాకిస్తాన్ సైనికులు దగ్గరుండి మరీ భారత్‌లోకి పంపి స్తున్నారు. సరిహద్దుల్లో ఎక్కడినుంచి చొరబడితే భారత సైన్యం కంటబడకుండా తప్పించుకోవచ్చో కూడా పాక్‌సైనికులు ఉగ్రవాదులకు దిశానిర్దేశనం చేస్తున్నారు. పీవోకేలోని కోట్లీ ప్రాంతంలో కొన్ని చోట్ల పఠాన్ దుస్తుల్లో ఉన్న ఉగ్రవాదులను పాక్ సైనికులు సరిహద్దుల గుండా భారత్‌లోకి పంపిస్తున్న ఫోటోలు వెలుగులోకి వచ్చాయి. పాక్‌లోని వివిధప్రాంతాలనుంచి ఉగ్రవాదులను సరిహద్దుల వరకూ తీసుకువస్తున్న సైన్యం వారికి తమ బంకర్లలోనే ఆశ్రయం కల్పించి పరిస్థితులు అనుకూలంగా ఉన్నడు వారిని భారత్‌లోకి పంపిస్తోంది. ఆ ఫోటోలలో ఆయుధాలతో ఉన్న ఉగ్రవాదులతోపాటు పాక్ సైన్యానికి చెందిన ఎస్ఎస్‌జీ కమాండోలు కూడా కనిపిస్తున్నారు. పాక్ సైనికులు చేస్తున్న కుట్రలను భారత సైన్యం నిర్ధారించింది. పాకిస్థానీ రేంజర్ల రక్షణలో సరిహద్దుల్లోంచి పాక్ ఉగ్రవాదులు భారత్‌లో చొరబడుతున్నారని భారత్ సైన్యంలోని ఓ ఉన్నత స్థాయి వ్యక్తి వెల్లడించారు. ఈ విధంగా భారత్‌లోకి చొరబడిన ఉగ్రవాదుల సంఖ్య 50నుంచి 55వరకూ ఉండవచ్చన్నారు.



# భారత సంతతి వ్యక్తిపై కాల్పులు, మృతి

**వాషింగ్టన్, జులై 21:** అగ్రరాజ్యం అమెరికాలో ఇటీవల భారతీయులు భారత సంతతి వ్యక్తులు వరుసగా దాడులకు గురవడం, ప్రాణాలు కోల్పోవడం వంటి ఘటనలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. తాజాగా భారతసంతతి వ్యక్తిపై ఓ వ్యక్తి కాల్పులుజరిపాడు. కారుప్రమాదంపై ఇద్దరిమధ్య జరిగిన వివాదమే ఇందుకు కారణమని తెలుస్తోంది. ఇండియానాలో జరిగిన ఈ ఘటన ఆలశ్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానిక మీడియా కథనాలప్రకారం గావిన్ దసౌర్(29) ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాకు చెందిన వ్యక్తి కొన్నేళ్లక్రితం అమెరికాలో స్థిరపడ్డారు. మెక్సికోకు చెందిన ఒక యువతితో ఇటీవలే వివాహమయింది. ఈ క్రమంలోనే భార్యతో సరదాగా బయటకు వెళుతుండగా కారుప్రమాదం జరిగింది. వెంటనే దసౌర్ తనవద్ద ఉన్న తుపాకీ తీసుకుని కారు నుంచి కిందకు దిగాడు. వెనక వాహనంలో ఉన్న డ్రైవర్‌తోవాగ్వాదానికి దిగాడు. ఆగ్రహానికి గురైన ఆడ్రైవర్ తన దగ్గర ఉన్న తుపాకీతో దసౌర్ మెడపై కాల్పులుజరిపాడు. రక్తపు మడుగులో పడి ఉన్న దసౌర్‌ను ఆతడి భార్య ఆసుపత్రికి తరలించింది. చికిత్సపొందుతూ ఆతడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఆత్మరక్షణకోసమే కాల్పులు జరిపానని నిందితుడు అంగీకరించినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన విడియోసోషల్ మీడియాలో వైరల్‌కావడంతో ఈఘటన వెలుగులోకి వచ్చింది.

# ప్రథమ మహిళపై దర్యాప్తు షురూ

## పాస్టర్‌నుంచి డియోరి బ్యాగ్ స్వీకరణపై వివాదం

**సియోల్, జులై 21:**దక్షిణ కొరియా ప్రథమ మహిళ కిమ్ కియోన్ ఒక పాస్టర్‌నుంచి ఖరీదైన బ్యాగ్‌ను కానుకగా తీసుకున్న అంశం వివాదాస్పదం కావడంతో విచారణ ప్రారంబించారు. ఆమెను దర్యాప్తు సంస్థలు ప్రశ్నించినట్లు ప్రాసిక్యూషన్ అధికారులు ఆదివారం తెలిపారు. స్టాక్ కుంభకోణంలో కూడా అధికారులు ఆమెను ప్రశ్నించారు. సియోల్ సెంట్రల్ డిస్ట్రిక్ట్ ప్రాసిక్యూటర్ కార్యాలయంలో ఆమె హాజరైనట్లు తెలిపారు. కిమ్ స్వీకరించిన బ్యాగ్ విలువ 2200 డాలర్లు కొరియా చట్టాలప్రకారం దేశ ప్రథమ మహిళలు 750 డాలర్లకంటే అధిక విలువైన బహుమతులను స్వీకరించడం చట్ట విరుద్ధం. ఇప్పటికే దేశాధ్యక్షుడు యూన్‌సుక్ యోల్ తీవ్ర ప్రజావ్యతిరేకత ఎదుర్కొంటున్న సమయంలో ఈ ఆరోపణలు వెలుగులోకి రావడం ఇబ్బందికరంగా మారింది. కిమ్ కియోన్‌కు ఒక పాస్టర్ డియోర్ బ్యాగ్ ఇస్తున్నట్లు గత ఏడాది విడి



యోలు వచ్చాయి. పాస్టర్ రహస్య కెమేరాలో వీటిని చిత్రీకరించారు. బ్యాగ్ ఖరీదు 2250 అమెరికన్ డాలర్లు అని తెలుస్తోంది. ఆపుటేజిలో ఆమె బ్యాగ్‌ను స్వీకరిస్తున్నట్లు స్పష్టంగా లేకపోయినా ఆగిఫ్ట్‌గురించి అధ్యక్ష కార్యాలయం ధృవీకరించింది. అలాగే దానిని ప్రభుత్వ ఆస్తి కింద భద్రపరిచినట్లు అప్పట్లో తెలిపింది.

## యుపి దారిలోనే మధ్యప్రదేశ్

# నేమ్ పేట్లు విధిగా ప్రదర్శించాలని ఆదేశాలు



**భోపాల్, జులై 21:** కన్వర్ యాత్ర నేపథ్యంలో ఆ మార్గంలో ఉన్న దుకాణదారులు నేమ్‌ప్లేట్లు పెట్టుకోవాలని ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ ప్రభుత్వాలు ఇచ్చిన ఆదేశాలు రాజకీయ వివాదాన్ని రేపుతున్నాయి. ఇపుడు అదే దారిలో మధ్యప్రదేశ్ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. తాజాగా ఉజ్జయినిలోని హోటళ్లు తోపుడు బండ్లపై విక్రయాలు చేసేవారు వాటిపై తమ పేర్లను తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించింది. క్యూఆర్ కోడ్, ఫోన్‌నెంబరు కూడా జతచేయాలని ఆదేశించింది. ఈ ఆదేశాలు ఉల్లంఘించిన వారికి రూ.2000నుంచి రూ.5000వేలవరకూ జరిమానా విధిస్తామని, వారి స్టాల్స్ తొలగిస్తామని హెచ్చరించింది. యాత్రీకుల భద్రత దృష్ట్యా ఈనిర్ణయం తీసుకున్నామని ముస్లింలు తమ లక్ష్యం కాదని ఉజ్జయిని మేయర్ ముఖేష్ తత్వాల్ తెలిపారు. ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. నేమ్‌ప్లేట్‌లు ఒకే పరిమాణం రంగులో ఉండాలని మొదట చెప్పినందుకు అమలులో జాప్యం జరిగింది. ప్రస్తుతం ఈ నిబం ధనలు సడలించాం. దుకాణాల యజమానులు వారిపేర్లు ఫోన్‌నెంబర్లుప్రదర్శిస్తే సరిపోతుంది. ఎందుకంటే ఉజ్జయిని హిందువులకు పవిత్రమైన నగరం దుకాణాల యజమానులు వివరాలు తెలుసుకునే హక్కు భక్తులకు ఉంటుందని ఆయన అన్నారు. ఈ నిబంధనలను ఇప్పటికే ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తుండగా ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర సింగ్ ధామి తాము కూడా ఇదే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. విపక్షాలు దీనిని తీవ్రస్థాయిలో అభ్యంతరం వ్యక్తంచేస్తున్నాయి. భారతీయ సంస్కృతిపై ఇదొక దాడి అని కాంగ్రెస్ పార్టీ ధ్వజమెత్తింది. కాగా కన్వర్ యాత్ర జులై 22 నుంచి ప్రారంభం కానుంది. ఈ యాత్రలో ఏటా శ్రావణ మాసంలో పక్షంరోజులపాటు శివభక్తులు గంగా నదీజలాలను సేకరిస్తుంటారు.

# జిందాల్ సిఇఒపై కోల్‌కతా పోలీసులు కేసు

**కోల్‌కత్తా, జులై 21:** లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్న స్టీల్ కంపెనీ సిఇఒ దినేశ్‌కుమార్ సరోగిపై కోల్‌కత్తా పోలీసులు ఆదివారం కేసు నమోదుచేసారు. ఇటీవల దినేశ్‌కుమార్ తనతో అసభ్యంగా ప్రవర్తించాడని కోల్‌కత్తాకు చెందిన ఓ మహిళ ఎక్స్‌వేదికగా ఆరోపించారు. నేను కోల్‌కత్తానుంచి అబూదాబికి విమానంలో ప్రయాణించే సమయంలో దినేశ్‌కుమార్ సరోగి అనే వ్యక్తి నాపక్క సీట్లో కూర్చున్నారు. తాను జిందాల్ స్టీల్ సిఇఒనని పరిచయం చేసుకుని మాటలు కలిపారు. అనంతరం ఆయన ఫోన్‌లోని పోర్న్ విడియోలు నాకు చూపిస్తూ అసభ్యంగా తాకారు. దీనితో ఒక్కసారిగా షాక్ అయ్యాను. భయంతో అక్కడినుంచి వాష్ రూమ్‌కి పారిపోయి ఎయిర్‌స్టాఫ్‌కి ఫిర్యాదు చేసాను. దాంతో వారు నన్ను తమ సీటింగ్ ఏరియాలో కూర్చోబెట్టారు. నేను కనిపించకపోయేసరికి నాగురించి తెలుసుకోవడానికి దినేశ్ ఎయిర్‌లైన్స్ సిబ్బందికి పలుమార్లు ఫోన్ చేసారని తెలిపారు.ఈ కేసులో నిందితుడిపై ఇప్పటికే అబూదాబి పోలీసులు



కేసు నమోదు చేసారు. మహిళ తల్లితండ్రులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కోల్‌కత్తాలోని బిధాన్ నగర్ సిటీపోలీసులు ఆదివారం దినేశ్ కుమార్‌పై కేసుపెట్టారు. ఘటన అనంతరం బాధిత మహిళ అతడిపై చర్యతీసుకోవాలని జిందాల్ స్టీల్ అండ్ పవర్ బిజెపి ఎంపి నవీన్ జిందాల్‌ను కోరారు. వెంటనే స్పందించిన ఆయన తాము ఇటువంటి వాటిని క్షమించమన్నారు. ఈ విషయంపై దర్యాప్తుచేయాలని తమ బృందాన్ని కోరామని నివేదికల ఆధారంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# నడకమార్గంలో విరిగిపడిన కొండచరియలు



### కేదార్‌నాథ్‌లో ఘోరప్రమాదం

**డెహ్రాడూన్, జులై 21:** ఉత్తరాఖండ్‌లోని గౌరీకుండ్ కేదార్‌నాథ్ భక్తుల నడక మార్గంలో ఆదివారం ఉదయం పెనుప్రమాదం చోటుచేసుకుంది. చిర్బాస సమీపంలో కొండపై నుంచి అకస్మాత్తుగా భారీ మొత్తంలో చరియలు, బండరాళ్లు పడిపోయాయి. దీనితో అదే సమయంలో యాత్రకు వెళుతున్నవారిలో ముగ్గురుభక్తులు మరణించగా మరో ఎనిమిది మంది గాయపడ్డారు. ఈ ఘటనపై ఉదయం 7.30 గంటల సమయంలో సమాచారం అందిందని జిల్లా విపత్తునిర్వహణ అధికారి నందన్‌సింగ్ రాజ్వార్ తెలిపారు. ఈ సమాచారం అందినవెంటనే భద్రతా సిబ్బంది ఎన్డీఆర్‌ఎఫ్, డిడిఆర్‌ఎఫ్, వైఎంఎఫ్, పరిపాలన బృందాలు ఘటనాస్థలానికిచేరుకున్నాయి. సహాయక చర్యలుచేపడుతున్నట్లు వెంబడించారు. శిథిలాలనుంచి ముగ్గురుని రెస్క్యూటీమ్ బయటికు తీసింది అయితే వారు మృతిచెందినట్లు చెప్పారు. తీవ్రంగా గాయపడిన ఒక వ్యక్తిని రక్షించారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. గత ఏడాది ఆగస్టునెలలో కూడా గౌరీకుండ్‌లో పెద్దప్రమాదం జరిగింది. కొండ కూలిపోవడంతో మూడుదుకాణాలు నేలమట్టం అయ్యాయి. ఈప్రమాదంలో పలువురు మృతిచెందారు. చాలామంది అదృశ్యమయ్యారు. మందాకిని నదిలో సుమారు డజనుమంది మృతదేహాలను వెలికితీసారు. మరో రెండురోజుల పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరికలుజారీచేసింది. ఈ క్రమంలో నైనిటాల్, ఉధమ్‌సింగ్‌నగర్, చంపావత్, పౌరీలలో వర్షం పడుతుందని రెడ్ అలర్ట్ జారీచేయగా ఉత్తరాఖండ్‌లోని మిగిలిన ప్రాంతాల్లో ఆరెంజ్ అలర్ట్‌ప్రకటించారు. భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున కొండలపై నుంచి మరిన్ని రాళ్లు పడే అవకాశం ఉంది. దీనితోపాటు నదులు వాగులు వంకలు పొంగి పొర్లనున్నాయి. ఈ క్రమంలో పలు ప్రాంతాల్లో ప్రయాణించే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## పంట రుణాల మాఫీలో బ్యాంకర్లపై విచారణ

### వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** వ్యవసాయ పంట రుణాల మాఫీ విషయంలో కొన్ని బ్యాంకుల వ్యవహారంపై విచారణ జరిపిస్తామని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు వెల్లడించారు. పంట రుణాల మాఫీకి సంబంధించి బ్యాంకుల వారీగా క్షేత్రస్థాయిలో సమాచారాన్ని తెప్పిస్తున్నామన్నారు. ఈ మేరకు ఒక ప్రకటనలో రుణ మాఫీ విషయంలో ఒక సొసైటీ పరిధిలో ఒకే రోజు 500 మందికి రుణాలు ఇచ్చినట్లు సమాచారం వచ్చిందన్నారు. ఇదే తరహాలో 7 బ్యాంకుల నుండి సమాచారం అందిందని తెలిపారు. ఒకే రోజు ఇంత పెద్ద సంఖ్యలో పంటల రుణాల మాఫీ మంజూరు ఈ వ్యవహారంపై పూర్తి స్థాయిలో విచారణ చేస్తామని స్పష్టం చేశారు. అందుకు సంబంధించిన కారణాల సమాచారం అందిన తర్వాత వాటిని నిర్ధారించుకుంటామని చెప్పారు. తప్పుడు సమాచారం ఇచ్చినట్లు తేలితే వాటిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. పంట రుణాలకు సంబంధించి తప్పుడు సమాచారమిచ్చే బ్యాంకులపై కఠినచర్యలు తీసుకుటామని తేల్చి చెప్పారు.

## వర్షాలతో సింగరేణిలో నిలిచిన బొగ్గు ఉత్పత్తి

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సింగరేణి వ్యాప్తంగా బొగ్గు ఉత్పత్తికి తీవ్ర ఆటంకం ఏర్పడింది. ఉపరితల గనుల్లోకి వరద నీరు, బురద వచ్చి చేరడంతో బొగ్గు తీత నిలిచిపోయింది. ఉపరితల గనులోలన భారీ యంత్రాలు సైతం నడిచే పరిస్థితి లేక 80 శాతం బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. భూపాల్లి జిల్లా ఉపరిత బొగ్గు గనుల్లోకి భారీగా వరద నీరు చేసింది. ఓపెన్ కాస్ట్ రోడ్లన్నీ బురద మయంగా మారాయి. 6 వేల టన్నుల బొగ్గు వెలికితీత పనులు నిలిచిపోగా, దాదాపు కోటి రూపాయలక పైగా సింగరేణి నష్టపోయింది. పెద్దపెద్ద మోటార్ల సాయంతో నీరును ఎప్పటికప్పుడు తోడేస్తున్నారు. ఇక పెద్దపల్లి జిల్లా రామగుండం ఉపరిత గనుల పరిధిలోనూ 80 వేల టన్నులకు పైగా బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. బురద రోడ్లలో భారీ యంత్రాలు సైతం కదలలేని పరిస్థితి నెలకొంది. అలాగే మంచిర్యాల జిల్లాలో వరద నీటి చేరికతో ఉపరితల గనుల్లో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. మూడో రోజులుగా వర్షాలతో ఉపరితల గనుల్లో బొగ్గు తీత నిలిచిపోయింది. శ్రీరంపూర్, ఇందారం, రామకృష్ణాపూర్ గనుల్లోకి వర్షపు నీరు చేరింది. మందమర్రి ఉపరితల గనుల్లో నీటి చేరికతో యంత్రాలు ఎక్కడివక్కడే నిలిచిపోయాయి. ఇల్లందు, కోయగూడం ఉపరితల గనుల్లోకి వరద నీరు వచ్చిచేరింది. దాదాపు 10 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 35 వేల క్యూబిక్ మీటర్ల మట్టి వెలికితీత పనులకు అంతరాయం కలిగింది.

## మహిళా సంక్షేమ శాఖ సిడిపిఒ పరీక్ష రద్దుపై ఆందోళన

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** అంగన్వాడీలకు సంబంధించి సిడిపిఒ పోస్టులకు నిర్వహించిన పరీక్షను రద్దు చేయడంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. పరీక్ష లీకేజీ అయిందనే ప్రచారంతో ఈ పరీక్షను రద్దు చేసింది. కాగా మహిళా, శిశు సంక్షేమ శాఖలో సమగ్ర శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారి (సిడిపిఒ) ఉద్యోగాల భర్తీ కోసం నిర్వహించిన పరీక్షను రద్దు చేయడంపై అభ్యర్థులతో పాటు, వాటిని రాసిన అర్హులైన అంగన్వాడీ ఉద్యోగులు పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించిన స్పందించకపోవడం శోచనీయమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సిడిపిఒ పరీక్ష రాసి ఉద్యోగులకు ఎంపికైన అభ్యర్థులకు మూడు వారాల్లో నియామక పత్రాలు ఇవ్వాలని కోర్టు ఆదేశించినా దాన్ని విస్మరించడం సరికాదని అంటున్నారు. దీనిపై కోర్టు ధిక్కరణ కేసు వేసినట్లు తెలిపారు. ఈ కేసు విచారణ దశలో ఉండగానే సిడిపిఒ పరీక్షను రద్దు చేయడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నిస్తున్నారు. పరీక్ష లీకేజీకి కారణమైన వారెవరో వెల్లడించకుండా పరీక్ష రద్దు చేయడం సరైంది కాదని తప్పు పడుతున్నారు.

## ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అనుమానాస్పద మృతి

### స్నానానికి వెళ్లిన కొడుకుకు ప్రమాదం..

### కాపాడటానికి వెళ్లిన తల్లిదండ్రులకు తప్పని ముప్పు

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పద రీతిలో మృతి చెందిన ఘటన సనత్‌నగర్ ప్రాంతంలో ఆదివారం వెలుగు చూసింది. విద్యుత్ షాక్ తగలడం వల్ల ముగ్గురి మృతదేహాలు ఇంట్లోని బాత్‌రూంలో పడున్నట్లు స్థానికులు తెలిపారు. సనత్‌నగర్ జెక్ కాలనీలోని ఆకృతి రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ రెండో అంతస్తు ఫ్లాట్ నెంబర్ 204లో ఈ విషాధ ఘటన చోటు చేసుకుంది. ఇన్స్‌పెక్టర్ కె.శ్రీనివాసులు వివరాల ప్రకారం, ఆదివారం ఉదయం పనిమనిషి వచ్చినపుడు ఇంట్లో ఎవరూ కనిపించకపోవడంతో తన పని చూసుకుని వెళ్ళిపోయింది. ఎప్పట్లాగా సాయంత్రం 3:00 గంటలకు ఆమె తిరిగి పని చేయడానికి ఆ ఫ్లాట్‌కు రాగా, అప్పటికీ ఎవరూ కనిపించకపోవడంతో అనుమానం వచ్చి అపార్ట్‌మెంట్ నిర్వహకులకు చెప్పింది. ఈ ప్రమాదాన్ని అపార్ట్‌మెంట్ సిబ్బంది గమనించి తక్షణమే పోలీసులకు సమాచారమందించగా, ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు బాత్రూమ్ తలుపులు పగలగొట్టి చూడగా, ముగ్గురు కుటుంబీకులు విగతజీవులై పడున్నారు. మృతుల్లో తల్లిదండ్రులు, వారి కొడుకు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. స్నానానికెళ్ళిన కుమారుడు హరికృష్ణ(30)కు బాత్‌రూమ్‌లో షాక్ తగలగా, లోపలి నుంచి శబ్ధం వినిపించడంతో కంగారు పడిన అతడి తల్లిదండ్రులు మాధవి(50), వేంకటేశ్(55)లు హుటాహుటీన ఏం జరిగిందో చూడడానికి వెళ్ళి వారు కూడా కూడా విద్యుద్ఘాతానికి గురై ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. వర్షం కారణంగా షార్ట్ సర్క్యూట్ అయి ప్రమాదం సంభవించి ఉండవచ్చని స్థానికులు అనుమానించినా, అటువంటి ఆనవాళ్ళు లేకపోవడంతో అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేశారు. క్లూస్ టీమ్ సాయంతో ఘటనా స్థలంలో ఆధారాలు సేఖరిస్తున్నారు. పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాలను గాంధీ ఆసుపత్రికి తరలించారు. విద్యుద్ఘాతం ఏ విధంగా సంభవించిందనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ఉజ్జయినీ మహాకాళీకి సిఎం రేవంత్‌రెడ్డి పట్టువస్త్రాలు సమర్పణ



ఉజ్జయినీ మహాకాళీ అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

## లష్కర్‌లో బోనాలు సంబురాలు

**హైదరాబాద్ (బేగంపేట) జులై 21, ప్రభాతవార్త:** అమ్మ వారిని దర్శించుకున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి దంపతులు, హర్యానా గవర్నర్, సీఎస్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీ, కార్పొరేటర్లు. లష్కర్ బోనాలతో సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయం సందడిగా మారింది. ఆదివారం తెల్లవారు ఝామునుంచే తరలి వస్తున్న భక్తులతో ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరుస్తోంది. తెల్లవారు ఝామున గం 3లకు హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కుటుంబంతో తరలి వచ్చి అమ్మ వారికి తొలిబోనం సమర్పించారు. వారుజామున అమ్మవారికి హారతి, కుంకుమ, పుష్పార్చనలు జరిగాయి, అమ్మవారికి సాకలు సమర్పించి విశేష నివేదన చేసారు. మహాకాళీ అమ్మవారి దర్శనానికి తెల్లవారు ఝాము తర్వాత నుంచి భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి ఆదివారం సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారిని దర్శించుకుని అమ్మ వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. అనంతరం సీఎం అమ్మ వారికి పత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరిపై అమ్మ వారి చల్లని చూపు ఉండాలని ప్రార్ధించారు. ముఖ్యమంత్రితో పాటు పూజలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, రాజ్యసభ సభ్యులు ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, శ్రీగణేష్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డా. కోట నీలిమ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఆషాడమాస ప్రతిష్టాత్మకమైన బోనాల్లో భాగంగా శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారికి బోనాలు సమర్పించడం జరిగిందన్నారు. అందరికీ అమ్మ వారి ఆశీర్వాదం ఉండాలని హృదయ పూర్వకంగా ప్రార్ధిస్తున్నా అన్నారు. సకాలంలో మంచి వర్షాలు కురిసి పాడి పంటలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మ వారిని వేడుకుంటున్నానని అన్నారు. హైదరాబాద్ జంట నగరాలోనే కాకుండా వందల సంవత్సరాల నుంచి సంస్కృతి సంప్రదాయాలతో ఈ బోనాల ఉత్సవాలు జరుగుతున్నాయని అన్నారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి కావ్యాకిషన్ రెడ్డి మహాకాళీ అమ్మ వారికి బోనం సమర్పించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి రమాట్లాడుతూ మన రాష్ట్రంలో కొన్ని వందల సంవత్సరల నుండి బోనాల పండుగ సంప్రదాయం ఉందన్నారు.

దేశంలో ఎక్కడా లేనివిధంగా బోనాల పండుగ మనకు మాత్రమే ప్రత్యేకం అన్నారు. రాష్ట్రం, దేశంలోని అన్ని వర్గాల ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని మహాకాళీ అమ్మ వారిని కోరుకున్నామన్నారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, బండారు విజయలక్ష్మిలు అమ్మ వారిని దర్శించుకున్నారు. సీఎస్ శాంతికుమారి, మంత్రి సీతక్కలు అమ్మ వారికి బోనం సమర్పించారు. ఎంపీ ఈటెల రాజేందర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ ముందుగా అమ్మ వారిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొక్కులు చెల్లించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతి స్త్రీలను గౌరవించే పూజించే సాంప్రదాయం. ఏదేశంలో అయితే స్త్రీలు పూజింపబడతారో ఆదేశం చల్లగా ఉంటుందన్నారు. బోనాల సందర్భంగా ఈ ఆషాడ మాసంలో పెళ్లిళ్లైన ప్రతి ఆడబిడ్డని అత్తగారింటి నుంచి తీసుకుని వచ్చి పసుపు బియ్యం పోసి ఆడబిడ్డల ఆశీర్వాదం పొంది కుటుంబం అంతా గొప్పగా జరుపుకు నేదే బోనాల పండుగ అని అన్నారు. బతుకమ్మ, ఉగాది, ఏ పండుగ అయినా సామూహికంగా, మనిషి జీవన విధాన్ని ఉట్టిపడే పతనతదతిలో పండుగలు జరుపుకునేటువంటి గొప్ప సంప్రదాయం ఉన్న ప్రాంతం తెలంగాణా అన్నారు. భారతీయ జనతా పార్టీ వచ్చే కాలంలో అధికారంలోకి వస్తే అమ్మ వారికి గొప్ప బోనం సమర్పిస్తామని మొక్కుకోవడం జరిగిందని ఈటెల అన్నారు. ఇంకా రాజ్యసభ సభ్యులు ఎంపీ డాక్టర్ లక్ష్మణ్, అనిల్ కుమాం యాదవ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, మంత్రులు పొన్నం ప్రభాకర్ , సీతక్క, సీఎస్ శాంతికుమారి, బీసీ కమీషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, శ్రీగణేష్, మహంకాళీ జిల్లా బీజేపీ అధ్యక్షులు బూర్గుల శ్యాంసుందర్ గౌడ్, కార్పొరేటర్లు చీరె సుచిత్రా, శ్రీకాంత్, సరళ, కొంతం దీపిక, హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ కొత్త కోట శ్రీనివాసరెడ్డి, శైలజా రామయ్యర్, జీహెచ్ఎంసీ కమీషనర్ కాటా ఆమ్రాపాలి, నార్త్‌జోన్ డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్ ప్రజాప్రతినిధులు అమ్మ వారిని దర్శించుకున్నారు.

## ముగిసిన పోస్టుల తొలి దశ భర్తీ ప్రక్రియ

### త్వరలోనే కీ విడుదల

### సింగరేణి సిఎండి బలరామ్

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** సింగరేణిలో జరుగుతున్న పోస్టుల భర్తీ తొలి దశ ప్రక్రియ విజయవంతంగా ముగిసింది. 272 పోస్టుల భర్తీ కోసం హైదరాబాద్‌లోని 12 కేంద్రాల్లో రెండు రోజులు పాటు నిర్వహించిన కంప్యూటర్ ఆధారిత పరీక్షలు ఆదివారంతో పూర్తయ్యాయని సింగరేణి సిఎండి ఎన్ బలరాం ఒక ప్రకటనలో తెలిపారు. వీటికి సంబంధించిన కీని త్వరలో విడుదల చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ పరీక్షకు 64.57 శాతం మేర 12,045 మంది అభ్యర్థులు హాజరయ్యారన్నారు.

ఈ పరీక్షలను అత్యంత పటిష్టంగా, భద్రతా ప్రమాణాలు పాటిస్తూ నిర్వహించడం జరిగిందని చెప్పారు. 20వ తేదీన మూడు షిప్టులలో జూనియర్ ఎస్టేట్స్ అధికారి, మేనేజ్మెంట్ ట్రెయినీ, జనరల్ డ్యూటీ మెడికల్ అధికారి, మేనేజ్మెంట్ ట్రెయినీ హైడ్రోజియాలజిస్ట్, మేనేజ్‌మెంట్ ట్రెయినీ సివిల్, జూనియర్ ఫారెస్ట్ అధికారి, మేనేజ్మెంట్ ట్రయినీ ఐఈ, సబ్ ఓవర్ సేర్ ట్రెయినీ సివిల్ పోస్టులక పరీక్ష నిర్వహించినట్లు వివరించారు.

ఈ పోస్టులకు మొత్తం 11,724 మంది అభ్యర్థులు దరఖాస్తు చేయగా, 60.53 శాతం మేర 7,073 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. అలాగే ఆదివారం జరిగిన రెండు షిఫ్టులలో మేనేజ్మెంట్ ట్రైనీ మైనింగ్, మేనేజ్మెంట్ ట్రెయినీ పర్సనల్ పోస్టులక పరీక్ష నిర్వహించగా, 6,931 మంది అభ్యర్థులకు 71.73 శాతం చొప్పున 4,972 మంది పరీక్షలకు హాజరయినట్లు వెల్లడించారు. ఈ విధంగా రెండు రోజుల్లో మొత్తం 18,665 మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, 65 శాతంగా 12,045 మంది పరీక్షలకు హాజరయ్యారని పేర్కొన్నారు. సిసి కెమెరాల నిఘా మధ్యన పూర్తి పారదర్శకంగా, ఐరిష్, బయోమెట్రిక్ విధానంలో పరీక్షలను నిర్వహించినట్లు తెలియచేశారు. కాగా ఎవరైనా ఉద్యోగాలు ఇప్పిస్తామని మభ్య పెట్టినట్లయితే అటువంటి మోసగాళ్ల వలలో పడొద్దని, ఇటువంటి సమాచారాన్ని తమ విజిలెన్స్ సిబ్బంది, లేదా పోలీసులకు తెలియచేయాలని సిఎండి బలరామ్ విజ్ఞప్తి చేశారు.

## క్రిప్టోకరెన్సీ పేరిట అమాయకులకు టోకరా

### సైబర్ నేరగాడి అరెస్టు

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** క్రిప్టో కరెన్సీ పేరిట అమాయకులను మోసం చేస్తున్న రాజస్తాన్‌లోని జోధ్‌పూర్‌కు చెందిన ఓ సైబర్ నేరగాడిని సైబర్ సెక్యూరి టీ బ్యూరో అధికారులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను ఈ విభాగం అదనపు డిజి శిఖా గోయల్ మీడియాకు వెల్లడించారు. జోధ్‌పూర్‌లోని మిలటరీ విభాగంలో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్న అరుణ్ జౌదరి (34) కొంతకాలంగా ఒక పథకం ప్రకారం క్రిప్టోకరెన్సీ వ్యాపారం పేరిట అమాయకులను మోసం చేస్తున్నాడు. కరీం నగర్‌కు చెందిన ఓ వ్యక్తిని ఇదే రకంగా మోసం చేసి లక్షా 58 వేల రూపాయలను కాజేశాడు. తమిళనాడు లోనూ ఇలాంటివి రెండు కేసులు ఇతనిపై నమోదయ్యాయి. కాగా కరీంనగర్‌లో నమోదైన కేసుపై విచారణ చేబట్టిన స్థానిక పోలీసులు సైబర్ సెక్యూరి టీ బ్యూరో అధికారుల సహకారంతో నిందితుడు అరుణ్ చౌదరిని జోధ్ పూర్‌లో అరెస్టు చేసి అక్కడి కోర్టులో హాజరుపరిచి ట్రాన్సిల్ వారంట్‌పై హైదరాబాద్‌కు తరలించి ఇక్కడి కోర్టులో తిరిగి హాజరు పరిచి రిమాండు నిమిత్తం చంచల్‌గూడ జైలుకు తరలించారు.



జెఎన్‌టియు ఇంజినీరింగ్ విభాగం జారీచేసిన 'యోగ్యతాపత్రం'ను చూపిస్తున్న త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి

## త్యాగరాయ గానసభ కళాక్షేత్ర కట్టడం సురక్షితం

### జెఎన్‌టియు ఇంజినీరింగ్ విభాగం పరిశీలన.. 'యోగ్యతాపత్రం' అందజేత

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 21, ప్రభాతవార్త:** చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభ కళాక్షేత్ర కట్టడం సురక్షితంగా ఉందని జెఎన్‌టియు ఇంజనీరింగ్ విభాగం నిపుణులు ధృవీకరించారని గానసభ అధ్యక్షుడు కళావిఎస్. జనార్ధనమూర్తి వివరించారు. ఆదివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో హాస్యావధాని శంకరనారాయణ, గానసభ ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి చక్రపాణి, పాలకమండలి సభ్యులు బండి శ్రీనివాస్, గుండవరపు గీతా దేవిలతో కలిసి మాట్లాడారు. గానసభ నాణ్యతా ప్రమాణాలపై జెఎన్‌టియు వారి సూచనలు, సలహాలు కోరామని, ఇందుకు స్పందించిన వర్సిటీ ఇంజనీరింగ్ శాఖకు చెందిన 10 మంది నిపుణుల బృందం గానసభ కట్టడాన్ని సమూలంగా పరిశీలించారని వివరించారు. ఇదే విషయాన్ని అధికారికంగా నిపుణుల బృందం గానసభ నిర్మాణానికి ఎలాంటి ఇబ్బంది లేదని, అన్ని పారామీటర్స్‌లోనూ దృఢంగా ఉందని నిర్ధారించి 'యోగ్యతా పత్రం'ను అందించారని వివరించారు. ఇదే పత్రాన్ని మీడియా ప్రతినిధుల సమావేశంలో చూపించారు. గానసభ నిర్మాణం నాణ్యతకు సంబంధించి ఎవరికైనా అనుమానాలున్నట్లయితే ధ్రువీకరణపత్రాన్ని పరిశీలించుకోవచ్చని అన్నారు.

# కమ్మరి, వడ్రంగి కులవృత్తులను కాపాడాలి

### కులవృత్తుల సమస్యలపై నిర్వహించిన మహాధర్నాలో ఎంపి ఈటల రాజేందర్



ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న ఎంపి ఈటల రాజేందర్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జులై 21, ప్రభాతవార్త:** కమ్మర, వడ్రంగి కుల వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారి సమస్యలు తక్షణమే పరిష్కరించి, కుల వృత్తులను కాపాడాలని పార్లమెంట్ సభ్యులు, మాజీ మంత్రి ఈటెల రాజేందర్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆదివారం తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం ఆధ్వర్యంలో కమ్మర, వడ్రంగి కుల వృత్తుల సమస్యలపై మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కు ముఖ్య అతిధిగా హాజరై ఈటల రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ లో ఉన్న లక్షలాది మంది విశ్వకర్మల ఆక్రందనలు అర్థం చేసుకోవాలని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన విశ్వ కర్మయోజన పథకం అమలు చేయా లని డిమాండ్ చేశారు.

విశ్వకర్మల అభివృద్ధి సంక్షేమం కోసం తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కేంద్రప్రభుత్వ పథకలు తెలంగాణ రాష్ట్రంలో అమలయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం సీజ్ చేసిన కర్రకోత మిషన్లను పునరుద్ధరించాలని, కర్రకోత మిషన్లకు అనుమతి ఇచ్చి కొన్ని దశాబ్దాలుగా దీనిపై జీవనలోపాధి సాగిస్తున్న గ్రామీణ కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

కమ్మరి, వడ్రంగి పనిచేసుకునే వ్యాపారులకు 50శాతం కాకుండా పూర్తిగా ఉచిత కరెంట్ ఇవ్వాలని, ప్రభుత్వ భవనాల నిర్మాణంలో తలుపులు, దర్వాజాలు, కిటికీలు వంటి కర్రవస్తువుల పనులలో స్థానిక కమ్మరి, వడ్రంగి కులస్థులకే అవకాశం ఇవ్వాలని అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ చేతి వృత్తులపై ఆధారపడే కుటుంబాలకు ఐదు లక్షల నుండి 25 లక్షల వరకు 25పైసల వడ్డీకే మిషనరీ, ముడి సరుకుల కై ప్రభుత్వ గ్యారంటీతో ఋుణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మాజీ స్పీకర్ మధుసూదనాచారి మాట్లాడుతూ కుల వృత్తిదారుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

కమ్మరి, వడ్రంగి కుల వృత్తిదారుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకోజు కృష్ణమాచారి, ప్రధాన కార్యదర్శి రాళ్లబండి విష్ణుచారి, నాయకులు తాటికొండ శ్రీరాములు చారి, కుందారం గణేష్‌చారి తదితరులు పాల్గొన్నారు.

## అనుమానంతో భార్య, చిన్నకుమార్తె హత్య

### అనంతరం రైలుకిందపడి భర్త ఆత్మహత్య

**హైదరాబాద్ (కంటోన్మెంట్), జులై 21, ప్రభాతవార్త:** బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. భార్యతో పాటు 10 నెలల కుమార్తెను హత్య చేసి భర్త ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తన భార్య స్వప్నపై ఉన్న అనుమానంతో ఆమేను హతమార్చినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఆటో నడుపుతూ జీవనం సాగించే గణేష్‌కు భార్య, తరుణి, తనుశ్రీ, నక్షత్ర ముగ్గురు ఆడపిల్లలు. కాగా శనివారం రాత్రి సమయంలో భార్య స్వప్న, చిన్న కుమార్తె నక్షత్రను గొంతు నులిమి చంపిన అనంతరం సుచిత్ర రైల్వేట్రాక్‌పై గణేష్ ఆత్మహత్యకు పాల్పడినట్లు బేగంపేట ఏసీపీ గోపాలకృష్ణ తెలిపారు. ఘటనాస్థలికి చేరుకున్న బోయిన్‌పల్లి పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. గణేష్ కుటుంబం గత మూడు సంవత్సరాలుగా బోయిన్‌పల్లి ఆర్యసమాజ్ వద్ద నివాసం ఉంటున్నట్లు, గత కొంతకాలంగా భార్యభర్తల మధ్య గొడవ, అనుమానంతో జరిగి ఈ ఘటన జరిగి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

## ఆగస్టు 7న అమృత్‌సర్‌లో జాతీయ ఒబిసి 9వ మహాసభ

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల

**హైదరాబాద్ (సైఫాబాద్), జులై 21, ప్రభాతవార్త:** అఖిల భారత జాతీయ ఓబిసి 9వ మహాసభ ఆగస్టు 7న పంజాబ్ రాష్ట్రంలోని అమృత్‌సర్ పట్టణంలో జరుగుతుందని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ మహాసభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ మహాసభ విజయవంతం కోసం తెలుగు రాష్ట్రాలలోని బిసిలే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున ఓబిసిలు పాల్గొంటారని, అలాగే ఈ మహాసభలో కేంద్ర మంత్రులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ఓబిసి నాయకులు హాజరవుతారని ఆయన తెలిపారు. దేశ వ్యాప్తంగా నిర్వహించే కులగణనలో బిసి కులగణన చేపట్టాలని, చట్ట సభలలో బిసిలకు 50 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తూ పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి అమోదించాలని, దేశ జనాభాలో సగానికిపైగా ఉన్న బిసిలకు కే ంద్రంలో ప్రత్యేకంగా ఒక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, మహిళా రిజర్వేషన్‌లలో బిసి మహిళలకు సబ్ కోటా ఇవ్వాలని, విద్యా, ఉద్యోగ రంగాలలో క్రీమిలేయర్‌ను ఎత్తివేయాలని, దేశ జనాభాలో 60 శాతం మంది ఓబిసిలు ఉంటే కేంద్రం కేవలం 27 శాతం రిజర్వేషన్‌లు అమలు చేసి అన్యాయం చేస్తున్నదని, మేము ఎంతో, మాకంత రిజర్వేషన్‌లు కేటాయించాలని జాజుల డిమాండ్ చేశారు. ప్రైవేటు రంగంలోనూ, న్యాయమూర్తు నియామకాల్లో బిసి, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్‌లు కల్పించాలని, అన్ని రంగాలల్లో బిసిలకు రాజ్యాధికారంలో వాటా కల్పించాలని కోరారు.

# రెండు డిజి పోస్టుల ఖాళీల భర్తీకి సర్కారుకు కుదరని లెక్కలు

### సీనియర్లుగా సిటీకొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి, నిఘావిభాగం అధిపతి శివధర్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో తొలిసారిగా పోలీసు శాఖలో డిజి పోస్టుల ఖాళీల భర్తీ విషయంలో సర్కారుకు లెక్కలు కుదరడం లేదు. మామూలు గా అయితే ఇది పెద్ద సమస్య కాదు. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో వీటి భర్తీ కష్టంతో కూడుకున్నదవడంతో దీనిపై సిఎం రేవంత్ రెడ్డి నిర్ణయానికే కట్టుబడాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. రాష్ట్ర పోలీసు శాఖలో మూడు క్యాడర్ డిజి పోస్టులు మరో మూడు ఎక్స్ కేడర్ డిజి పోస్టులు వున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక ఈ పోస్టులను కేంద్ర హోం శాఖ మంజూరు చేసింది. ప్రస్తుతం రాష్ట్ర పోలీసు శాఖలో డిజి హోదాలో నలుగురు అధికారులు వుండగా రెండు పోస్టులు ఖాళీగా వున్నాయి. డిజిపిగా వున్న జితేందర్ (1992 బ్యాచ్)తో పాటు హోం శాఖ ప్రత్యేక కార్యదర్శి రవి గుప్తా, రోడ్ సేఫ్టీ డిజిగా వున్న అంజనీ కుమార్ (వీరిద్దరు 1990 బ్యాచ్), ఎసిబి డిజి సి.వి ఆనంద్ (1991 బ్యాచ్) డిజి హోదాలో వున్నారు. నిబంధనల ప్రకారం మూడు కేడర్ డిజి పోస్టుల్లో డిజిపిగా వున్న జితేందర్‌తో పాటు హో ం శాఖ ప్రత్యేక కార్యదర్శి రవి గుప్తా, ఎసిబి డిజి సి.వి ఆనంద్‌లు వుండగా ఎక్స్ కేడర్ పోస్టులో రోడ్ సేఫ్టీ డిజిగా వున్న అంజనీ కుమార్ వున్నారు. ఎక్స్ కేడర్ పోస్టులో ఇంతకు ముందు వున్న పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఎండి రాజీవ్ రతన్ గత ఏప్రిల్ నెలలో గుండెపోటుతో మరణించగా తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూ రో (టి.నాబ్) డైరక్టర్‌గా వున్న సందీప్ శాండిల్యా గత మే నెలలో పదవీ విరమణ చేశారు. వీరి స్థానాల్లో ఇద్దరిని ఎక్స్ కేడర్ డిజిలుగా నియమించాల్సి వుంది. తెలం గాణ యాంటి నార్కోటిక్ బ్యూరో డైరక్టర్‌గా సందీప్ శాండిల్యా పదవీ విరమణ చేసినా ఆయనను అదే స్థానంలో సర్కారు ఏడాదిపాటు కొనసాగిస్తూ ఉత్తర్వులు జారిచే సినా యూనీఫాం లేని డ్యూటీలో ఆయన వున్నారు. ఈ లెక్కన ఎక్స్ కేడర్ డిజి పోస్టు ఖాళీగా వున్నట్లు లెక్క. ఈ రెండు పోస్టుల్లో ఎక్స్ కేడర్ డిజిలుగా అర్హులైన అ ధికారుల్లో అందరికంటే సీనియర్‌గా 1994 బ్యాచ్ అధికారి సిటీ కొత్వాల్‌గా వున్న కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ముందు వరుసలో వున్నారు. ఆయన తరువాత 1994 బ్యా చ్‌కే చెందిన నిఘా విభాగం అధిపతి బి. శివధర్ రెడ్డి వున్నారు. వాస్తవానికి ఈ బ్యాచ్‌లో సీనియర్ కేంద్ర సర్వీసులో వున్న వినాయక్ ప్రభాకర్ ఆప్టే. ఆయన రాష్ట్ర సర్వీసులకు వచ్చే అవకాశం లేక పోవడంతో ఖాళీగా వున్న రెండు ఎక్స్ కేడర్ డిజి పోస్టులను కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, శివధర్ రెడ్డిల చేత భర్తీ చేసేందుకు వీలుం ది. అ యితే ఇక్కడే చిన్న తిరకాసు ఏర్పడింది. పోలీసు శాఖలో సిటీ పోలీసు కమిష నర్‌గా పనిచేసిన అధికారుల్లో కొం దరు కొంత కాలం పాటు డిజి హోదాలో పని చేసిన దా ఖలాలు వున్నా నిఘా విభాగం అధిపతి మాత్రం ఐజి లేదా అదనపు డిజి హోదాలోనే పనిచేశారు. ఒకవేళ సర్కారు ఇప్పుడు కొత్తకోట శ్రీనివాస్ రెడ్డితో పాటు శివధర్ రెడ్డికి డిజి హోదా లభిస్తే అదో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టినట్లవుతుంది. నిఘా విభాగం అధిపతిగా డిజి స్థాయి అధికారి ఇప్పటి వరకు పనిచేయలేదు.

నిఘా విభాగం అధిపతిగా వున్న శివధర్ రెడ్డికి డిజిగా పదోన్నతి ఇచ్చి మరో కీలక విభాగానికి బదిలీ చేస్తే ఎలా వుంటుందనే దానిపైనా సర్కారు సమాలోచనలు జరిపినట్లు తెలిసి ంది. ఒకవేళ సర్కారు దీనికి సానుకూలంగా వుంటే ఎలా వుంటుందనే దానిపై పోలీసు శాఖలో భిన్నంగా చర్చించుకుంటున్నారు. నిఘా విభాగం అధిపతిగా శివధర్ రె డ్డినే కొనసాగించాలని సర్కారు నిర్ణయంగా కనిపిస్తోందని తెలిసింది. ఈ విషయంలో మరోమాటకు తావులేదని కూడా తెలిసింది. ఈ నేపథ్యంలోనే ఖాళీగా వున్న డిజి పోస్టుల భర్తీ విషయంలో తగిన నిర్ణయం తీసుకోవడంలో సర్కారు ఆలస్యం చేస్తోందని సమాచారం. ఈ ఏడాది ఇప్పటికే అదనపు డిజిలు, ఐజిలు, డిఐజి తదితర ప దోన్నతులను సర్కారు పూర్తి చేయగా డిజి పోస్టుల ఖాళీల వరకు వచ్చే సరికి లెక్కలు కుదరక వాయిదా వేసినట్లు తెలిసింది. ఈ ఏడాది మొదట్లో తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో డైరక్టర్‌గా సందీప్ శాండిల్యాకు అదనపు డిజి నుంచి డిజి హోదా ఇచ్చారు. ఆ పదవిలో ఆయన రెండు నెలలకుపైగా పనిచేసి పదవీవిరమణ చేశారు.



కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి



బి.శివధర్ రెడ్డి

# ఇన్‌క్రెడిబుల్ ఇండియా ఇదే

## ఎంపి అరవింద్ ట్వీట్

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** ఇండియన్ రైల్వే ఆదునీకరించడంలో భాగంగా కేంద్రం వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రవేశపెట్టింది. 800 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 10గంటలలో చేరుకునే విధంగా ఈ ట్రైన్‌ను రూపొందించారు. 2019 ఫిబ్రవరి 15న ఈ ట్రైన్ ప్రారంభం అయింది. ప్రస్తుతం 51 మార్గాలలో వందేభారత్ సేవలు అందిస్తోంది. కాగా వందేభారత్ ఎక్స్‌ప్రెస్ మహారాష్ట్రలోని చుట్టూ పచ్చదనం నిండిఉన్న ఘాట్ల మధ్య నడుస్తున్న ఓ వీడియోను ఎంపి ధర్మపురి అరవింద్ ట్విట్టర్ వేదికగా షేర్ చేశారు. ఇంక్రిడిబుల్ ఇండియా అంటూ కామెంట్ చేసి వికసిత్ భారత్ అనే హ్యాష్ ట్యాగ్‌ను ఈ ట్వీట్‌కు జత చేశారు. దిల్‌సే సినిమాలో షారూక్ ఖాన్, మనీషా కోయిరాల చల్ ఛయ్య పాట మ్యూజిక్‌తో ఎడిట్ చేసిన ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

# అటవీ శాఖలో అక్రమ డిప్యుటేషన్ల కలకలం

## హైదరాబాద్‌కు వచ్చిన నలుగురు రేంజ్ అధికారులు

## ఇద్దరిని తిరిగి వెనక్కి పంపిన ఉన్నతాధికారులు

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త :** తెలంగాణ అటవీ శాఖలో ఉద్యోగుల డిప్యుటేషన్ అంశం కలకలం సృష్టిస్తోంది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండిఏ)కు నలుగురు అటవీ శాఖ రేంజ్ అధికారులు డిప్యుటేషన్‌పై రావడం ఆ శాఖలో చర్చనీయాంశంగా మారింది. హైదరాబాద్ సహా చుట్టుపక్కల పార్కులు, పచ్చదనం పెంచడం కోసం అవసరమైన అధికారులు, సిబ్బందిని అటవీ శాఖ ఏడాది కాలానికి పని చేసేందుకు డిప్యుటేషన్‌పై తీసుకుంటుంది. అయితే, ఇందుకు భిన్నంగా తాజా డిప్యుటేషన్లు జరిగాయనీ, ఇందులో ఒకరిద్దరు కీలక ప్రజాప్రతినిధులు, ఓ అటవీ శాఖ ఉన్నతాధికారి పాత్ర ఉన్నట్లు ఆరోపణలు వినిపిసున్నాయి. ఆదిలాబాద్, జగిత్యాల, కాచినపల్లి, మాచారెడ్డి అటవీ శాఖ రేంజ్ లలో పని చేస్తున్న నలుగురు రేంజ్ అధికారులను దాదాపు నెల రోజుల క్రితం హెచ్‌ఎండిఏకు డిప్యుటేషన్‌పై పంపించారు.

వాస్తవానికి హెచ్‌ఎం డిఏ ఇద్దరు అధికారులే కావాలని కోరినప్పటికీ అటవీ శాఖ అందుకు విరుద్ధంగా నలుగురిని పంపింది. ఈ అంశం తీవ్ర వివాదాస్పదం కావడంతో వారిలో ఇద్దరిని తిరిగి వెనక్కి పంపించేసింది. దీంతో వారిని తిరిగి మాతృసంస్థలోని పాత పోస్టింగ్‌లకు సర్దుబాటు చేశారు. దీంతో ఉద్యోగుల అక్రమ డిప్యుటేషన్ల వ్యవహారం సద్దుమణిగినట్లేనని అటవీశాఖ ఉద్యోగులు చర్చించుకుంటున్నారు.

# గొడ్డలిలో పులిని నరికిన వీరనారి కన్నుమూత



**ఐజ్వాల్, జులై 21:** దేశ మహిళల వీరసాహసాల చరిత్రలో తన పేరును సుస్థిరంచేసుకున్న వీరమహిళ జెడింగడీ(72)కి మిజోరం ప్రజలు ఘనంగా నివాళులు అర్పించారు. బంగ్లాదేశ్ సరిహద్దులోని లుంగ్‌లేయి జిల్లా బువార్‌పుయి గ్రామనివాసి అయిన ఈయమె 46 ఏళ్లకిందట గొడ్డలిలో పులిని చంపి వార్తల్లో నిలిచారు. సుదీర్ఘకాలం కేన్సర్‌తోపోరాడి తన స్వగ్రామం లో తుదిశ్వాస విడిచారు. జెడింగీ కుటుంబానికి రాష్ట్రముఖ్యమంత్రి లాల్‌దుహోమా సంతాపం తెలిపారు. ఆమె సాహసికురాలైన మిజో మహిళ అని భారత ప్రభుత్వ శౌర్యచక్ర అవార్డు గ్రహీత అని తన సందేశంలో అన్నారు. 1978 జులై 3న 20 ఏళ్ల వయసులో వంట చెరకుకోసం గ్రామ సమీపంలోని అడవిలోకి వెళ్లిన జెడింగీ తనమీద దాడిచేసిన పులిని ఒక్క గొడ్డలి వేటుతో తలపై నరికి చంపింది. మమ్మీగా మార్చిన ఆ పులి కళేబరం ఇప్పటికీ మిజోరామ్ రాష్ట్ర మ్యూజియంలో ఉంది. 1980లో భారత ప్రభుత్వంనుంచి శౌర్యచక్ర అవార్డు అందుకున్న జెడింగీ సాహసగాధను రాష్ట్ర విద్యార్థులకు పాఠ్యాంశంగా చేర్చారు.

# వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు

## తెల్లవారుజాము నుంచే దేవాలయాలకు పోటెత్తిన భక్తులు

## మంత్రులు సీతక్క, కోమటిరెడ్డి ప్రత్యేక పూజలు

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త :** తెలంగాణ వ్యాప్తంగా గురు పౌర్ణమి వేడుకలు భక్తి శ్రద్ధలతో



వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆదివారం తెల్లవారుజాము నుంచే సాయి క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. ప్రముఖ ఆలయాల్లో భక్తుల తాకిడితో కోలాహల వాతావరణం నెలకొంది. పూజలు, కీర్తనలతో సాయినాథుని ఆలయాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా ఆలయంలో తెల్లవారుజాము నుంచే భక్తులు బారులు తీరారు. అలాగే, కూకట్‌పల్లిలోని భాగ్యనగర్‌కాలనీ సాయిబాబా ఆలయంలో నిర్వహించిన గురుపౌర్ణమి వేడుకలకు మంత్రి సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసిన సీతక్క ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుడిని కోరుకున్నట్లు తెలిపారు. నల్గొండ జిల్లాలోని చిట్యాల, నార్కట్‌పల్లి వేణుగోపాలస్వామి దేవాలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే, ఆషాఢ శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. ఈ సందర్భంగా ఆలయానికి భక్తులు పోటెత్తారు. గోదావరి నదీతీరంలో స్నానమాచరించి నదీ తీరాన ఉన్న సాయిబాబా ఆలయంలో సాయి నాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్మల్ జిల్లా బాసర ఆలయంలో గురు పౌర్ణమి ఉత్సవాలు ముగిశాయి. అమ్మవారిని దర్శించుకున్న ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు, వేద పండితులు వ్యాస మహర్శులకు విశేష ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతితో ఉత్సవ ముగింపు పలికారు. ఇదిలా ఉండగా, గురు పౌర్ణమి సందర్భంగా హైదరాబాద్ పంజాగుట్ట సాయినాథుని క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజామునుంచే ఆలయానికి భక్తులు పోటెత్తి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆబిడ్స్ బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్ సమావేశ మందిరంలో గురుపూజా మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ విశేషంగా అలరించాయి. అలాగే, సిద్దిపేట జిల్లా మోతె గ్రామంలో అభయాంజనేయస్వామి దేవాలయంలో గురు పౌర్ణమిని పురస్కరించుకుని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి, శ్రీ అభయాంజనేయస్వామి, శ్రీ జ్ఞానసరస్వతి దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఖమ్మం జిల్లా మధిరలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. సాయినాధుడిని దర్శించుకునేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు.

### గురుపౌర్ణమి మహోత్సవంలో పాల్గొన్న ఎపి సిఎం చంద్రబాబు

మంగళగిరి సికె కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన గురు పౌర్ణమి వేడుకలలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సత్యం, ధర్మం, ధ్యానం ద్వారా జీవన గమ్యం ఏర్పరచుకోవాలని సూచించారు. వేదవ్యాసుడి ఉపదేశాన్ని పాటించాలనీ, గురువుల పట్ల గౌరవంతో మెలగాలని సూచించారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు ఆశీర్వచనాలు అందజేశారు.

# విద్యుత్ శాఖల్లో అధికారుల కొరత

## సిఎండిలు సహా ఇన్‌చార్జీలే దిక్కు

## పర్యవేక్షణా సమస్యలతో సతమతం

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త :** తెలంగాణ విద్యుత్ శాఖలో ఖాళీలను భర్తీ చేయకపోవడంతో దాని ప్రభావం సరఫరాపై తీవ్రంగా పడుతోంది. కీలకమైన పోస్టులకు ఇన్‌ఛార్జీలే దిక్కవుతుండగా, క్షేత్ర స్థాయిలో అధికారుల పోస్టులు ఖాళీగా ఉండడంతో విద్యుత్ సరఫరా పర్యవేక్షణ పెద్ద సమస్యగా తయారయింది. విద్యుత్ శాఖలో ట్రాన్కో, జెన్కో సంస్థలకు సంబంధించి అత్యంత కీలకమైన సిఎండి పదవులకు పూర్తి స్థాయి అధికారులు లేకుండా పోయింది. ఈ రెండు పదవులనూ ప్రభుత్వంలో అత్యంత కీలకమైన ఇంధన కార్యదర్శికి ఇన్‌ఛార్జిగా అదనపు బాధ్యతలు అప్పగించడం విశేషం. దీంతో అసలే కార్యదర్శి పదవి బాధ్యతలతో కూడుకుని ఉండగా, సిఎండి పదవులు కూడా మరింత బాధ్యత కలిగినవి కావడంతో వీటిని ఒక్కరే సమర్థవంతంగా ఎంత వరకూ నిర్వహిస్తారనేది ప్రశ్నార్థకమే అవుతోంది.

అదే విధంగా విద్యుత్ శాఖలోని నాలుగు సంస్థల్లో 14 చీఫ్ ఇంజనీర్‌లు, 25 పర్యవేక్షక ఇంజనీర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో విద్యుత్ సరఫరా పర్యవేక్షణ సమస్య తరచూ తలెత్తుతోంది. ట్రాన్స్‌కోలో కీలకమైన 5 సిఇఇ పోస్టులు, జెన్కోలో మరొక సిఇఇ పోస్టు ఖాళీ ఉండగా, వాటిని కింది స్థాయి ఉద్యోగులకు అదనపు బాధ్యతలు కట్టబెట్టడంతో వారంతా పూర్తి స్థాయిలో విధుల్లో దృష్టి కేంద్రీకరించ లేకపోతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విద్యుత్ సరఫరా, పంపిణీ నష్టాల వంటి వాటిని ఎప్పటి కప్పుడు పర్యవేక్షించే అధికారులు కరువు కావడంతో విద్యుత్ పంపిణీ లెక్కలన్నీ ఒక ప్రహసనంగా తయారయ్యాయి.

# బంగ్లాదేశీయులకు ఆశ్రయం ఇస్తాం : బెంగాల్ సిఎం మమత

**కోల్‌కత్తా, జులై 21 :** బంగ్లాదేశ్ నుంచి వచ్చే శరణార్థులకు తమ రాష్ట్రం ఆశ్రయం కల్పిస్తుందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అన్నారు. ఆదివారం టీఎంసీ నిర్వహించిన అమరవీరుల దినోత్సవ ర్యాలీలో సీఎం మమతా పాల్గొని మాట్లాడారు. బంగ్లాదేశ్ పొరుగున ఉన్న దేశం కావున ఆ దేశం గురించి ఎటువంటి వ్యాఖ్యలుచేయలేను. బంగ్లాదేశ్ గురించి భారత ప్రభుత్వం మాట్లాడాలి. అయితే నిస్సహాయులైన ప్రజలు బెంగాల్ తలుపు తడితే మాత్రం.. తాము కచ్చితంగా ఆ ప్రజలకు ఆశ్రయం కల్పిస్తాం. ఐక్యరాజ్యసమితిలోనే దీనిపై నిర్మాణం చేయబడి ఉంది. శరణార్థులను పొరుగు దేశం వాళ్లు గౌరవించాలని అందులో ఉంది. బంగ్లాదేశ్ లో చోటు చేసుకున్న హింసాత్మక ఘటనల్లో ఇబ్బంది పడుతున్న బెంగాల్ ప్రజల బంధువులకు తాము పూర్తి సహకారం అందిస్తాం అని సీఎం మమతా తెలిపారు.



జూరాల గేట్ల ద్వారా దిగువకు విడుదలవుతున్న నీరు

# జూరాలకు పోటెత్తిన వరద

## 27 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల

## ఆల్మట్టికి ఇన్‌ఫ్లో లక్షా 25వేల క్యూసెక్కులు

## నారాయణపూర్ నుంచి 25 క్రెస్ట్ గేట్ల ఎత్తి లక్షా45వేలు క్యూసెక్కులు విడుదల

## పరుగుపరగునా శ్రీశైలానికి కృష్ణమ్మ పరవళ్లు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 21, ప్రభాతవార్త:** జూరాలకు ఎగువన కృష్ణా బేసిన్‌లో కురుస్తున్న భారీ వర్షాలతో జూరాలకు వరద పోటెత్తింది. జూరాల జలాశయానికి ఎగువన, అటు కర్ణాటకలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జూరాల జలశయానికి వరద నీరు వచ్చి చేరుతున్నది. ఆదివారం రాత్రి 10గంటలకు 27 గేట్లు ఎత్తి 103842 క్యూసెక్కులు దిగువకు వదిలారు. జూరాలలో పూర్తి స్థాయి నీటి మట్టం 9.657 టీఎంసీలకు గానూ ప్రస్తుతం 6.805 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. పవర్ హౌజ్‌కు 30,407 క్యూసెక్కుల నీటిని వదిలారు. జూరాల నుంచి భీమా లిఫ్ట్ -1కు 1300 క్యూసెక్కులు, ఎడమ కాలువ 870, కుడి కాలువకు 596 క్యూసెక్కులు, సమాంతర కాలువకు 300, నెట్టెంపాడు 1500క్యూసెక్కులు విడుదల చేశారు. ఉమ్మడి పాలమూరు వరప్రదాయినిగా కొనసాగుతున్న ప్రియదర్శిని జూరాల డ్యాంకు వరద రావడంతో జలకళను సంతరించుకున్నది. దీంతో ఉమ్మడి జిల్లా నుంచే కాకకుండా కర్ణాటక, ఆంధ్రా నుంచి పెద్ద ఎత్తున పర్యాటకులు తరలివస్తున్నారు. గేట్లు ఎత్తడంతో కృష్ణమ్మ పరవళ్లను చూసి తనివి తీరా ఆహ్లాదంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జూరాల డ్యాం వద్ద పెద్ద ఎత్తున పర్యాటకులు సందర్శకులు రావడంతో డ్యాంపై వాహనాల రాకపోకలకు కొంత ఇబ్బందులు ఏర్పడ్డాయి. దీంతో పోలీస్ అధికారులు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

**ఎగువన భారీ వర్షాలు..**

కర్ణాటకలోని ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతున్నది. దీంతో కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులకు భారీగా వరద వచ్చి చేరుతున్నది. ఎగువన ఉన్న ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులకు వరద పోటెత్తింది. కర్ణాటకలోని ఆల్మట్టి ప్రాజెక్టుకు భారీగా వరద చేరడంతో ఆల్మట్టి ప్రాజెక్టు గేట్ల ద్వారా దిగువకు నీటిని వదిలారు. నారాయణపూర్ ప్రాజెక్టుకు లక్షా 25వేల క్యూసెక్కుల వరద వచ్చి చేరడంతో ప్రాజెక్టు నుంచి 25గేట్లు ఎత్తి లక్షా 45వేల క్యూసెక్కులు దిగువకు వదిలారు. నారాయణపూర్ పూర్తి సామర్థ్యం 33.313టీఎంసీలు, కాగా ప్రస్తుతం 28.820టీఎంసీలుగా ఉన్నది. జూరాల నుంచి 27గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేయడంతో శ్రీశైలం డ్యాంకు భారీగా ఇన్‌ఫ్లో నమోదైంది. శ్రీశైలం జలాశయానికి 1,14,645 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. శ్రీశైలం జలాశయ నీటిమట్టం 885అడుగులు, 215.807 టీఎంసీలకుగానూ ప్రస్తుతం 822.90 అడుగులు, 42.7386 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది.



# ఏడోసారి బడ్జెట్ ప్రవేశపెడుతున్న నిర్మలమ్మ

## దివంగత ప్రధాని మొరార్జీ దేశాయి రికార్డు బ్రేక్!

**న్యూఢిల్లీ, జులై 21:** కేంద్ర బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అవుతున్నాయి. పార్లమెంటులో ఆర్థికసర్వేప్రవేశపెట్టిన తర్వాత మరుసటిరోజే అంటే 23వ తేదీ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈసందర్భంగా మహిళా ఆర్థిక మంత్రిమరోరికార్డును సాధించారు. వరుసగా ఏడోసారి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌నుప్రవేశపెడుతున్నారు. 2019 మే 30 నుంచి ఆర్థికమంత్రిగా ఉన్నారు. అదే ఏడాది మోడీ ప్రభుత్వం రెరండోసారి అధికారంలోకి వచ్చాక ఆమె తొలిసారి పూర్తి బడ్జెట్‌ప్రవేశపెట్టారు. తర్వాత వరుసగా 2020-21, 2021-22, 2022-23, 2023-24 సంవత్సరాల్లో బడ్జెట్‌లు అందించారు. ఎన్నికల సంవత్సరం కావడంతో ఫిబ్రవరి ఒకటిన 2024-25కి సంబంధించి ఓటాన్ బడ్జెట్‌ప్రవేశపెట్టారు. ఇపుడు పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నారు. వరుసగా ఆరుసార్లు బడ్జెట్ పెట్టిన ఆర్థికమంత్రిగా మురార్జీ దేశాయ్ పేరుమీదున్న రికార్డును సీతారామన్ అధిగమించారు. 1959-1964 మధ్య దేశాయ్ ఐదు పూర్తిస్థాయి బడ్జెట్‌లు ఒక తాత్కాలిక బడ్జెట్‌ను సభముందుంచారు. స్వాతంత్ర్యం వచ్చాక తొలి బడ్జెట్‌ను అప్పటి ఆర్థిక మంత్రి ఆర్కె షణ్ముఖం చెట్టి 1947 నవంబరు 26న ప్రవేశపెట్టారు.

సంఖ్యాపరంగా అత్యధిక సార్లు బడ్జెట్‌నుదేశాయ్‌ప్రవేశపెట్టారు. ప్రధానమంత్రి జవహర్‌లాల్‌నెహ్రూ, లాల్‌బహదూర్‌శాస్త్రి హయాంలో ఆర్థిక మంత్రిగా ఆయన మొత్తం పది బడ్జెట్‌లు సభముందుంచారు. 1959 ఫిబ్రవరి 28న ఆయన తన తొలిబడ్జెట్ ప్రవేశపెట్టారు. తర్వాత రెండేళ్ల పూర్తిస్థాయి బడ్జెట్‌లు తెచ్చారు. 1962,చ 19678, 1968, 1969 సంవత్సరాల్లో పూర్తిస్థాయి బడ్జెట్‌ను తెచ్చారు. అలా మొత్తం పది బడ్జెట్‌లు తెచ్చిన ఘనత మొరార్జీదేశాయ్‌దే. ఆతర్వాత మాజీ ఆర్థిక మంత్రి పి.చిదంబరం అత్యధికసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారు. 1996 మార్చి 19న అప్పటి ప్రధాని హెచ్‌డి దేవేగౌడ నేతృత్వంలో యుఎఫ్‌ప్రభుత్వంలో తొలిసారి కేంద్ర పద్దునుప్రవేశపెట్టారు.

2014లో కాంగ్రెస్‌నేతృత్వంలోని యుపిఎ సర్కార్‌లో మళ్లీ ఆర్థికమంత్రిగా ఉన్న ఆయన 2004 నుంచి 2008వరకూ వరుసగా ఐదు బడ్జెట్‌లు తెచ్చారు. ఆతర్వాత 2013, 2014ల్లోకూడా బడ్జెట్‌ప్రవేశపెట్టారు. ప్రణబ్‌ముఖర్జీ ఆర్థిక మంత్రిగా ఎనిమిదిసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ 1991నుంచి 1995 మధ్య అప్పటి ప్రధాని పీవీ హయాంలో ఐదుసార్లు బడ్జెట్ సభలో పెట్టారు. అలాగే బడ్జెట్‌ప్రసంగాల్లోకూడా నిర్మలాసీతారామన్‌దే రికార్డు 2020 ఫిబ్రవరి ఒకటిన బడ్జెట్‌ప్రవేశపెడుతూ 2.40 గంటలుప్రసంగించారు. రెండు పేజీలు మిగిలి ఉండగానే ఆమె తన ప్రసంగం ముగించారు. కాగా 1977లో తాత్కాలిక బడ్జెట్‌ప్రవేశపెడుతూ అప్పటి మంత్రి హీరూభాయ్ ముల్జీభాయ్‌పటేల్ కేవలం 800 పదాలు మాత్రమే చదివివినిపించారు. కాగా బడ్జెట్ తేదీలను కూడా 2017 ఫిబ్రవరినుంచి ఒకటో తేదీకి మార్చారు. దీనివల్ల మార్చి చివరినాటికి ఆమోదం లభించి ఏప్రిల్ ఒకటినుంచి అమలుకు వస్తుంది. కొత్త సంవత్సరం ప్రారంభం నాటికేకేటాయింపులు అమల్లుక్కి వస్తాయి. అంతకుముందు ఫిబ్రవరిచివరిరోజున ప్రవేశపెట్టడం వల్ల నిధులు అందుబాటులోకి రావడంలో జాప్యం జరుగుతుండేది.

# ఉప్పల్, నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పూర్తయ్యేనా?

## ఏడేళ్లుగా సాగుతున్న నిర్మాణం : ఇంకా సగం పనులు పెండింగ్

**హైదరాబాద్ (ఉప్పల్), జులై 21, ప్రభాతవార్త :** ఉప్పల్ నుంచి నారపల్లి వరకు నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులు నత్తనడక సాగుతున్నాయి. పనులు చేపడుతున్న కాంట్రాక్ట్ సంస్థ దివాళా తీయడంతో ఇటీవల కేంద్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ రద్దు చేసినట్లు ప్రకటించింది. దీనిపై రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సైతం మరో నెల రోజుల్లో పనులు కొత్త వారికి అప్పగిస్తున్నట్లు ప్రకటించారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పల్ నుంచి నారపల్లి వరకు కొత్తగా ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని 2018లో అప్పటి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ చేతుల మీదుగా పనులను ప్రారంభించారు. రామంతాపూర్ పబ్లిక్ స్కూల్‌లో లాంచనంగా పనులు ప్రారంభించి రెండేళ్లలో పూర్తి చేస్తామని అప్పట్లో ప్రకటించారు. అయితే ఈ పనులను ఎపికి చెందిన మాజీ ఎంపికి చెందిన గాయత్రి కన్‌స్ట్రక్షన్ సంస్థ దక్కించుకుంది. సుమారు 7 కి.మీ పరిధిలో నిర్మిస్తున్న ఈ కారిడార్ పనులను సుమారు రూ.600 కోట్లతో కేంద్ర రహదారుల మంత్రిత్వశాఖ నిర్మిస్తుంది. భూసేకరణ పనులు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టగా, నిర్మాణ పనులను కేంద్ర ప్రభుత్వం టెండర్ ద్వారా గాయత్రి



రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి గుంతలమయంగా మారిన రహదారి దృశ్యం.

సంస్థకు అప్పగించారు. అయితే ఆరేళ్ల గడిచినా పనులు నత్తనడనక సాగుతుండడంతో యాదాద్రి, వరంగల్ రహదారిలో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గాయంత్రి సంస్థ 25 శాతం తక్కువకు టెండర్లు దక్కించుకోగా, 2020 జులైలోనే పనులు పూర్తి చేయాల్సి ఉంది. మధ్యలో గుత్తెదారు సంస్థ దివాళ తీయడంతో పనులు ఆగిపోయాయి. దీంతో ప్రయాణికులకు కష్టాలు ప్రారంభం అయ్యాయి. ఇరుగ్గా ఉంటే ఈ రహదారిపై పిల్లర్లు మాత్రమే నిర్మించి వదిలివేశారు. కొంత దూరం వరకు మాత్రమే పైవంతెన పూర్తి చేశారు. వేల సంఖ్యలో వాహనాలు ప్రయాణించే ఈ రహదారి విషయంపై ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోకపోవడంతో స్థానికులు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. తాత్కాలిక మరమ్మతులతో అధికా రులు నెట్టుకునివస్తున్నారు తప్పా పూర్తి స్థాయిలో పను లు చేసేందుకు ఆసక్తి చూపడం లేదనే విమర్శలు వస్తున్నాయి. వర్షాలు కురిసిన సమయంలో ఈ రహదారిలో ప్రయాణం అంటేనే ప్రజలు హడలిపోతున్నారు.

**ప్రతి ఎన్నికల్లో పార్టీలకు ప్రచార అస్త్రం**

ఇటీవల జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని ప్రధాన పార్టీలు ఎలివేటెడ్ కారిడార్‌ను ప్రచార అస్త్రంగా వాడుకున్నారు. కాంగ్రెస్, బిజెపి, బిఆర్‌ఎస్ పార్టీలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం వల్లే పనులు ఆలస్యం అవుతున్నాయని బిఆర్‌ఎస్ నేతలు ఆరోపించగా, రాష్ట్ర ప్రభుత్వం సహకరించడం లేదని బిజెపి నేతలు విమర్శలు గుప్పించారు. బిఆర్‌ఎస్, బిజెపి ఇద్దరి వల్లే పనులు సాగడం లేదని కాంగ్రెస్ నేతలు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టినందున ఈ పనులను యుద్ధప్రాతిపధికన పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు. ఈ పనుల కారణంగా ఇప్పటి వరకు రోడ్డు ప్రమాదాలు జరిగి 30 మంది వరకు ప్రాణాలు కోల్పోయారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్ విషయంలో ఆలోచించి వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**నత్తనడకన సాగుతున్న పనులు**

ఉప్పల్, నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఆర్‌అండ్‌బి అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా ఈ రహదారిలో వర్షం నీటి కారణంగా గుంతలు ఏర్పడి ప్రయాణికులు నరకం అనుభవిస్తున్నారు.

రూ.600 కోట్లతో చేపట్టాల్సిన పనిని సుమారు రూ.430 నుంచి 450 కోట్లతో చేస్తామని ఎల్1గా నిలిచిన గాయత్రి సంస్థ ప్రభుత్వంతో అప్పట్లో ఒప్పందం చేసుకుంది. తక్కువ రేటుకు పనులు చేపట్టడంపై అప్పట్లోనే పలు కథనాలు వినిపించాయి. ప్రస్తుతం కాంట్రాక్ట్ సంస్థ దివాళా ప్రక్రియలో ఉండడంతో కేంద్ర ప్రభుత్వం ఇటీవల దీనిని రద్దు చేసింది. ఇంకా 58 శాతం పనులు పెండింగ్‌లో ఉండడంతో పనులు చేసేందుకు ఏడాదిన్నర గడువు పట్టే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఏది ఏమైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి కారణంగా ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి పనులు త్వరగా పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# ఆసియా కప్‌లో ఉమన్‌ఇండియా జైత్రయాత్ర

## యుఎఇ జట్టుపై 78 పరుగుల తేడాతో విజయం

**డంబుల్లా(శ్రీలంక), జులై 21:** మహిళల ఆసియాకప్‌లో భారత జట్టు విజయ యాత్ర కొనసాగుతోంది. తొలిమ్యాచ్‌లతోనే పాకిస్థాన్‌ను చిత్తుగా ఓడించిన వుమన్ ఇండియా ఆదివారం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌పై భారీ విజయం సాధించింది. టి20ల్లో రికార్డు స్కోరు కొట్టిన భారత్ 78 పరుగుల తేడాతో గెలిచింది. తొలుత కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ 66పరుగులుచేసింది. వికెట్‌కీపర్ రీచాఘోష్ 64 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచి అర్థశతకాలతో ఇద్దరూ చెలరేగారు.

దాంతో 201 పరుగులు చేసిన వుమన్ ఇండియా ఆ తర్వాత బౌలర్ల విజృంభణతో ప్రత్యర్థిని 123 పరుగులకే కట్టడిచేసింది. టి20ల్లో అత్యధిక స్కోరు చేసిన భారత్‌ర ఎండో విజయంతో గ్రూప్ ఏ విభాగంలో అగ్రస్థానంసాధించింది. 202 పరుగుల ఛేదనలో యుఎఇ 123పరుగులకే పరిమితం అయింది. దాంతో 78 పరుగుల తేడాతో భారత్ విజయం సాధించింది. భారీ



ఛేదనలో యుఎఇ ఓపెనర్ కెప్టెన్ ఇషా రజిత్ ఓజా 38 పరుగులుచేసి దూకుడుగా ఆడింది. ఓవైపు వికెట్లు పడుతున్నా భారత బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ భారీ షాట్లు ఆడింది. కవిష ఎగొడగే40 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచింది ఇద్దరూ కలిసి నాలుగో వికెట్‌కు 40పరుగులు జోడించారు. అయితే తనూజ కన్వర్ బౌలింగ్ ఓజాను స్టంపౌట్‌చేసినరీచా భారత శిబిరంలో సంతోషం నింపింది. ఆ తర్వాత దీప్తిశర్మ, రాధాయాదవ్ తలొక వికెట్ తీసి యుఎఇని మరింత కష్టాల్లోకి నెట్టారు. 20వ ఓవర్ ఆఖరి బంతికి రితికా రజిత్‌రనౌట్ కావడంతో టీమిండియా 78 పరుగుల తేడాతో విజయం సాధించింది.

టాస్ గెలిచిన యుఎఇ కెప్టెన్ ఇషా ఓజా భారత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. ఓపెనర్లు స్మృతి మంధాన(13), షెఫాలీ వర్మ (37)లు స్వల్ప స్కోరుకే ఔట్ అయ్యారు. కొద్దిసేపటికే దయలాన్ హేమతలత(2) ఆపద్భాధవురాలిపాత్రపోషించే జెమీమా రోడ్రిగ్స్(14)కే పెవిలియన్‌బాటపట్టారు. ఆ తర్వాత కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ ఇన్నింగ్స్ నిర్మించేబాధ్యత తీసుకుంది. రిచాఘోష్ 64 పరుగులుచేసి నాటౌట్‌తో కొనసాగింది. 19వ ఓవర్‌లో కెప్టెన్ రనౌట్ అయ్యాక రీచా మరింత రెచ్చిపోయింది. వరుసగా రెండు బౌండరీలతో తొలి టి20 అర్థశతకం బాదింది. ఆ తర్వాత రెండు బంతులను కూడా రీచా బౌండరీకి పంపించడంతో భారత్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 201 పరుగులుచేసి ప్రత్యర్థికి 202 పరుగుల లక్ష్యం విధించింది.


# ఆగస్టు 3న శిల్పకళా వేదికలో 'సాయి సేవా సంఘ్ ఆర్గనైజేషన్' 35వ వార్షికోత్సవం'




'హైదరాబాద్' నిరుపేద పిల్లలు, మహిళల సాధికారిత చదువుకోసం సాయి సేవాసంఘ్ సామాజిక సేవా సంస్థ 35వ వార్షిక వేడుకలను ఆగస్టు 3న మాదాపూర్ లోని శిల్పకాళావేదికలో సాయంత్రం 6గం.లకు టచింగ్ హార్ట్స్ పేరుతో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ నేపథ్యం గాయిని మంగ్లీచే ప్రత్యక్ష సంగీత కార్యక్రమం, సాయి సేవా సంఘ్‌లోని అనాథ విద్యార్థులచే అబ్బురపరిచే నవ దుర్గా నృత్య వేడుకను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి సీతక్క ముఖ్య అతిథిగా విచ్చేయడంతో పాటు అతిథులుగా జబర్దస్త్ ఫేం ఆటో రామ్‌ప్రసాద్, బుల్లెట్ భాస్కర్, నాటి నరేష్ విచ్చేయనున్నారు. టిక్కెట్స్ బుక్‌మై షోలో ఉన్నాయి. టెక్కెట్ల ద్వారా వచ్చే నిధులను ఆడపిల్లల చదువుకు ఉపయోగపడతాయని తెలిపారు.

ఈ సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని రామానాయుడు స్టూడియోలో సాయి సంఘ్ ఆర్గనైజేషన్, సింగర్ మంగ్లీ ప్రత్యేక్ష సంగీత వేడుకలకు సంబంధించిన పోస్టర్‌ను సింగర్ మంగ్లీ, బుల్లెట్ భాస్కర్, సాయి సేవాసంఘ్ ఆర్గనైజేషన్ నిర్వాహకులు విజయ లక్ష్మి వైస్ ప్రెసిడెంట్ సాయి సేవా సంఘం, అరుణ ప్రదీప్ సెక్రటరీ, సాయి గౌరీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, శ్రీవల్లి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాయి సేవాసంఘ్ నిర్వాహకులు అవకాశాలను అందించడం, వారి అభిరుచులను గుర్తించి అందుకు అనుగుణంగా వారిని ముందుకు కొనసాగించడం మా లక్ష్యం అని అన్నారు. భవిష్యత్తు భారత్ రూపకల్పనలో ప్రతి ఒక్కరూ తమతో కలిసి ముందుకు రావాలి కోరారు. ఈ కార్యక్రమం ద్వారా ఆడపిల్లల విజయగాథలను వివరించే - విజువల్ ప్రెజెంటేషన్‌లను ప్రదర్శించడం ద్వారా రాబోయే సంవత్సరాల్లో మా విజన్‌ను పంచుకోవడం ద్వారా జంట నగరాల్లో మా సంస్థ గురించి అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు.

సాయి సేవా సంఘ్ అనేది గత 35 సంవత్సరాలుగా నిరుపేద మహిళల అభ్యున్నతికి, గ్రామీణ ప్రాంతాలలో అల్పాదాయ వర్గాలకు చెందిన అనాథలు, నిరుపేదబాలికలకు నివాస సౌకర్యంతో పాటు ఉచిత విద్యను అందిస్తున్న సామాజిక సేవా సంస్థ. మహిళలు, బాలికలకు సాధికారత కల్పించడం, ఎంతో నిబద్ధతతో సమాజానికి సేవ చేసేందుకు ఉద్దేశించిన సంస్థ.







## 'ది రాయల్ చిల్డ్రన్స్ హాస్పిటల్ మెల్బోర్న్' చారిటీ కోసం సెలబ్రిటీ క్రికెట్ కార్నివాల్ సీజన్ 2 పోస్టర్ లాంచ్

టిసిఎ నిర్వహిస్తున్న సెలబ్రిటీ క్రికెట్ కార్నివాల్ సీజన్ 1 ఫిబ్రవరిలో నిర్వహించారు. అతి పెద్ద సక్సెస్ అవడంతో ఇప్పుడు సీజన్2ని నవంబర్‌లో నిర్వహిస్తున్నారు. 'ద రాయల్ చిల్డ్రన్ హాస్పిటల్ ' మెల్బోర్న్‌కి చారిటీ కోసం తెలుగు సినీ సెలబ్రిటీస్ ఈ క్రెట్ మ్యాచ్ ఆడుతున్నారు. ఈ సెలబ్రిటీ క్రికెట్ కార్నివాల్ సీజన్2కి సంబంధించిన సాఫ్ట్ పోస్టల్ లాంచ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ పోస్టర్ లాంచ్ కార్యక్రమంలో పౌండర్ సాయికృష్ణ, తెలుగు సినీ హీరోలు శ్రీకాంత్, తరుణ్, అశ్విన్‌బాబు, సుశాంత్, ఆది సాయికుమార్, సామ్రాట్, మ్యూజిక్ డైరెక్టర్ తమన్, ఆర్టిస్ట్ భూపాల్, ఓంకార్‌లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ, టిసి ఏ 2006లో స్థాపించారు. ఇలా సెలబ్రిటీ క్రికెట్ కార్నివాల్ ద్వారా క్రికెట్ మ్యాచ్ ఆర్గనైజ్ చేసి చారిటీ ద్వారా సహాయం అందిస్తున్న సాయికృష్ణకి మా అందరి తరఫున అభినందనలు.ఇంతమంది సెలబ్రిటీస్‌ని తీసుకెళ్లి ఆస్ట్రేలియాలో క్రికెట్ మ్యాచ్ ఆడించడం అంత ఈజీ కాదు. అలాంటిది సీజన్ 2 నిర్వహిస్తున్నారు. ఈ నవంబర్ 15, 16న జరిగే ఈ ఈవెంట్ సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు.

హీరోతరుణ్ మాట్లాడుతూ, సాయికృష్ణ ఈ సెలబ్రెటీ క్రికెట్ కార్నివాల్ చారిటీ కోసం ఆర్గనైజ్ చేయడం చాలా మంచి విషయం. ఇప్పటి వరకు ఏ చారిటీ మ్యాచ్ మనం ఓడిపోలేదు. ఈ సీజన్ 2 గెలిచి ట్రోఫీ లిఫ్ట్ చేస్తాం అని కచ్చితంగా చెప్తున్నాను అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ తమన్ మాట్లాడుతూ, మాకు ఉన్న స్ట్రేస్‌కి ఒక రిలీఫ్‌గా ఫీల్ అయ్యేది క్రికెట్ మ్యాచ్ ఈవింగ్ వర్క్ అయిపోయాక మేము అందరం కలుసుకునేది క్రికెట్ గ్రౌండ్‌లోనే . సీజన్ 1 లానే సీజన్ 2 కూడా అంతే సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాను.

హీరోసుశాంత్ మాట్లాడుతూ, శ్రీకాంత్,తరున్ చారిటీకోసం టిసిఏ తరఫున ఎప్పుడినుంచో క్రికెట్ ఆడుతున్నారు. సీజన్ 2కోసం వెయిట్ చేస్తున్నాను. సీజన్ 1లాగే సీజన్ 2 మంచి సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాను.

హీరో ఆదిసాయి మాట్లాడుతూ, ఫిబ్రవరిలో సీజన్ 1 ఆడాము. ఇప్పుడు సీజన్2కోసం వెయిట్ చేస్తున్నాం. నన్ను ఈ చారిటీ క్రికెట్ మ్యాచ్‌లో భాగం చేసినందుకు తరుణ్‌అన్నకు , శ్రీకాంత్ అన్నకు కృతజ్ఞతలన్నారు.

## 'పేక మేడలు'కు రీపీట్ ఆడియన్స్ వస్తున్నారు
### సక్సెస్‌మీట్‌లో నిర్మాత రాకేష్ వర్రే



క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్ సంస్థ నుంచి రాకేష్ వర్రే నిర్మాతగా వినోద్ కిషన్ హీరోగా అనూష కృష్ణ హీరోయిన్‌గా నీలగిరి మామిళ్ల దర్శకత్వంలో వచ్చిన సినిమా పేకమేడలు. ఉమెన్ ఎంపవర్మెంట్‌ని బేస్ చేసుకున్న సినిమా ఇది. చూసిన ప్రతి ఒక్కరు సినిమా చాలా బాగుందని ప్రశంసిస్తున్నారు. ప్రతి ఒక్కరూ సినిమా చూసే విధంగా రూ.100కే టికెట్లు రేట్లు ఉండడం సినిమాకి ప్లస్. ఈ సినిమాని తెలుగులో నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ ధీరజ్ మొగిలినేని రిలీజ్ చేశారు. ఈ సినిమా సక్సెస్ అయిన సంద్భంగా గ్రాండ్ సక్సెస్ మీట్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా దర్శకుడు నీలగిరి మామిళ్ల మాట్లాడుతూ, స్టార్టింగ్ నుంచి మీడియా ఇస్తున్న సపోర్ట్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు. సినిమా రిలీజ్ అయిన దగ్గరనుంచి 50 కాల్స్ పైన వచ్చాయి. చూసిన ప్రతి ఒక్కరు చాలా బాగుంది. మంచి ఎమోనల్ సినిమా తీశారు అని ప్రశంసించారు. ముఖ్యంగా ఆడవాళ్ళ నుంచి చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. సినిమా మొదలు పెట్టినప్పటి నుంచి ఎంతో సపోర్ట్ చేసిన మా నిర్మాత రాకేష్‌కి మాటీంకి కృతజ్ఞతలు తెలియజేసుకుంటు న్నాము. సినిమాని ఇంత సక్సెస్ చేసిన ప్రేక్షకులకు పాదాభివందనాలు అన్నారు.నిర్మాత రాకేష్ వర్రే మాట్లాడుతూ, దాదాపు రెండేళ్లు ఈ సినిమా పైన కష్టపడ్డాం. ఈ రోజు ఈ సక్సెస్ చూస్తుంటే ఎమోషనల్‌గా ఉంది. మంచి సినిమా కంటెంట్ ఉన్న సినిమా తీస్తే కచ్చితంగా ప్రజలు థియేటర్‌కు వస్తారు. నాకు ఎంతో సపోర్టుగా నిలిచిన అనూష, కేతన్ మార్కెటింగ్ టీం అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు. తెలుగు ప్రేక్షకులు మంచి సినిమా వస్తే మరోసారి నిరూపించారు. ఇలాంటి సక్సెస్ ఇచ్చిన ప్రేక్షకులకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను అన్నారు.

## కేన్సర్‌తో పోరాడుతున్న చిన్నారికి సర్‌ప్రైజ్ ఇచ్చిన అడవి శేష్



హీరో అడవి శేష్ మరోసారి తన గొప్ప మనసును చాటారు. మంచి మనసుతో స్పందించడంతో ఎప్పుడూ ముందుండే శేష్ ఇటీవల క్యాన్సర్‌తో పోరాడుతున్న చిన్న పాపతో రోజంతా సమయాన్ని గడిపారు.

ఇండస్ట్రీకి చెందిన ఒక సన్నిహిత వ్యక్తి ద్వారా ఈ చిన్ని అభిమాని గురించి తెలుసుకున్న శేష్, త్వరగా ఆమె కుటుంబ సభ్యులను సంప్రదించారు. వీడియో కాల్ స ద్వారా కనెక్ట్ అయ్యారు. చిన్నారి మెసేజ్‌లకు రిప్లైయ్ ఇచ్చారు. చిన్నారికోసం ఒక క్యూట్ సర్‌ప్రైజ్ ప్లాన్ చేశారు. ఒక హోటల్‌లో ఫ్యామిలీకోసం డే అవుట్‌ని ప్లాన్‌చేసి, అక్కడ చిన్నారిని కలిసి సర్ప్రైజ్ చేశారు. పాపతో రోజంతా సరదాగా ఆడుతూ గడిపారు. చిన్నిపాప, ఆమె కుటుంబ సభ్యులతో ఎప్పుడూ సన్నిహితంగా ఉంటున్న శేష్, అవసరమైనప్పుడు తన సపోర్ట్ ఉంటుందని చెప్పారు. కన్సల్టేషన్ కోసం హైదరా బాద్‌కు వచ్చినప్పుడు వారిని మళ్లీ కలుసుకున్నారు.శేష్‌కి డై- హార్డ్ ఫ్యాన్ అయిన ఆ చిన్నారి తన అభిమాన హీరోని కలవాలని చాలా కాలంగా కలలు కంది. ఆమె పరిస్థితి తెలుసుకున్న శేష్, ఆమె కలను నిజం చేయాలని నిర్ణయించుకున్నారు. స్క్రీన్‌మీదే కాదు, ఆఫ్‌స్క్రీన్‌లోనూ లార్జర్ దెన్ లైఫ్ హీరోగా తన గొప్ప మనసుని చాటారు శేష్.

## 'కంచర్ల' షూటింగ్ పూర్తి




ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచర్ల అచ్యుతరావు ఎస్ఎస్ఎల్‌వి క్రియేషన్స్ పతాకంపై ఒకేసారి ఎనిమిది సినిమాల నిర్మాణం చేపట్టడం తెలిసిందే. ఆయన కుమారుడు ఉపేంద్ర బాబు హీరోగా నటించిన తొలిచిత్రం ఉపేంద్రగాడి అడ్డా చక్కటి విజయాన్ని సాధించింది. కంచర్ల ఉపేంద్ర బాబు, హీరోగా నటిస్తున్న కంచర్ల సినిమా అఖరి సాంగ్ విశాఖ తోట్ల కొండ బీచ్‌లో షూటింగ్ జరుపుకోవడం తెలిసిందే.ఈ సందర్భంగా నగరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రొడ్యూసర్ కంచర్ల అచ్యుత రావు మాట్లాడుతూ, తమ కుటుంబ ఇంటిపేరు కంచర్ల టైటిల్‌తో ఈ సినిమా ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నాం అన్నారు. ఈ షెడ్యూల్‌తో సినిమా షూటింగ్ పూర్తి అయ్యిందని తెలిపారు. వచ్చేనెలలో విడుదల చేస్తామని తెలిపారు. సినిమా ద్వారా వచ్చే లాభాలలో తమ ట్రస్ట్ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. కంచర్ల తమ బ్యానర్‌లో మొదటి సినిమా అని గుర్తుచేశారు. కానీ, బడ్జెట్ పెంచి పెద్ద సినిమాగా మారడం వల్ల విడుదల ఆలస్యం అయ్యింది అన్నారు. హీరో ఉపేంద్ర, హీరోయిన్ మీనాక్షి, ప్రణతి అద్భుతంగా నటించారు. ఆగస్టు 15తరువాత సినిమా విడుదల చేస్తాం. పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. ఆర్ఆర్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగా నచ్చాయి అన్నారు. పిల్లల నుంచి పెద్దల వరకు మంచి కంటెంట్‌తో సినిమా నిర్మించాం. డైరెక్టర్ యాదవ్ కుమార్ ఈ సినిమా విమర్శకులకు గట్టిగా సమాధానం చెబుతారు అని స్పష్టం చేశారు. ఉపేంద్ర వైవిధ్యభరితంగా సినిమాలు చేస్తున్నారుఅన్నారు. ఉపేంద్ర బీ ఫార్మసీ, ఐపిసి 396, అనగనగా కథలో, వధ విక్రమ్ కేదాస్, సినిమాలు నిర్మాణంలో వున్నాయి. గుణశేఖర్ ఫొటోగ్రఫీ ఈ సినిమాకు మంచి ఎసెట్ అని కొనియాడారు.సాంకేతిక నిపుణులు అందరూ బాగా పనిచేశారు అన్నారు. ఈ సినిమా తప్పకుండా విజయవంతం అవుతుంది అన్నారు. త్వరలో ప్రి రిలీజ్ ఈవెంట్ మధురవాడలో నిర్వహిస్తాం.

హీరో ఉపేంద్రమాట్లాడుతూ, ఎస్ఎస్ఎల్‌సి క్రియేషన్స్ బ్యానర్‌లో ప్రొడక్షన్ నెంబర్-2గా కంచర్ల సినిమా చేస్తున్నామన్నారు. ఆఖరి షెడ్యూల్ సాంగ్స్‌తో 18 రోజుల్లో షూటింగ్ పూర్తిచేసుకున్నాం అని పేర్కొన్నారు. ఆగస్టులో చిత్ర ప్రధాన హీరోయిన్ మాట్లాడుతూ, ఈ చిత్రం అద్భుతంగా వచ్చింది అని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులని ఆకట్టుకుంటుంది అన్నారు.

డైరెక్టర్ యాదవ్‌కుమార్ మాట్లాడుతూ, తన చిత్రాల మాదిరిగానే కంచర్ల సినిమా కూడా మంచి సందేశం వుంటుందని అన్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులను ఈ సినిమా ఆకట్టుకుంటుందని అన్నారు. నిర్మాత అచ్యుతరావు కుటుంబం భూమల దానం నేపథ్యంలో రాసుకున్న కథతో సినిమా తెరకెక్కించాం అన్నారు. నటుడు సుమన్ ఇందులో హీరో ముత్తాత పాత్రలో చేశారు అన్నారు. జాయ్ ఘోష్ పాత్ర కూడా బాగా వచ్చిందని అన్నారు. సినిమాలో కంటెంట్ ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతుంది అని పేర్కొన్నారు.

## '35 - చిన్న కథ కాదు'
### స్పెషల్ గ్లింప్స్ రిలీజ్

ని వే ద ం ణ జు థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్‌లో నటించిన న్యూ ఏజ్ క్లీన్ ఎంటర్‌టైనర్. '35 - చిన్న కథకాదు' సురేష్ ప్రొడక్షన్స్, ఎస్ఒరిజినల్ స, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి నందకిషోర్ ఈమాని రైటర్ డైరెక్టర్. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషన్ కంటెంట్ చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ మేకర్స్ విశ్వదేవ్‌ను ప్రసాద్‌గా పరి చయం చేస్తూ ఒక స్పెషల్ గ్లింప్స్‌ని రిలీజ్ చేశారు. విశ్వదేవ్‌ను కెరింగ్ అండ్ రెస్పాన్స్‌బుల్ మిడిల్‌క్లాస్ ఫాదర్‌గా ప్రజెంట్ చేసిన ఈ గ్లింప్స్ చాలా ఇంట్రెస్టింగా వుంది. విశ్వదేవ్ రియలిస్టిక్ ఫెర్ఫార్మెన్స్ ఆకట్టుకుంది. క్యారెక్టర్ ఎసెన్స్‌ని అద్భుతంగా ప్రజెంట్ చేసిన గ్లింప్స్ చాలా క్యూరియాసిటీని పెంచింది. స్కూల్ ఎపిసోడ్స్ స్పెషల్ ఎట్రాక్షన్ క్లీన్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిం చేందుకు ఈ సినిమా సిద్ధమైంది.



పెళ్లి చూపులు,సమ్మోహనం, అంటే సుందరానికి తదితర చిత్రాలకు అద్భుతమైన సంగీతం అందించిన వివేక్‌సాగర్ ఈ చిత్రానికి మ్యూజిక్ అందించారు. ఆకాశం అంటే సుంద రానికి, సర్ఫీరా, కుబేరా తదితర చిత్రాలకు గ్రేట్ విజువల్స్‌తో మంచి పేరు తెచ్చుకున్న నికేత్ బొమ్మి ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫీని అందిస్తున్నారు.

విజు వల్స్ అప్పీల్‌ని యాడ్ చేస్తూ ప్రొడక్షన్ డిజైన్‌లను లతా నాయుడు నిర్వ హిస్తున్నారు. టి.సి ప్రసన్న ఎడిటర్.

'35 - చిన్న కథ కాదు" ఆగస్టు 15 న తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో ఒకేసారి విడు దల కానుంది. నటీనటులు : నివేదా థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్.

## 'ది బర్త్‌డే బాయ్' గురించి అందరూ మాట్లాడుకుంటున్నారు: నిర్మాత భరత్



రవికృష్ణ, సమీర్ మల్లా, రాజీవ్‌కనకాల,ప్రమోదిని, వాకామని, రాజా అశోక్, వెంకటేష్, సాయి అరుణ్, రాహుల్ ముఖ్యపాత్రల్లో నటించిన చిత్రం 'ది బర్త్‌డే బాయ్' ఈ చిత్రాన్ని బొమ్మ బొరుసా పతాకంపై ఐ.భరత్ నిర్మించారు. దర్శకుడి జీవితంలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా రూపొందిన ఈ సినిమా ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. మంచి మౌత్ టాక్‌తో, క్రిటిక్స్ అభినందనలతో సాగుతున్న ఈ చిత్రం థ్యాంక్స్ జరిగిన సందర్భంగా ..

నిర్మాత భరత్ మాట్లాడుతూ, ఈ సందర్భంగా నాకు సపోర్ట్ చేసిన నా స్నేహితులకు, నా ఫ్యామిలీకి థ్యాంక్స్. రాహుల్ మాచినేని అనే సూపర్ కెమెరామెన్ ఈ సినిమాకు దొరికారు. సంగీత దర్శకుడు ప్రశాంత్‌కు కూడా ఈ సినిమాతో మంచి పేరు వచ్చింది. కామన్ ఆడియన్స్ నుంచి చాలా మంచి స్పందన వస్తోంది. సింక్ సౌండ్ అనేది సినిమా విజయంలో ఎంతోకీలకంగా అనిపించింది. ఈ సినిమాలో నటించిన నటీనటులు కొత్తవారైన బాగానటించారు. రవికృష్ణ, రాజీవ్ కనకాల నటన గురించి మాట్లాడుకుంటున్నారు. అందరూ ఈ సినిమా థియేటర్‌లో చూసి ఎంజాయ్ చేయండి.

దర్శకుడు విస్కి మాట్లాడుతూ, ఈ సినిమా సక్సెస్ క్రెడిట్ నటీనటులదే. చిన్న సినిమా గురించి ఎవరూ మాట్లాడుకోరు. కానీ మా సినిమా మంచి బజ్ క్రియేట్ చేసింది.మీరు మౌత్‌టాక్ తెలుసుకుని సినిమాకు వెళ్లండి. సినిమా థియేటర్స్ తిరిగి స్పందన తెలుసుకుంటున్నాం. అందరూ చాలా బాగా తీశారు. అని మెచ్చుకున్నారు. నేను నావాస్తవ జీవితంలో జరిగిన ఈ సంఘటనను థియేటర్‌లో ఆడియన్స్‌కూడా ఫీల్ అవడంవల్లనే ఉద్దేశంతో సినిమాను చాలా సహజంగా ఇదొక కాన్సెప్ట్ ఫిలిం. ఇది అందరికీ రీచ్ అయ్యేలా చేయడానికి ప్రయత్నిస్తున్నాం. నిజాయితీగా ఈ సినిమా తీశాను. సొంతంగా విడుదల చేశాం. మీరు సినమా చూసి నలుగురికి చెప్పండి. ఎటువంటి నేపథ్యం లేకుండా అందరం కొత్తవాళ్లం కలిసి ప్రయత్నించాం. ఆడియన్స్ ఆదరిస్తున్నారు. తప్పకుండా చూడాలి చూసి మమ్మలను ఎంకరేజ్ చేయండి అని చిత్ర నటీనటులు తెలిపారు.

# సాగు పరికరాలు బతుకునిచ్చాయి !



**చదువుకుందామంటే కుదర్లేదు. తోడుంటాడనుకున్న భర్త తాగుబోతయ్యాడు. ఎలాగోలా ఇంటిని నెట్టుకొస్తుంటే ఆయన కాస్తా దూరమయ్యాడు. అలాంటప్పుడు ఇంకెవరైనా అయితే కుంగిపోతారు. కానీ రమ్య.. వ్యాపారవేత్తగా మారి, ఎందరికో స్ఫూర్తిగా మారింది.**

కేరళలోని పన్నియూర్ అనే గ్రామం రమ్యది. సంప్రదాయాలకు విలువిచ్చే కుటుంబం. పైగా ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రం. అయినా ఎలాగోలా ఇంటర్ దాకా నెట్టుకొచ్చింది రమ్య. డిగ్రీలోనూ చేరింది. కానీ ఇంట్లోవాళ్లు చదువు చాలని చెప్పి, పెళ్లి చేశారు. భర్త తాగుబోతని కొద్దిరోజుల్లోనే తెలిసింది. అయినా తట్టుకుంది. ఇద్దరు పిల్లలు, ఖర్చులకూ భర్త డబ్బులు ఇవ్వడం మానేశాడు. కడుపున పుట్టినవాళ్లు ఆకలి అని ఏడుస్తోంటే చూడలేక స్థానికంగా ప్లాస్టిక్‌ను వేరు చేసే సంస్థలో చేరింది. కడుపు నిండుతోంది అనుకుంటే భర్తకి క్యాన్సర్ అని తేలింది. చికిత్సకు వచ్చే రాబడి సరిపోకపోగా కొత్తగా అప్పులయ్యాయి. అంత చేసినా భర్త దక్కలేదు. కూలీ పనితో ఇల్లే గడపాలా.. అప్పులే తీర్చాలా అని అర్థం కాలేదామెకు. కానీ పిల్లల కోసం ధైర్యం కూడగట్టుకుంది. అప్పుడే 'కుటుంబశ్రీ' తరఫున ఊళ్లో బిజినెస్ కన్సల్టెంట్ ట్రెనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. అది ఆమెలోచనను మార్చింది. పని కోసం వెతకడం కాదు, తనే సొంతంగా ఏదైనా చేయాలన్న ఆలోచన కల్పించింది. స్వయం సహాయక సంఘం నుంచి రుణం తీసుకుని 'ఫార్మర్స్ ఎట్ లాగిన్' ప్రారంభించింది రమ్య. ఇదో వ్యవసాయ పనిముట్లను తయారు చేసే సంస్థ. ఈ ఊళ్లో కమ్మరి వృత్తి చేపట్టిన తొలి అమ్మాయి తను. అందుకే తొలిరోజుల్లో ఊళ్లో వాళ్ల నుంచి చాలా వ్యతిరేకత మొదలైంది. ఇది అమ్మాయిలు చేసే పని కాదన్నారు. అన్నీ తట్టుకొని నిలబడిందామె. నాన్న, తాతలు కమ్మరి వృత్తి చేసేవారు. సొంతంగా ఏం చేయాలన్నప్పుడు నాకు తట్టిన పని అదే. అందుకే దాన్ని ఎంచుకున్నా, సంప్రదాయ పరికరాలే! రైతుల ఇబ్బందులు తెలుసు కాబట్టి, వారికి అనుగుణంగా వాటిని తీర్చిదిద్దా. నాగళ్లు, సాగు పరికరాలు, కలుపు తీసేవి, విత్తన పరికరాలు వంటివెన్నో తయారు చేసి పక్క ఊళ్లకు అమ్మా. అందరికీ నచ్చడంతో ఊళ్లోని వాళ్లూ తీసుకోవడం మొదలు పెట్టారు. పిల్లలకు పెట్టడానికి రూ.10 లేని స్థితి నుంచి చిన్నదైనా సొంతంగా వ్యాపారం చేసుకునే స్థాయికి వచ్చా. ఇప్పుడు పిల్లల భవిష్యత్తుపై బెంగలేదు. తక్కువ ఖర్చులో ఆధునిక వ్యవసాయ పనిముట్లు చేయాలనే ఆలోచనలో ఉన్నా' అంటోన్న 27 ఏళ్ల రమ్యా ఎంతోమందికి స్ఫూర్తిదాయకమే కదూ!

# పేదలకు ఉచిత విద్య, వైద్యం అందిస్తూ..



**పుట్టిపెరిగిన ఊరికి ఏదైనా చేయాలన్నది భర్త కల. దానికి శ్రీకారం చుట్టేలోపే ఈ ప్రపంచాన్ని వీడారాయన. అప్పటిదాకా తనకు తోడూనీడగా ఉన్న భర్త అకాల మరణాన్ని తట్టుకోలేకపోయారామె. కానీ బాధపడుతూ కూర్చోవడం కంటే ఆయన సంకల్పానికి జీవం పోయడమే ముఖ్యమనుకున్నారు.** సేవాకార్యక్రమాలు చేపట్టడమే కాదు.. రూ.4.50 కోట్ల విరాళంతో పేదలకు వైద్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. వెలగపూడి విజయలక్ష్మి.

విజయలక్ష్మి స్వస్థలం యనమలకుదురు. ఏళ్ల క్రితమే విజయవాడలో స్థిరపడ్డారు. భర్త ఉమామహేశ్వరరావు చేయి తిరిగిన ఎలక్ట్రీషియన్. విజయవాడతోపాటు చుట్టుపక్కల 100 గ్రామాల్లో ఆయనకు మంచి పేరుంది. వ్యవసాయ బోర్ల మోటార్ల మరమ్మతులకు ఆయన్నే పిలిపించుకునేవారు. సొంత గ్రామానికి సరిగా వైద్య సేవలు అందట్లేదు. ఆసుపత్రి కట్టించి అక్కడి ప్రజలకు సాయపడాలి అనుకునే వారు ఉమామహేశ్వరరావు. ఇద్దరు పిల్లలూ అమెరికాలో స్థిరపడ్డారు. ఆయన పని నుంచి విరామం తీసుకున్నాక. ఆలోచనని ఆచరణలో పెట్టడానికి ఇదే మంచి సమయం అనుకున్నారాయన. తీరా ప్రయత్నం మొదలు పెడదాం అనుకుంటుండగా గుండెపోటుతో చనిపోయారు. ఆయన మరణాన్ని భార్య విజయలక్ష్మి తట్టుకోలేకపోయారు. భర్త ఆలోచనల్లోనే రోజంతా గడిపేవారు. మానసికంగా కుంగిపోయారు కూడా. భౌతికంగా ఎలాగూ దూరమయ్యారు. ఆయన ఆశయాన్నైనా బతికించాలి అనుకున్నారామె. ఇదే విషయాన్ని కొడుకులతో పంచుకున్నారు విజయలక్ష్మి. వాళ్లూ తమ మద్దతు తెలపడంతో సమాజసేవ చేయాలన్న నిర్ణయానికి వచ్చారామె. భర్త చనిపోయిన రెండు నెలలో వెలగపూడి ట్రస్టును ప్రారంభించారు. ఆపై యనమలకుదురులో ఆసుపత్రి నిర్మాణానికి ఏమేం కావాలో, ఎవరిని సంప్రదించాలో తెలుసుకుంటూ వచ్చారు. తొలి అడుగు స్థలం దగ్గరే సమస్య ఎదురైంది. సెంటు భూమి కనీసం రూ.20 లక్షలు పలికింది. ఎంత ప్రయత్నించినా అదీ ఊరికి దగ్గరగా దొరకలేదు. దీంతో ఊళ్లో ఉండే భర్త స్నేహితుడు సంగ నరసింహారావును సంప్రదించారు. ఆయన విషయాన్ని అప్పటి ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన గ్రామ సచివాలయం ఆవరణలోని ఖాళీ స్థలంలో 36 సెంట్ల భూమిని కేటాయించడంతోపాటు కట్టబోయే ఆసుపత్రిని వైద్య, ఆరోగ్య శాఖ నుంచి పట్టణ ఆరోగ్య కేంద్రంగానూ మంజూరు చేయించారు. అలా ఏడాది క్రితం ఆసుపత్రికి శంకుస్థాపన జరిగింది. ఇటీవలే నిర్మాణమూ పూర్తయ్యింది. తాజాగా వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్యే బోడే ప్రసాద్‌ల ఆధ్వర్యంలో ప్రజలకు అందుబాటులోకీ వచ్చింది. దీని నిర్మాణానికి విజయలక్ష్మి రూ.4.50 కోట్లు విరాళంగా ఇచ్చారు. విజయలక్ష్మి ప్రయత్నంతో పది పడకల ఆసుపత్రి వైద్యాధికారి, స్టాఫ్‌నర్సులు, అయిదుగురు ఏఎన్ఎమ్‌లు, 28 మంది ఆశావర్కర్లు ప్రజలకు అందుబాటులోకి వచ్చారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వైద్యపరికరాలను ఆసుపత్రి కోసం తెప్పించారు. ఆవరణ చుట్టూ పచ్చదనానికీ ప్రాధాన్యమిచ్చారు. యనమలకుదురులో దాదాపు 50 వేల మంది జనాభా ఉంటే వీరిలో 80 శాతం పేదలే. గతంలో వీరంతా వైద్యసేవలకోసం పది కి.మీ. దూరంలోని పెనమలూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాల్సి వచ్చేది. ఆసుపత్రి రాకతో ఊరికి ఆ బాధలు తప్పాయి. మాదీ మధ్య తరగతి కుటుంబమే. మావారు కష్టజీవి. స్వగ్రామానికి ఏదైనా చేయాలన్న ఆయన తపనని మా పెళ్లైన తొలినాళ్లలోనే గమనించా. మా పిల్లలిద్దరూ మెరిట్‌పైనే చదువుకొని స్థిరపడ్డారు. వారి అండతో మావారి ఆశయం పూర్తిచేయడం ఆనందంగా ఉంది అంటున్నారు విజయలక్ష్మి. అంతేకాదు, భర్తపోయిన రెండేళ్లలో ఊళ్లోని దేవాలయానికీ రూ.1.70కోట్లు విరాళమిచ్చారు. హైదరాబాద్‌లోని ఓ అనాథాశ్రమంలోని పదిమంది ఇంటర్ విద్యార్థులను దత్తత తీసుకున్నారు. ఇప్పుడు వాళ్ల ఇంజినీరింగ్‌లో చేరారు. చదువే మనిషి స్థితిగతులను మారుస్తుందని నమ్ముతారామె అందుకే ప్రతిభగల పేద విద్యార్థులను మరింత మందిని ఉన్నతంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్నీ పెట్టుకున్నారు విజయలక్ష్మి.

# సువాసన రోజ్‌మేరీ !



**సన్నటి ఈనెల్లాంటి ఆకులతో.. గాఢమైన పరిమళాన్ని పంచే మొక్క రోజ్‌మేరీ. మధ్యధరా వంటకాల్లో ఎక్కువగా వాడేఈ ఆకులకు, కొమ్మలకు ఆరోగ్య ప్రయోజనాలెక్కువట. అందుకే వీటితో చేసే హెర్బల్‌టీ తాగమంటున్నారు పోషకాహార నిపుణులు.**

★ తాజా రోజనమేరీ ఆకులతోపాటు ఎండిన వాటతో టీ తయారు చేసుకుని తాగొచ్చు. ఇందులోని యంటీ ఆక్సిడెంట్లు, ఫాలీఫెనాల్స్.. జీర్ణశక్తికి తోడ్పడి ఎంజైమ్‌ల ఉత్పత్తిని ప్రేరేపిస్తాయి. అజీర్తి, ఉబ్బరం, గ్యాస్ వంటివి అదుపు చేస్తాయి. జీవక్రియల్ని వేగాన్ని పెంచుతాయి. అంతేకాదు, అతిగా తినే అలవాటుతో పాటు బరువుని తగ్గించే గుణాలూ దీనికి ఉన్నాయి. ★ రోజ్‌మేరీలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా వీటిల్లోని రోస్మరినిక్ యాసిడ్, కార్నోసిక్ యాసిడ్ చాలా శోక్తిమంతమైనవి. ఇవి శరీరానికి హానికలిగించే ఫ్రీరాడికల్స్‌తో పోరాడతాయి. దాంతో వ్యాధుల ముప్పు తగ్గుతుంది. ఈ మూలికా మొక్కలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అధికం. ఒంట్లోనివాపుల్నీ, కీళ్లూ, కండరాల నొప్పుల్ని తగ్గించే సుగుణాలు ఇందులో ఉన్నాయి. నొప్పుల్నీ నియంత్రిస్తాయి. ★. మనసు అలజడిగా ఉన్నప్పుడో, పని ఒత్తిడితో అలసటగా అనిపించినప్పుడో ఓ కప్పు రోజ్‌మేరీ చాయ్ తాగి చూడండి. ఎంత హాయిగా ఉంటుందో! ఇందులో పుష్కలంగా ఉండే థయామిన్ నరాల పనితీరుని మెరుగుపరు స్తుంది. హాయిగా నిద్రా పడుతుంది.

# ఆ అమ్మలకు వరం

అద్దెగర్భం ద్వారా బిడ్డను పొందినా..తమ బిడ్డ ఆలనాపాలనా చూసుకోవాలని కలలుకంటారు తల్లిదండ్రులు. వీరు ప్రభుత్వోద్యోగులైతే, వారికి ప్రసూతి సెలవులు మంజూరు చేసే నియమం గత 50 ఏళ్లుగా లేదు. తాజాగా చేసిన ఓ సవరణ ఇప్పుడు వాళ్ల పాలిట వరమైంది.

సరోగసీ ద్వారా పిల్లలను కోరుకునే తల్లిదండ్రులను కమిషన్ పేరెంట్స్ అని పిలుస్తారు. అలా ఈ తల్లిదండ్రులకు కూడా ఇకపై ప్రసూతి సెలవులున్నాయి. ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ మంత్రిత్వ శాఖ జారీ చేసిన నోటీసు ప్రకారం చైల్డ్ కేర్ లీవ్‌తో కూడిన కమిషన్ మదర్‌కు 180 రోజులు ప్రసూతి సెలవులు, ఆ కమిషన్ తండ్రికి 15 రోజుల పితృత్వ సెలవు మంజూరైంది. అయితే ఈ సవరణకు ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమే అర్హులు అవుతారు. ఇప్పటి వరకు అద్దె గర్భంద్వారా బిడ్డను కన్న ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు మంజూరు చేసే నిబంధన లేదు. తాజాగా చేసిన ఈ సవరణతో కమిషన్ కపుల్‌కు ఉపశమనం అందింది. అలాగే సరోగసీ ద్వారా పుట్టిన బిడ్డకు కమిషన్ తండ్రి తన పితృత్వ సెలవును ప్రసవించిన ఆరునెలల వ్యవధిలో వినియోగించుకోవాల్సి ఉంటుంది. సరోగసీని ఎందుచుకునే మహిళలు సహజంగా ప్రసవించే వారితో సానమైన ప్రసూతి ప్రయోజనాలను పొందే అవకాశాన్ని ఈ సవరణ అందించింది. అలాగే ప్రసుత్తం ఉన్న నిబంధనల ప్రకారం-మహిళ, ఒంటరి ప్రభుత్వోద్యోగులైన మగవారు తమ మొత్తం పదవీ కాలంలో 730 రోజుల వరకు పిల్లల సంరక్షణ సెలవు తీసుకోవచ్చు. తమ ఇద్దరి పిల్లల విద్య, అనారోగ్యం వంటి వివిధ అవసరాల కోసం ఈ సెలవులను వినియోగించుకోవచ్చు.



# ప్రకృతిలోంచి వచ్చిన ప్రకృతి

కాయలూ, పండ్లూ.. సహజంగానే బోలెడంత అందంగా ఉంటాయి. వాటిని ఇంకాస్త అందంగా పేర్చి, చిన్నచిన్నగా కత్తిరించి.. చెట్టుచేమలుగా, బుజ్జి జీవాలుగా తీర్చిదిద్దితే.. వారెవా.. ఎంత సొగసు, సోయగం! ప్రకృతిలోంచి వచ్చిన ప్రకృతిని చూసి ఆనందించండి.





























# మసాజ్ మంచిదే !

ముఖం మీద స్క్రబ్ రాసుకోవటం మంచిదే. దీనివల్ల మృత కణాలు తొలగి పోతాయి. ముఖ్యంగా దుమ్ము, ధూళి కారణంగా ముఖం మీద అట్టకట్టిన ట్లుంది. దీనివల్ల సిబం ఉత్పత్తి అయి చర్మం జిడ్డుగా మారి రకరకాల సమస్యలు వస్తాయి. అందుకే స్క్రబర్స్‌తో ముఖాం రుద్దుకోవాలి. స్క్రబ్ చేసే ముందు కచ్చితంగా ముఖాన్ని గోరు వెచ్చటి నీటితో కడిగేయాలి. ఆ తర్వాత మెత్తని టవ్‌లో తుడుచుకోవాలి. ఇలా స్మూత్‌గా ఉన్నప్పుడే స్క్రబ్ చేసుకోవాల్సి ఉంటుంది. బొబ్బాయి స్క్రబ్, గ్రీన్ టీ స్క్రబ్, కోకనట్-నిమ్మ స్క్రబ్, కుకుంబర్ మింట్ స్క్రబ్. లాంటి చల్లని స్క్రబ్స్ మాత్రమే ముఖం మీద అప్లై చేయాలి. ఇలా చేయటం వల్ల చర్మం చల్లగా ఉంటుంది. స్క్రబర్స్‌తో మరీ గట్టిగా చర్మాన్ని రుద్దుకూడదు.

# ధనార్జన పరమావధిని తెలిపే గీత



భాగవతం ఏకాదశ స్కందంలో ఉంది భిక్షుగీత. శ్రీకృష్ణుడు ఉద్ధవగీత బోధిస్తుండగా మధ్యలో ఉద్ధవుడ డిగిన ప్రశ్నలకు సమాధానంగా భిక్షుగీతను వినిపించాడు. జీవితమంతా ధనార్జనలోనే గడిపి లోభిగా మిగిలిపోయాడు భిక్షుకుడ. తర్వాత ఆత్మావలోకనం ప్రారంభించి ఆత్మ స్వరూపాన్ని గ్రహించి శ్రీకృష్ణ భక్తుడిగా మారిపోయాడు. అప్పుడతనికి అసలైన శత్రువు ధనమేనని జ్ఞానోదయమైంది. తనకోసం తాను ఖర్చు పెట్టనివాడు లోభి అవుతాడు. ఆ విషయంలో తాను పరమలోభినన్న విషయం అర్థమైంది. దానధర్మాలు చెయ్యని కారణంగా మారనానంతరం నరకానికే పోతాననుకున్నాడు. పీనాసితనం కుష్టురోగం లాంటిది, అది సుగుణాలను హరించి, కీర్తిని నశింపచేస్తుంది. మనిషి శ్రమించి సంపాదిస్తున్నాడు. దాన్ని వృద్ధిచేయడానికి, కాపాడటానికి కష్టపడతునానడు. ఖర్చు చేసేందుకు అనుభవించడానికి ఆలోచిస్తున్నాడు. తన సంపదను ఎవరైనా దొంగిలిసానతరేమోనని భయపడుతున్నాడు. అలా నిరంతరం శ్రమ, భయం, చింతలతో పోరాటం చేయాల్సి స్తోందని భిక్షుకుడు ఆత్మవిమర్శ చేసుకున్నాడు. దొంగ తనం, హింస, అసత్యం, కామం, క్రోధం, గర్వం, అహంకారం, వైరం, అవిశ్వాసం, స్పర్ధ, అంపటత్వం, జూదం, మద్యపానం-ఇవన్నీ ధనార్జనవల్లేనని భిక్షుకుడు గుర్తించాడు. ధనానికి ఎంత దూరంగా ఉంటే మనిషి అంత సుఖపడగలడని, అది బంధు మిత్రులను దూరం చేయడానికి శత్రువులుగా మారుతూన్నరని అనుకున్నాడు. లోభత్వం చూపడానికి తల్లిదండ్రుల కనికరింపు కరువైంది. భార్యాపుత్రులు మాట్లాడటం మానేశారు. సోదరులు దూరంగా వెళ్లిపోయారు.

ఆధ్యాత్మికం

# పిల్లలకు పంచుకోవడం నేర్పించాలి

**ఎంతో ఇష్టంగా ఆడుకొనే తన బొమ్మను చింటూ మరెవ్వరికీ ఇవ్వడు. కానీ.. పక్కింటి రాహుల్ కారు కావాలని పేచీ పెడుతుంటాడు. పిల్లలు చిన్నప్పటి నుంచి తమవద్ద ఉన్నదాన్ని తోటివారితో పంచుకోవడానికి ఇష్టపడుతూన్నరా లేదా.. తల్లిదండ్రులు గుర్తిస్తుండాలి.** ఎందుటివారి నుంచి తీసుకోవడమే కాకుండా తనవద్ద ఉన్న దాన్నివ్వడం కూడా నేర్పించాలి. లేదంటే ఇది భవిష్యత్తులో వారి వ్యక్తిత్వ లోపమయ్యే ప్రమాదం ఉంది.



పిల్లలు తమ బొమ్మలతో ఇతర పిల్లలనూ ఆడుకోనివ్వాలని చెబితే ఒప్పుకోకపోవచ్చు ఈ అలవాటు రావాలంటే తగిన వాతావరణాన్ని తల్లిదండ్రులు కల్పించాలి. నలుగురైదుగురిని బృందంగా ఒకచోట ఆడుకునేలా ప్రోత్సహించాలి. ఆ సందర్భాన్ని వేదికగా తీసుకున్న ఒకరి బొమ్మలను మరొకరు కలిసి పంచుకోవడమెలాగో నేర్పించాలి. అందరం ఒక్కటే అనే భావన వచ్చేలా చేయాలి. దీంతె తనకెంతో ఇష్టమైన బంతి లేదా కారు బొమ్మను మరొకర పిల్లాడు తీసుకెళ్లి పోతాడేమో అనే భయం నెమ్మదిగా వారిలో దూరమవుతుంది. ఆవతలివాడి వల్ల ఉన్న అందమైన బొమ్మ తన వద్ద లేదనే అసూయా తగ్గుతుంది. ఇతరుల వస్తువులను తీసుకవోడమే కాదు.. తన బొమ్మల్ని వారితో పంచుకునే అలవాటూ ఏర్పడుతుంది.

**సరదా ప్రాజెక్టులు..** ఇంట్లో లేదా మైదానంలో అందరూ కలిసి ఆడుకునేటప్పుడు బాబు చేతిలో అందరికీ సరిపడా బిస్కెట్లో, చాక్లెట్లో ఇచ్చి అందరికీ సమానంగా పంచమన్నాలి. అది వారిలో ఐకమత్య భావనను తెస్తుంది. ఎదుటివారికి ఏదైనాఇచ్చినప్పుడు కలిగే సంతోషం వారికర్థమవుతుంది. పిల్లలందరినీ ఒక చోటచేర్చి క్లే బొమ్మలు వేసిసరంగులేయడం చిత్రలేఖనాలు గీయడం వంటి ఆర్ట్ ప్రాజెక్టులను సరదాగా చేయించాలి. సమష్టిగా చేయించే తోటపని వారి మధ్య స్నేహ బంధానాన్ని పెంచుతుంది. సాయం చేస్తూ .. స్నేహితులతో ఆటవస్తువులు పంచుకోవడమే కాదు తెలియని వారికి సాయం చేయడమెలాగో కూడా బాల్యం నుంచే నేర్పాలి. నెలకోసారైనా అనాథాశ్రమాలకు తీసుకెళ్లి ఆ పిల్లలను పరిచయం చేయాలి. ప్రత్యేక దినాల్లో వారికి కానుకలిచ్చేలా ప్రోత్సహించాలి. ఈ అలవాటు కష్టంలో ఉన్నవారికి సాయం చేయాలనే ఆలోచనలకు చిన్నవయసులోనే బీజం పడేలా చేస్తుంది. ఇచ్చిపుచ్చుకోవడం ద్వారా దక్కే ఆనందం ఎలా ఉంటుందో కూడా తెలుసుకోగలుగుతారు.

# వీగన్ గుడ్డు !

**ప్రతి ఏడాదీ కొన్ని ఫుడ్ ట్రెండ్స్ మనల్ని పలకరిస్తుంటాయి కదా!** అలా ఈ సంవత్సరం వచ్చిన వాటిల్లో వీగన్ గుడ్డు ఒకటి. వంటకాల్లో గుడ్డుకు ప్రత్యామ్నాయంగా ఈ వీగన్ వాటిని వాడుతున్నారు. పోషకాలు కూడా అదే స్థాయిలో అందుతాయి. సాధారణ గుడ్లు తినడానికి ఇష్టపడని వారికి రెస్టరంట్లలో ఈ వీగన్ గుడ్లని ఇప్పటికే ప్రత్యా మ్నాయంగాం వాడుతున్నారు. కోళ్లతో గుడ్డు పెట్టించేందుకు హార్మోన్లని వాడటం, యాంటీబయాటిక్‌లు ఉపయోగించడం, ఈకొలి బ్యాక్టీరియా విస్తరాంచడం, పర్యావరణానికి చేటు వంటి కారణాలతో చాటామంది సాధారణ గుడ్లకి దూరమవుతున్న వేళ ఈ వీగన్ గుడ్లకి ప్రాధాన్యం పెరుగుతోంది. జస్ట్ ఎగ్, జీరోఎగ్, వీగన్ ఎగ్ వంటి సంస్థలు ఈ ఉత్పత్తులని అందిస్తున్నాయి. టోఫు, అవిసె గింజలు వంటి వాటితో వీటిని చేస్తున్నారు వినియెగించుకోవడమూ తేలిక.





# భారీ ఆధిక్యంలో ఇంగ్లండ్

## టెస్ట్‌లో వెస్టిండీస్‌పై 243 స్కోర్

**ఢిల్లీ:** వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో టెస్టులో మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ తమ రెండో ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 248 పరుగులు చేసింది. హ్యారీ బ్రూక్ 78 బంతుల్లో 71 పరుగులు, 8 ఫోర్లుతో నాటౌట్‌గాను, బెక్ డకెట్ 92 బంతుల్లో 76 పరుగులు, 11 ఫోర్లు, ఒలి పోప్ 67 బంతుల్లో 51 పరుగులు, 6 ఫోర్లుతో అర్థ సెంచరీలు సాధించగా, జో రూట్ 33 పరుగులతో రాణించాడు. అంతకు ముందు వెస్టిండీస్‌కు తొలి ఇన్నింగ్స్‌లో 41 పరుగుల ఆధిక్యం లభించింది. ఓవర్ నైట్ స్కోరు 5 వికెట్ల నష్టానికి 351 పరుగులతో ఆట కొనసాగించిన విండీస్ 457 పరుగులకు ఆలౌట్ అయింది. జోషువా డి సిల్వా 122 బంతుల్లో 82 పరుగులు, 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో విధ్వంసం సృష్టిస్తూ నాటౌట్‌గా నిలిచాడు. ఇక షామర్ జోసెఫ్ 27 బంతుల్లో 33 పరుగులు, 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో దూకుడుగా ఆడాడు. వీరిద్దరూ 10వ వికెట్‌కు 78 బంతుల్లో 71 పరుగులు జోడించడం విశేషం. ప్రస్తుతం ఇంగ్లండ్ 207 పరుగులతో ముందంజలో ఉంది.

# భారత్ ఫుట్‌బాల్ కొత్త కోచ్‌గా మార్వెజ్



ఢిల్లీ: భారత్ ఫుట్‌బాల్ నూతన కోచ్‌గా స్పెయిన్‌కు చెందిన మనాలో మార్వెజ్ ఎంపికయ్యాడు. ఇప్పటి వరకూ కోచ్‌గా ఉన్న ఇగోర్ స్టిమాక్ వివాదాస్పద వ్యవహారంతో ఆ పదవి నుండి ఇటీవల నిష్క్రమణ తర్వాత అతని స్థానాన్ని అఖిల భారత్ ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఐఎఫ్‌ఎఫ్) మార్వెజ్‌తో భర్తీ చేసింది. ప్రస్తుతం గోవా ఫుట్‌బాల్ క్లబ్‌కు కోచ్‌గా కొనసాగుతున్న మార్వెజ్‌కు ఫుట్‌బాల్ కోచింగ్‌లో అపార అనుభవం ఉంది. దీంతో ఈ మేరకు అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య సమావేశమై కొత్త కోచ్ నిర్ణయాన్ని తీసుకుంది. ఈ నేపథ్యంలో మార్వెజ్ కొత్త కోచ్‌గా నియమిస్తున్నట్లు ఫుట్‌బాల్ సమాఖ్య ప్రకటించింది.

# అమెరికన్ ఇంటర్నేషనల్స్‌లో సాజిదాకు స్వర్ణం, రజతం



ఢిల్లీ: పాన్ అమెరికన్ ఇంటర్నేషనల్ మాస్టర్స్ గేమ్స్‌లో తెలంగాణకు చెందిన షేక్ సాజిదా స్వర్ణంతో సమా రజతంతో మెరిసి భారత్‌కే గుర్తింపు తెచ్చింది. క్లీవ్‌ల్యాండ్ యూనివర్సిటీ వేదికగా జరుగుతున్న పాక్ అమెరికన్ ఇంటర్నేషనల్ మాస్టర్స్ గేమ్స్‌లో సాజిదా తెలంగాణ ప్రతిభను చాటిచెప్పింది. మహిళల 100 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్ విభాగంలో బరిలోకి దిగిన సాజిదా 3:31:54 సెకన్ల టైమింగ్‌తో పసిడి పసిడి పతకాన్ని సొంతం చేసుకుంది. ఇదే జోరును కొనసాగిస్తూ 100 మీటర్ల ఫ్రీస్టయిల్ రేసులో సైతం సాజిత 01:44:43 సెకన్లతో కాంస్య పతకాన్ని తన ఖాతాలో వేసుకుంది. పాన్ అమెరికా గేమ్స్‌లో పతకాలు సాధించిన సాజిదా దేశ ఖ్యాతిని, గౌరవాన్ని ఇనుమడింప చేసింది.

# కెప్టెన్సీలు, ప్లేయర్లు ఔట్

## కన్ఫ్యూజన్‌లో టీమిండియా

### లక్నోకు రోహిత్, చెన్నైకి పంత్

### టీమ్‌ల్లో అనూహ్య పరిణామాలు

### మెగా వేలానికి ఫ్రాంచైజీలోనూ భారీ ఛేంజ్



**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 ప్రపంచ కప్-2024 గెలిచి ఇంకా ఒక నెల కూడా గడవ లేదు. కెప్టెన్సీ, ప్లేయర్ల ఎంపికకు సంబంధించిన సమస్యలు మళ్లీ భారత్ క్రికెట్ జట్టుల్లో తలెత్తుతున్నాయి. ఇదే సమయంలో దాని ప్రభావం ఐపీఎల్-2025కు సంబంధించిన మెగా వేలానికి ముందు ఫ్రాంచైజీల్లోనూ చోటు చేసుకుంటోంది. టీమిండియాకు కొత్త కోచ్ గౌతం గంభీర్ రాకతో శ్రీలంక టూర్‌కు జట్టు ప్రకటనలో తీసుకున్న నిర్ణయాలతో అనేక ఫ్రాంచైజీల కెప్టెన్సీ లో ఏక కాలంలో భారీ మార్పులు సంభవించనున్నాయి. హార్థిక్ పాండ్యా స్థానంలో సూర్యకుమార్ యాదవ్‌ను టీ 20 జట్టుకు కెప్టెన్‌గా నియమిం చడంతో భారత్ క్రికెట్ రంగంలో అనూహ్య పరిణామాలకు దారితీస్తోంది. అన్నింటికంటే ముఖ్యమైన విషయం దీని ప్రభావం కేవలం టీమిండియాపైనే కాకుండా వచ్చే ఏడాది జరగనున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజనులో కూడా కెప్టెన్సీలో మార్పులు కనిపించబోతున్నాయి. ఇందులో సూర్యకుమార్ యాదవ్, రోహిత్ శర్మ, రిషబ్ పంత్ గురించి ఎక్కువగా చర్చించు కుంటున్నారు. కెప్టెన్సీకి సంబంధించిన అన్ని రచ్చలకు కారణం గత సీజనులో గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ హార్థిక్ పాండ్యా అకస్మాత్తుగా తన పాత జట్టు ముంబై ఇండియన్స్‌కు తిరిగి రావడమే అందరినీ ఆశ్చర్యపరచింది. దీని తర్వాత ఫ్రాంచైజీ యజమానులు జట్టు అంత్యత విజయవంతమైన కెప్టెన్ రోహిత్ శర్మను తొలగించి హార్థిక్‌కు నాయకత్వాన్ని అప్పగించారు. అప్పటి నుండి రోహిత్, హార్థిక్ మధ్య సంబంధాలు క్షీణించాయి. సూర్యకుమార్ యాదవ్ వంటి స్టార్ ఆటగాడు కూడా కోపంగా ఉన్నాయి. ఇవి కాకుండా లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ కెఎల్ రాహుల్, దాని యజమాని సంజీవ్ గోయంకా వివాదాస్పద మార్పులను ప్రస్తావించడంతో భారత్ క్రికెట్‌లో గందరగోళం నెలకొంది. ఇక టీమిండియా సారథ్యంలో రోహిత్ శర్మ వరల్డ్ కప్‌ను గెలుచుకున్నాడు. అయితే అతనిని పక్కనపెట్టి సూర్యకుమార్‌ను టీమిండియా కొత్త టీ 20 కెప్టెన్‌గా నియమించారు. దీంతో వచ్చే సీజన్‌కు ముందే భారీ మార్పులకు అవకాశం ఏర్పడుతోంది. తాజా పరిణామాల తర్వాత వారి దృష్టి రోహిత్, సూర్యకుమార్‌పైనే ఉంది. ముంబై కెప్టెన్సీ నుండి తొలగించిన తర్వాత రోహిత్ జట్టులో ఉంటాడా లేక టీమిండియా కెప్టెన్సీ వచ్చిన తర్వాత సూర్య ముంబై జట్టులో హార్థిక్ కెప్టెన్సీలో ఆడతాడా లేదా అనేదానిపై సందిగ్ధత నెలకొంది. రోహిత్, సూర్య ముంబైతో విడిపోవాలనుకుంటే లక్నో సూపర్ జెయింట్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ వంటి జట్లు వారిని కొనుగోలు చేసే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. అయితే నైట్ రైడర్స్ విన్నింగ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌ను తొలగించే నిర్ణయం ఎంత వరకూ సరైనది అనేది పెద్ద ప్రశ్న. ఈ రెండు ఫ్రాంచైజీలే కాకుండా, ఢిల్లీ క్యాపిటల్స్ కూడా ఈ రేసులో చేరే ఆలోచన చేస్తోంది. ఫ్రాంచైజీ ప్రస్తుత కెప్టెన్ రిషబ్ పంత్ పట్ల సంతృప్తి లేదని, అతనిని కొనసాగించడం లేదా విడుదల చేయడం గురించి చర్చించుకుంటున్నట్లు సమాచారం. ఒక వేళ అదే జరిగితే సూర్య లేదా రోహిత్‌కు అవకాశం దక్కే ఛాన్స్ ఉంది. మరోవైపు పంత్ ఢిల్లీ నుండి నిష్క్రమిస్తే, చెన్నై సూపర్ కింగ్స్ అతనికి తీసుకునేందుకు సిద్ధంగా ఉంది. ఇప్పటికే ఈ ఫ్రాంచైజీ ఎంఎస్ ధోనీ ప్లేస్‌లో గొప్ప వికెట్ కీపర్ కోసం చూస్తోంది. అదే సమయంలో రాహుల్, లక్నో ఫ్రాంచైజీ విడిపోవడం ఖాయంగా కనిపిస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో రాహుల్ తన ఇంటికి తిరిగి రావచ్చు. అంటే రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు, లక్నో ఫ్రాంచైజీలు కెప్టెన్ కోసం అన్వేషణలో ఉన్నాయి.

# ఒలింపిక్స్‌లో హైదరాబాదీ షూటర్ భారీ ఆశలు



**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో హైదరాబాదీ అమ్మాయి, యువ షూటర్ ఇషా సింగ్, భారత్ సిఫ్ట్‌కౌర్ సమ్రాపై భారీ అంచనాలు, ఆశలు ఉన్నాయి. గత కొన్నేళ్లుగా ఇషా అంచనాలకు మించి అద్భుత ప్రదర్శనతో రాణిస్తోంది. ప్రపంచ ఛాంపియన్ షిప్, వరల్డ్ కప్, ఆసియా గేమ్స్ లాంటి ప్రతిష్టాత్మక టోర్నీల్లో ఇషా ఇరగదీస్తోంది. 18 ఏళ్ల ఇషా ఇప్పటికే 25 మీటర్ల ఫిస్టల్ టీమ్ విభాగంలో మనూ బాకర్, రిథం సంగ్వాన్‌తో కలిపి గోల్డ్ మెడల్ గెలిచింది. తొలిసారి విశ్వక్రీడల్లో పోటీ పడుతున్న ఇషా సింగ్ పతకంతో హైదరాబాద్‌కు తిరిగి రావాలనే పట్టుదలతో ఉంది. 25 మీటర్ల వ్యక్తిగత పిస్టల్ విభాగంలో ఈ హైదరాబాదీ అమ్మాయి తన అదృష్టాన్ని పరీక్షించుకోనుంది. ఇదే సమయంలో సిఫ్ట్‌కౌర్ సమ్రాపై కూడా కచ్చితంగా పతకం గెలుస్తుందన్న అంచనాలు ఉన్నాయి.

ఇప్పటికే 50 మీటర్ల రైఫిల్ విభాగం 3 పొజిషన్స్ వ్యక్తిగత విభాగంలో భారత్ షూటర్ సిఫ్ట్‌కౌర్ గోల్డ్ మెడల్ సాధించి వరల్డ్ రికార్డు సృష్టించింది. 22 ఏళ్ల సమ్రా 469.6 స్కోరుతో ప్రపంచ రికార్డు నమోదు చేసి దేశానికి బంగారు పతకం అందించింది. ఇప్పుడు కూడా వీరిద్దరిపై పాలిస్ ఒలింపిక్స్‌లో పతకాలను సాధిస్తారనే భారీ అంచనాలు ఉన్నాయి.

# సేవింగ్ అకౌంట్స్‌పైనా ఫోకస్!

**ముంబై, జులై 21:** ఇటీవల కాలంలో అందరికీ సేవింగ్స్ అకౌంట్ ఉంటోంది. ప్రతి ఒక్కరూ ఏదో ఒక బ్యాంకులో తమ సేవింగ్స్ ఖాతాలను కలిగి ఉంటున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా జీరో బ్యాలెన్స్ ఖాతాలను పెద్దఎత్తున ప్రారంభింపచేయడంతో దాదాపు ప్రతి పౌరుడికి సేవింగ్ ఖాతాఉంది. అంతేకాకుండా ఆ సేవింగ్స్ ఖాతాలను యూపిఐకి కనెక్ట్ చేసుకొని లావాదేవీలను నిర్వహిస్తున్నారు. కొన్ని సార్లు నగదు విత్‌డ్రా చేస్తారు. మరికొన్ని సార్లు నగదును డిపాజిట్ చేస్తారు. అయితే ఈ లావాదేవీలకు





సంబంధించిన కొన్ని నిబంధనలు ఉన్నాయని మీకు తెలుసా? మీరు చేసే ప్రతి లావాదేవీపై ఆదాయ పన్ను శాఖ ఓ కన్నేసి ఉంచుతుంది. నిర్ణీత పరిమితి దాటి లావాదేవీ జరిపితే అది ఆదాయ పన్ను శాఖ గుర్తిస్తే, మీకు జరిమానా కూడా విధించే అవకాశం ఉంటుంది. అందుకే నగదు డిపాజిట్, విత్‌డ్రాలకు సంబంధించి నిబంధనలు పాటించడం ముఖ్యం. ఆదాయపు పన్ను నిబంధనల ప్రకారం, సేవింగ్స్ ఖాతాలో నగదు డిపాజిట్‌పై పరిమితి ఉంది. అంటే నిర్ణీత వ్యవధిలో బ్యాంకు ఖాతాలో నగదు జమ చేయాల్సి ఉంటుంది. వాస్తవానికి నగదు లావాదేవీలపై నిఘా ఉంచేందుకు ఈ పరిమితి విధించారు. తద్వారా, మనీలాండరింగ్, పన్ను ఎగవేత, ఇతర అక్రమ ఆర్థిక కార్యకలాపాలను నిరోధించేందుకు వీలుగా దీనిని తీసుకొచ్చారు. ఫోర్బ్స్ ఇచ్చిన నివేదిక ప్రకారం, మీరు ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.10 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ డిపాజిట్ చేస్తే, అప్పుడు ఐటి శాఖకు సమాచారం ఇవ్వాలి. ఒకవేళ మీకు కరెంట్ ఖాతా ఉంటే, ఈ పరిమితి రూ.50 లక్షలు. అయితే ఈ నగదుపై తక్షణ పన్ను విధించరు. ఈ పరిమితుల కంటే ఎక్కువ లావాదేవీలు చేస్తే ఆదాయపు పన్ను శాఖకు నివేదించాలనేది రూల్. మీరు ఒక ఆర్థిక సంవత్సరంలో మీ సేవింగ్స్ ఖాతా నుంచి రూ.కోటి కంటే ఎక్కువ విత్‌డ్రా చేస్తే, దానిపై 2శాతం టిడిఎస్ తీసి వేస్తారు. గత మూడేళ్లుగా ఐటిఆర్‌దాఖలు చేయని వారిపై 2శాతంటిడిఎస్ మినహాయింపు ఉంటుంది. అది కూడా రూ.20లక్షల కంటే ఎక్కువ విత్‌డ్రా చేస్తే మాత్రమే ఇది జరుగుతుంది. అటువంటి వ్యక్తులు ఈ నిర్దిష్ట ఆర్థిక సంవత్సరంలో రూ.కోటి విత్‌డ్రా చేస్తే, అప్పుడు 5శాతం టిడిఎస్ కట్ అవుతుంది. సెక్షన్ 194ఎన్ కింద మినహాయింపు పొందిన టిడిఎస్ ఆదాయంగా వర్గీకరించ లేదు. అయితే ఆదాయపుపన్ను రిటర్న్ దాఖలు చేసేటప్పుడు క్రెడిట్‌గా ఉపయోగించవచ్చు. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 269 ఎస్టీ ప్రకారం, ఒక వ్యక్తి నిర్దిష్ట ఆర్థిక సంవత్సరంలో రూ.2 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ నగదు డిపాజిట్ చేస్తే, దానిపై జరిమానా విధిస్తారు. అయితే బ్యాంకు నుంచి డబ్బు విత్‌డ్రా చేయడం పై ఈ పెనాల్టీ వర్తించదు. అయితే నిర్దిష్ట పరిమితి కంటే ఎక్కువ విత్‌డ్రాలపై టిడిఎస్ తగ్గింపు వర్తిస్తుంది.

# నకిలీ వెబ్‌సైట్లతో నేరగాళ్ల వల..

**న్యూఢిల్లీ, జులై 21:** మ్యూచువల్ ఫండ్స్, స్టాక్ మార్కెట్లపై దేశంలోని ప్రజలకు ఆసక్తి పెరిగింది. వాటిలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నారు. రాబడిని పెంచుకునే మార్గాలలో వీటికి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇది మంచి విషయమే అయినప్పటికీ, షేర్లు, మ్యూచువల్ ఫండ్స్ పేరుతో మోసాలు కూడా పెరుగుతున్నాయి. వీటిపై అవగాహన తక్కువగా ఉండడంతో చాలామంది మోసపోతున్నారు. ప్రస్తుతం అప్ స్టాక్స్ పేరుతో మోసాలు జరుగుతునాననయి. సైబర్ నేరగాళ్ల పేరుతో అనేక ఆఫర్లు ప్రకటించి పెట్టు బడిదారులకు మోసం చేస్తున్నారు. ఈ విషయాన్ని అప్ స్టాక్స్ సంస్థ గుర్తిం చింది. పెట్టుబడిదారులు మోసాలకు గురికాకుండా మార్గదర్శకాలను జారీచేసింది. ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉండాలని, పెట్టుబడి పెట్టేందుకు జాగ్రత్తలు తీసు కోవాలని సూచించింది. మ్యూచువల్ ఫండ్స్ ఈక్విటీలు, కమోడీలు, ఫ్యూచర్లు తదితర అనేకవిభాగాలలో అప్‌స్టాక్స్ వ్యాపార సేవలను అందచేస్తున్న విష యం విదితమే. ప్రముఖ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్లాట్‌ఫారమ్ అయిన అప్‌స్టాక్స్ తన పెట్టుబడిదారులకు పలు సూచనలు జారీచేసింది. పెరుగుతున్న ఏఐ టెక్నాలజీతో కొందరు నేరగాళ్లు ప్రముఖ కంపెనీల బ్రాండ్‌ల మాదిరిగా వ్యవహరిస్తూ సాధారణ ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపింది. అప్‌స్టాక్స్ సైబర్ సెక్యూరిటీ బృందం ఈ స్కామ్‌లను గుర్తించింది. నకిలీ సోషల్ మీడియా ఖాతాలు, యాప్‌లు, వాట్సాప్ గ్రూప్‌లు, వెబ్‌సైట్‌లను సృష్టించి, విద్యా కోర్సులు, స్టాక్ చిట్కాలు, హామీనిచ్చే రాబడిని అందిస్తామని చెబుతున్నా రని పేర్కొంది. ముఖ్యంగా అప్ స్టాక్స్ పేరు తోనూ ఇలాంటి మోసాలకు పాల్పడుతున్నారని చెప్పింది. కొందరు అప్‌స్టాక్ ఉద్యోగులుగా నటిస్తూ అప్‌స్టాక్స్ ఫెసిలిటీస్ గ్రూప్, అప్‌స్టాక్ ఇన్వెస్ట్‌మెంట్ అకాడమీ వంటి నకిలీ ఛానెల్లను నిర్వహిస్తున్నారు. వీటిలో అప్‌స్టాక్స్ పేరుతో స్టాక్ మార్కె ట్లో విద్యాకోర్సులు, సెషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ప్రధానంగా టైర్2, టైర్3కి చెందిన



# వాణిజ్యం

# పెరిగిన కాఫీ మార్కెట్ విలువ!

**న్యూఢిల్లీ, జులై 21:** మన దేశంలో కాఫీ మార్కెట్‌కు భారీగా డిమాండ్ పెరుగుతుంది. 2022లో ఇండియా కాఫీ మార్కెట్ విలువ 478 మిలియన్ డాలర్లు. 2023లో మన కాఫీ మార్కెట్ విలువ 552.9 మిలియన్ డాలర్లు. 2024-2033అంచనా చూస్తే 9.87శాతం కార్గ్ వద్ద, 2032నాటికి 1,227.47 మిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా. మనదేశంలో కాఫీ అనేది ఓ ముఖ్యమైన పంట. దేశంలోని పశ్చిమ కనుమలు ప్రధాన కేంద్రంగా సాగయ్యే దీనికి ఎగుమతి సామర్థ్యం కూడా అధికంగానే ఉంది. 2028 నాటికి కాఫీ మార్కెట్ 600 మిలియన్ డాలర్లకు చేరుకుంటుంది. మన దేశంలో ఎక్కువ మంది తాగే కాఫీ రకాలను చూస్తే ఇన్ స్టంట్ కాఫీతో పాటు రోస్ట్ కాఫీ ఈ లిస్టులో ఉంటాయి. ఇక 2023, 2024లో దేశంలో కాఫీ వినియోగాన్ని చూస్తే 60 కిలోల బరువున్న పదిలక్షలకుపైగా బ్యాగుల కాఫీని తాగేశారు. గత యేడాదితో పోలిస్తే ఇది చాలా ఎక్కువ. అదే ప్రపంచవ్యాపనతంగా చూస్తే 60 కేజీలున్న 170 మిలియన్లకుపైగా బ్యాగుల కాఫీని తాగేశారు. ఇందులో అమెరికాతో పాటు యూరప్ దేశాల వాటాయే ఎక్కువ. మన దేశంలో కాఫీని ఎక్కువగా ఉత్పత్తి చేసే రాష్ట్రాల్లో ఫస్ట్ ప్లేస్ మాత్రం కర్ణాటకదే. ఆ తర్వాత స్థానాల్లో కేరళ, తమిళనాడు ఉన్నాయి.



దేశంలో ఉత్పత్తి అయ్యే మొత్తం కాఫీలో 70శాతం కంటే ఎక్కువ కర్ణాటక నుంచే వస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో ఈ రాష్ట్రం 2.33 లక్షల మెట్రిక్ టన్నుల కాఫీని ఉత్పత్తి చేసింది. మన దేశంలో కాఫీని ఎక్కువగా ఉత్పత్తి చేసే రాష్ట్రాలు మూడు. అవి కర్ణాటక, కేరళ, తమిళనాడు. దేశ కాఫీఉత్పత్తిలో ఈమూడింటి వాటా 97శాతం. దేశంలో అరబికా, రోబోస్తా వెరైటీలు ఎక్కువగా తయారవుతాయి. రోబస్టాతో పోలిస్తే, అరబికాకు ఉన్న అరోమేటిక్ ప్లేవర్ వల్ల మార్కెట్ వాల్యూ చాలా ఎక్కువగా ఉంటుంది. ఇక రోబస్టా స్ట్రాంగ్ ప్లేవర్ వల్ల దానిని అనేక రకాల మిశ్రమాల్లో ఉపయోగిస్తారు. అంతర్జాతీయంగా కాఫీ ఎగుమతులను ప్రోత్సహించడానికి కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. దీనివల్ల అంతర్జాతీయంగా ఎక్కువ షేర్‌ను సొంతం చేసుకోవడానికి వీలవుతుంది. ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ స్కీమ్ ద్వారా దీనిని అమలు చేస్తోంది. అమెరికా, కెనడా, జపాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణకొరియా, ఫిన్‌లాండ్ వంటి అత్యధిక విలువ ఉన్న మార్కెట్లలో బిజినెస్ చేయడానికి వీలుగా కేజీకి రూ.2వేల చొప్పున ఎక్స్‌పోర్ట్ ఇన్సెంటివ్‌ను ఇస్తోంది. దీని వల్ల హైవాల్యూ మార్కెట్లలో హైవాల్యూ గ్రీన్ కాఫీస్‌ని ఎగుమతి చేయడానికి వీలవుతుంది. కాఫీ సాగును, వినియోగాన్ని పెంచే ఇలాంటి పాలసీల వల్ల దేశంలోనూ కాఫీ మార్కెట్ పెరగడానికి వీలవుతుంది. ఇప్పటికే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కాఫీ అమ్మకాల కోసం ప్రముఖ సంస్థలు ఉన్నాయి. కేవలం కాఫీ తాగడం కోసమే ప్రత్యేకంగా కెఫేలను డిజైన్ చేశారు. ఈ మార్కెట్ కూడా క్రమంగా పెరుగుతోంది.

# బడ్జెట్ తర్వాత పెరగనున్న డిఫెన్స్ స్టాక్స్ ఇవే..

**ముంబై, జులై 21:** గడచిన కొన్నినెలలుగా దేశీయ స్టాక్ మార్కెట్లో డిఫెన్స్ రంగానికి చెందిన అనేక కంపెనీల షేర్లు భారీ ర్యాలీని నమోదు చేసిన విషయం విదితమే. వాస్తవానికి కేంద్రం దేశీయంగా కొనుగోళ్లతో పాటు ఎగుమతుల ప్రోత్సాహం వంటి చర్యలతో ఈ రంగంలోని కంపెనీలు లాభపడ్డాయి. అలాగే బడ్జెట్ల డిఫెన్స్ స్పెండింగ్ కూడా ఈ రంగాన్ని ప్రభావితం చేస్తాయి. ప్రస్తుతం మోదీ ప్రభుత్వం ముచ్చటగా మూడోసారి కూడా అధికారంలోకి రావడం డిఫెన్స్ స్టాక్ ఇన్వెస్టర్లకు లాభాలను తెచ్చిపెట్టవచ్చని అంచనాలున్నాయి. జులై 23న ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ తొలి పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ఈ క్రమంలో ఆమె ప్రసంగం నుంచి అత్యధిక అంచనాలను కలిగి ఉన్న రంగాల జాబితాలో డిఫెన్స్ కూడా ఒకటి. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం రక్షణ రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతోంది. దీనికి ముందు ఫిబ్రవరిలో కేంద్రం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ ప్రసంగం కేంద్ర ఆర్థిక మంత్రి రక్షణ శాఖకు రూ.6.21 లక్షల కోట్లను కేటాయించిన విషయం విదితమే. వాస్తవానికి ఇది గత యేడాది పూర్తి స్థాయిబడ్జెట్ కంటే 4.3శాతం అధికం. అయితే ప్రస్తుతం ప్రవేశపెట్టనున్న పూర్తి బడ్జెట్‌లో మధ్యంతర బడ్జెట్ విస్తరణ ఉంటుందని నిపుణులుచెబుతున్నారు. బడ్జెట్ ప్రసంగం తర్వాతి నుంచి ఇప్పటి వరకు ఈ యేడాది డిఫెన్స్ స్టాక్స్ తమ బుల్ ర్యాలీని నిరంతరాయంగా కొనసాగించాయి.





# 4.5 బిలియన్ డాలర్ల విలువతో ఓలా ఐపిఒ!

**ముంబై, జులై 21:** ఓలా ఎలక్ట్రిక్ దాని రాబోయే ప్రారంభ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపిఒ) కోసం కంపెనీని సుమారు 4.5 బిలియన్ డాలర్ల విలువ చేసే అవకాశం ఉందని పలు నివేదికలు అంచనా వేస్తున్నాయి. తెలిసిన వ్యక్తులను ఉటంకిస్తూ, మనీకంట్రోల్ తన చివరి ప్రైవేట్ ఈక్విటీ రౌండ్ కంటే వాల్యుయేషన్ 16-17 శాతం తక్కువగా ఉందని నివేదించింది. దీనిలో సాఫ్ట్‌బ్యాంకు మద్దతు ఉన్న భారతీయ ఇ-స్కూటర్ తయారీదారు విలువ సుమారు 5.4బిలియన్ డాలర్లుగా ఉంది. గో డిజిట్ వంటి స్టార్టప్‌లలో చేరి, వారు తమ చివరి ప్రైవేట్ ఈక్విటీ ఫండింగ్ తన ప్రారంభ పబ్లిక్ ఆఫర్ కోసం మార్కెట్ రెగ్యులేటరీ సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) నుంచి అధికారిక ఆమోదాన్ని పొందింది. దీని ద్వారా కంపెనీ రూ.7,250 కోట్లను సమీకరించాలని చూస్తోందని గతంలో నివేదికలు వచ్చాయి. సెబి ప్రకారం రూ.5,500 కోట్ల తాజా ఇష్యూ కోసం ఐపిఒ, రూ1,750 కోట్ల ఆఫర్ ఫర్ సేల్ (ఒఎఫ్ఎస్) ఆమోదం పొందింది. ఓలా ఎలక్ట్రిక్ ఐపిఒ కోసం కోటక్ మహీంద్రా కేపిటల్, గోల్డ్‌మన్ శాచ్‌లను సంప్రదించినట్లు గతంలో వార్తలు వచ్చాయి. ఐపిఒలో కంపెనీ వ్యవస్థాపకుడు భవిష్ అగర్వాల్ 47.3 మిలియన్ షేర్లను విక్రయించనున్నారు. ఇతర పెట్టుబడిదారులు అల్ఫావేవ్, అల్పిన్, డిఐజి ఇన్వెస్ట్‌మెంట్, మ్యాట్రిక్స్ కూడా ఆఫర్ ఫర్ సేల్ ద్వారా 47.89 మిలియన్ షేర్లను విక్రయించనున్నారు. ఐపిఒ వచ్చే నికర ఆదాయాన్ని కంపెనీ మూలధన వ్యయాలను పూరించడానికి, అప్పులను తిరిగి చెల్లించడానికి, పరిశోధన, అభివృద్ధి కోసం ఉపయోగించనున్నారు. ఓలాఎలక్ట్రిక్ సుమారు రూ.1,226 కోట్లను క్యాపెక్స్ కోసం 800 కోట్ల రూపాయల రుణాన్ని తిరిగి చెల్లించడానికి ఉపయోగిస్తుంది.





Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.